: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

విజయవాడ

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

22-9-2025
సోమవారం
సంపుటి: 31
సంచిక: 232
పేజీలు: 12 వెల: 6.50






# దసరాతో జీఎస్టీ పండుగ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** జీఎస్టీ సంస్కరణలు, శ్లాబుల హేతుబద్ధీకరణతో దేశాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని నేటినుంచి రెండు పండుగలు ప్రనారంభం అవుతున్నాయని, ఒకటి శరన్నవరాత్రి వేడుకలు అయితే మరోటి జీఎస్టీ పొదుపు పండుగ అని పేర్కొన్నారు. దేశప్రజలకు నవరాత్రి శుభాకాంక్షలు తెలిపిన >>2

## రెండు శ్లాబ్‌ల పన్ను నేటి నుంచే అమలు

### 5 శాతం

- సాధారణ ఔషధాలు, వైద్యపరికరాలు డయాగ్నస్టిక్ కిట్లు,
- నెయ్యి, పన్నీరు, బట్టర్, నమ్‌కీన్; కెచప్, జామ్, డ్రైఫ్రూట్స్, కాఫీ, ఐస్‌క్రీమ్స్,
- హెయిరాయిల్, టాయిలెట్ సోప్‌బార్‌లు, షాంపూలు, టూత్‌బ్రష్‌లు, టూత్‌పేస్ట్, టాల్కమ్‌పౌడర్, ఫేస్‌పౌడర్, షేవింగ్‌క్రీమ్, ఆఫ్టర్‌షేవ్‌లోషన్, మినరల్ వాటర్, తదితరాలు.
- హెల్త్‌క్లబ్బులు, సెలూన్లు, ఫిట్‌నెస్ సెంటర్లు, యోగా కేంద్రాలు
- రూ.2500 కంటే తక్కువ ఉన్న కాటన్ క్విల్ట్స్,కండెన్స్‌డ్ మిల్క్, కాటన్,జూట్ చేతిసంచులు, వెదురు ఫర్నిచర్

### 18 శాతం

- సిమెంట్, కాంక్రీట్ ఉత్పత్తులు, చిన్నకార్లు, డిష్ వాషర్లు, ఎయిర్ కండిషనర్లు టెలివిజన్‌సెట్లు, సెట్‌టాప్ బాక్స్‌లు,
- 122 సిసి కంటే తక్కువ ఉన్న పెట్రోలు, డీజిల్, ఎల్పీజి, సిఎన్‌జి కార్లు, 1500 సిసికంటే తక్కువ ఇంజిన్ ఉన్న డీజిల్ వాహనాలు
- బొగ్గు, లిగ్నైట్, పీట్ రూ.2500 కంటే ఎక్కువ ఉన్న దుస్తులు, ప్రత్యేక రకాల కాగితం, పేపర్‌బోర్డు

సిగరెట్లు, పాన్‌మసాలాలు బీడీ, చుట్ట, పొగాకుసాయంతో చేసే ఉత్పత్తులపై 40శాతం పన్ను

**తాజా సంస్కరణలతో అభివృద్ధి మరింత వేగిరం**

**ఆత్మనిర్భర్ వైపు ఇది మరో ముందడుగు: ప్రధాని మోడీ**

**పేదలు, మధ్యతరగతి ప్రజలలో హర్షాతిరేకాలు**

**కత్తెర నుంచి కారుదాకా అన్నీ మరింత అందుబాటులోకి**

**90శాతం వస్తువులు 5% శ్లాబ్‌లోకి**

**33 ప్రాణాధార ఔషధాలపై జీఎస్టీ రద్దు**

**'నాగరిక్ దేవో భవ' నినాదంతో ముందడుగు: పిఎం**



**పాక్‌కు మరో దెబ్బ**

# భారత్ అఖండ విజయం

## ఆసియా కప్‌లో పాక్‌పై ఆరు వికెట్ల తేడాతో టీమిండియా గెలుపు

**రాణించిన అభిషేక్, గిల్, తిలక్**

**అభిషేక్ శర్మకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్**

**పాకి'నిబీన్ 171-5, భారత్ 174-4**

**దుబాయ్, సెప్టెంబర్ 21:** ఆసియా కప్‌లో భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగింది. లీగ్ దశలో పాక్‌ను చిత్తు చేసిన భారత్ సూపర్-4లోనూ ప్రత్యర్థిని మరోమారు మట్టికరిపించింది. పాక్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ ఘనవిజయం సాధించింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే... టాస్ గెలిచిన సూర్యకుమార్ సేన బౌలింగ్ ఎంచుకోగా, పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. అంతకు ముందు ఆసియా కప్ లీగ్ దశలో పాకిస్థాన్‌ను తక్కువకే కట్టడి చేసిన భారత బౌలర్లు సూపర్ 4లో తేలిపోయారు. ప్రధాన పేసర్ బుమ్రా, పాండ్యా.. కుల్దీప్ యాదవ్ విఫలమవ్వగా.. ఫీల్డింగ్ >>2



తెలుగులో ప్రచురించిన కొత్త జీఎస్టీ జీవోల పత్రాలను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు


# ఇవి చారిత్రక సంస్కరణలు : సిఎం చంద్రబాబు

## తెలుగులో ప్రచురించిన జీఎస్టీ జీవోల ప్రతులను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు జీఎస్టీ 2 సంస్కరణలు దోహదం చేస్తాయని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన 10 మార్గదర్శక సూత్రాలైన పేదరికం లేని సమాజం, జనాభా నిర్వహణ మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతి వృత్తుల అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి సూత్రాల సాధనకు ఈ సంస్కరణలు తోడ్పడతాయని తెలిపారు. జీఎస్టీ 2.0కు సంబంధించి తెలుగులో విడుదల చేసిన అన్ని జీవోల బుక్‌లెట్‌ను ఆదివారం ఉండవల్లి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి, సంబంధిత అధికారులతో రాష్ట్ర పన్నుల విధానం పై సమీక్షించారు.రాష్ట్ర పన్నులు మరియు వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ బాబు. ఏ సమీక్ష వివరాలను మీడియాకు తెలిపారు.ఈ అంశాలను పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల చేయడం ప్రారంభించింది. దీనివల్ల సామాన్య ప్రజలు ఇప్పుడు పన్నులకు సంబంధించిన జీవోలను తమ మాతృభాష తెలుగులో సులభంగా చదువుకోగలుగుతారు. ఏదైనా విషయాన్ని మాతృభాషలో చదివినప్పుడు అది >>2

## ప్రధాని స్వదేశీ నినాదానికి పూర్తి మద్దతు -సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నెక్స్ట్ జెన్ జీఎస్టీ సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఉత్తేజపూరిత ప్రసంగం చేశారంటూ చంద్రబాబు అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తెచ్చిన ఈ సంస్కరణలుతో జీఎస్టీ బచత్ ఉత్సవ్ వేడుకలు ప్రారంభించడం సంతోషించదగిన పరిణామమని సిఎం అభిప్రాయపడ్డారు. జీఎస్టీ పన్ను శ్లాబులను 5, 18 శాతానికి మాత్రమే పరిమితం చేయడంతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని సిఎం ఎక్స్‌లో పేర్కొన్నారు. 99 శాతం నిత్యావసర వస్తువులు 5 శాతం పరిధిలోకి వస్తాయని దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు, మహిళలు, యువతకు ఈ సంస్కరణల వల్ల లబ్ది చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. పన్ను విధానాన్ని సరళతరం చేయడంతో ఖర్చులు తగ్గుతాయని.. పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలను రూపకల్పన చేశారన్నారు. ప్రధాన మంత్రి చెప్పిన నాగరిక్ దేవో భవ అనే మంత్రం దేశ ప్రజలకు అందించే ఓ బహుమతి అని సీఎం అభివర్ణించారు.



మంత్రి నారాలోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీటి నిర్వాహకులు మాంఛో ఫెర్రర్

# ఆర్డీటీ సేవలు యథాతథం

**కేంద్రంతో మాట్లాడుతున్నాం**

**మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్: మంత్రి లోకేష్**

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్డిటి (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదు. లక్షలాది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశా కిరణం. ఆర్డీటీ వంటి మానవతా సంస్థకు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చాయి. వాటిని శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటాం" అని విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ ఆదివారం విద్య, ఐటీ శాఖలమంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలకు >>2

# 'మెప్మా'కు 9 స్కోచ్ అవార్డులు

**పట్టణ పేదరిక నిర్మూలన కృషిలో మెప్మా సరికొత్త రికార్డు**

**ఢిల్లీలో అవార్డు అందుకొన్న మిషన్ డైరెక్టర్ భరత్**

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి చెందిన మెప్మా సంస్థకు 9 ప్రతిష్టాత్మక అవార్డులు వచ్చాయి. పేదరిక నిర్మూలనకు చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డులు వరించాయి. మొత్తం 9 విభాగాల్లో అవార్డులురాగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ స్కోచ్ ప్లాటినం అవార్డులను స్వీకరించారు. మెప్మా సంస్థ పట్టణ పేదరిక నిర్మూలనకు చేపడుతున్న వినూత్న పథకాలకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని ఆయన కొనియాడారు.

ఈ స్కోచ్ ప్లాటినం అవార్డు ఆంధ్రప్రదేశ్‌కు రావటం గర్వకారణమని తెలిపారు. పట్టణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న మార్గాలను ఈ అవార్డు దేశానికి చాటిచెప్పిందని తేజ్ భరత్ అన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ సహకారంతో ఈ 9 అవార్డులు కైవసం చేసుకోవడం సాధ్యపడిందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007 జులైలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఏర్పాటైంది. నగరపాలిక, పురపాలికలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని మహిళలతో సంఘాలను ఏర్పాటు చేసి వారికి పొదుపుతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మరో విభాగంలో ఎపిఎస్ఆర్‌టిసి ప్రతిష్టాత్మక 'స్కోచ్ అవార్డ్' సాధించింది.




ఆదివారం న్యూఢిల్లీలో మెప్మా సంస్థ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును స్వీకరిస్తున్న దృశ్యం

2025 ఏడాదికిగాను ప్రతిష్టాత్మకమైన 'స్కోచ్ అవార్డ్'ను ఆర్టీసీ కైవసం చేసుకుంది. డిజిటల్ టికెట్లు జారీ చేసే విధానం సమర్థంగా అమలు చేస్తున్నందుకు ఈ అవార్డు సాధించింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఛీఫ్ ఇంజనీర్ వై. శ్రీనివాస రావు అవార్డు అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. రెవెన్యూ శాఖకు 2 'స్కోచ్' అవార్డులు లభించాయి. ప్రజలకు రెవెన్యూశాఖ సేవలను చేరువ చేస్తూ, సులువుగా మెరుగైన సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న కృషికి >>2

## ఉత్తర బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం!

**భారీ వర్షసూచన**

**విజయవాడ,సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మయన్మార్ దక్షిణ బంగ్లాదేశ్ తీరాలకు ఆనుకుని ఉన్న ఈశాన్య బంగాళాఖాతం మీదుగా సముద్ర మట్టానికి సగటున 5.8 కి.మీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం.ఏర్పడే అవకాశం ఉందన్నారు. సెప్టెంబర్25 నాటికి తూర్పుమధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ సెప్టెంబర్ 26 దక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకుని వాయువ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ..వాయుగుండంగా.. బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 27 దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. దీని ప్రభావంతో గురు, శుక్ర, శనివారాల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# ఇ-పంట ఆధారంగా ఉల్లి సాయం

## హెక్టారుకు రూ. 50 వేలు: సిఎం చంద్రబాబు

### 45 వేల ఎకరాల్లో రైతులకు లబ్ధి



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉల్లి పంట ఏ దశలో ఉన్నా...'ఈ-పంట' ఆధారంగా ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దీంతో 45వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన రైతులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి భారమైనా.. రైతుల శ్రేయస్సు కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం మాది.రైతుకు మద్దతు ధర విషయంలో ఏ సమస్య వచ్చినా వారికి అండగా నిలుస్తున్నాం.సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు వర్షాల కారణంగా ఉల్లి ధర తగ్గి రైతులు నష్టపోతుంటే వారిని ఆదుకోవడానికి కీలక నిర్ణయం తీసుకున్నాం'అని చంద్రబాబు వివరించారు. '15 నెలల కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా ఉండే విషయంలో ఎప్పుడూ వేగంగానే స్పందించాం. పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ కింద రూ.3,200కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం. మామిడి రైతులు మద్దతు ధర కోల్పోతే రూ.260 కోట్లు ఇచ్చి ఆదుకున్నాం. హెచ్‌డి పొగాకు ధర పతనమైతే రూ.271 కోట్లు ఖర్చు చేసి భరోసా కల్పించాం.కిలో కోకో గింజలకు రూ.50 చొప్పున చెల్లించాం. దీనికి రూ.12 కోట్లు ఖర్చయ్యింది. టమాటా రైతులు నష్టపోకుండా మద్దతు ధర లభించేలా మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించాం. ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలుకు రూ.13,500 కోట్లు ఖర్చుచేశాం అని చంద్రబాబు తెలిపారు. ఆర్థికంగా ప్రభుత్వంపై భారమైనా, రైతుల శ్రేయస్సు కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్ణయం తీసుకున్నమని సిఎం చంద్రబాబు తెలిపారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు గుర్తు చేశారు. అన్నదాతలు ఎవరూ ఏ విషయం లోనూ ఆందోళన చెందవద్దని సూచించారు. మెరుగైన సాగు పద్ధతులు పాటిస్తూ, డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తూ ప్రభుత్వ సూచనలు అనుసరిస్తూ, సాగును లాభదాయకం చేసుకుందామని పిలుపునిచ్చారు. రైతుకు మద్దతు ధర విషయంలో ఏ సమస్య వచ్చినా, ఒకడుగు ముందుకు వేసి వారికి అండగా నిలుస్తున్నామని చంద్రబాబు తేల్చిచెప్పారు.

# నేడు మహారాజా అగ్రసేన్ జయంతి మహోత్సవం

**హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో వేడుకకు భారీ ఏర్పాట్లు**

**హాజరుకానున్న తెలంగాణ సిఎం రేవంత్, డిసిఎం భట్టి, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అగర్వాల్, అగ్రసేన్ సమాజం నేతలు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు21:** మహారాజ అగ్రసేన్ 5149వ జయంతి మహోత్సవం జరుగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్, రోడ్ నెంబర్12, మహారాజా అగ్రసేన్ చౌక్‌లో అగ్రసేన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి.. అఖిల భారత వైశ్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ >>2

22-09pg2exHMNWJQEKVR 2ND_22-09pg2exHMNWJQEKVR.qxd 9/22/2025 12:58 AM Page 1





ఆదివారం జబల్పూర్‌లో ప్రధాని మోడీ పుట్టిన రోజు సందర్భంగా 'నమో యువ రన్' నిర్వహించిన యువకులు

## వచ్చే దశాబ్దానికి కూడా మోడీయే ప్రధాని

### రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కూడా ప్రధానిమోడీయే ప్రధాని అభ్యర్థి అవుతారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేసారు. దేశంలో ఎన్నిసార్లు ఎన్నికలు జరిగినా ప్రధాని పోస్టుకు ఖాళీలేదని, అది మోడీకే కేటాయించినట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు. ప్రధాని మోడీతో తనకున్న సాన్నిహిత్యాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజలతో మమేకం అయ్యే విధంగా ఆయనకున్న వైవిధ్యభరితమైన తీరు మరెవ్వరికీ లేదని, సంక్షోభాల్లో ఆయన కీలక నిర్ణయాలు తీసుకోగలుగుతారన్నారు.ప్రధాని నాయకత్వంలో ఎలాంటి మార్పు ఉండబోదని, 2029, 2034 ఆపై ఐదేళ్లలో కూడా ప్రధానిగా మోడీయే నిలుస్తారని రక్షణ మంత్రిరాజ్‌నాథ్ స్పష్టంచేసారు.

## వారం - వర్జ్యం

22-09-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి రా.2.57
ఉత్తరఫల్గుణి ఉ.11.26
వర్జ్యం : రా.8.37-రా.10.22
దు.మ.12.25-1.14, 2)మ.2.51-3.40
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన విషయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృషభం:** దూరప్రాంత ప్రయోజనాలు కలిసి వస్తాయి. కొంతలో కొంత ఋణాలను తీరుస్తారు.

**మిథునం:**కారణం లేని చికాకు మీకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కర్కాటకం:**ఇంటా బయటా అనుకూల వాతావరణం నెలకొంటుంది. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**సింహం:**కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించడం చెప్పదగిన సూచన.

**తుల :** ముఖ్య పత్రములను పోగొట్టుకొనడం లేదా కనపడకపోవటం వంటి సమస్యలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:**బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**మకరం:** సోదరుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** ఓర్పుతో, నేర్పుతో అందరితో కలిసి పనిచేసే ధోరణి వలన విజయాల దిశగా పయనిస్తారు.

**మీనం :** మాటల వరకే కోపమును పరిమితము చేయటం వలన లాభపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో భారీ వర్షాలకు కొండ చరియలు విరిగి పడిన చోట సహాయ కార్యక్రమాలు చేపట్టిన సిబ్బంది

# జిఎస్టీ పండుగ

>> ప్రధానిమోడీ తన సందేశంలో భారత్ ఇపుడు ఆత్మనిర్భర్‌భారత్‌వైపు ముందడుగు వేసిందని అన్నారు. ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. నేటినుంచి భావితరం జిఎస్టీ సంస్కరణలు అమలవుతున్నాయని, పండుగల సందర్భంగా జిఎస్టీ హేతుబద్ధీకరణతో పండుగ ప్రారంభం అయిందని అన్నారు. మీ పొదుపు కార్యాచరణ మరింతపెరుగుతుందని, మీకు ఇష్టమైన వస్తువులన్నింటినీ మరింత సులువుగా కొనుగోలుచేసుకోగలుగుతారని అన్నారు. సామాన్య, మధ్యతరగతి, యువత, మహిళలు, ట్రేడర్లు ఈ జిఎస్టీ హేతుబద్ధీకరణ కొత్తతరం జిఎస్టీ సంస్కరణలతో మరింత లబ్దిపొందుతారని చెప్పారు. జిఎస్టీలో తెచ్చిన సంస్కరణలు భారత్ అభివృద్ధి గతిని మార్చివేస్తాయని, సరళీకృత వాణిజ్యంతో ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించగలుగుతామని చెప్పారు దేశ అభివృద్ధిలో ప్రతి రాష్ట్రం కూడా సమానభాగస్వామి అవుతుందని అన్నారు. 2017లోనే తమ ప్రభుత్వం చరిత్రాత్మక ముందడుగువేసి జీఎస్టీని అమలులోకి తెచ్చిందని గుర్తుచేసారు. దశాబ్దాలుగా దేశ ప్రజలు విభిన్న పన్నులతో సతమతం అయ్యేవారని, ఏకీకృత పన్ను విధానంకింద జాతిశ్రేయస్సు దృష్ట్యా ఒకే పన్ను వ్యవస్థను అమలులోకి తెచ్చామని దేశంలో పన్నులరంగంలో జరిగిన అతిపెద్ద సంస్కరణ ఉన్నదంటే అది జిఎస్టీయేనని ప్రధాని అన్నారు. సంస్కరణలు అనేవి నిరంతర ప్రక్రియ అని సమయానుకూలంగా దేశానికి మార్పులు భావితరం సంస్కరణలు కూడా అవసరమన్నారు. దేశంలో ప్రస్తుత సంస్కరణలను పరిగణనలోనికి తీసుకునే జిఎస్టీ వ్యవస్థలో కొత్త సంస్కరణలు తెచ్చామన్నారు. జిఎస్టీ 2.0లో 12,28 శ్లాబ్‌లను తొలగించామని, ఐదు, 18శాతం శ్లాబ్‌లను మాత్రమే కొనసాగిస్తున్నట్లు మోడీ చెప్పారు. ఈ రెండుశ్లాబులతోనే మొత్తం అన్ని సేవలు, ఉత్పత్తులు కవర్ అవుతాయని, విలాస వస్తువులకోసం మాత్రమే 40శాతం శ్లాబ్ కొనసాగించామని అన్నారు 12శాతం పరిధిలో ఉన్న ఉత్పత్తుల్లో 99శాతం ఐదుశాతం పరిధిలోకి వచ్చాయని, జిఎస్టీతో వన్‌నేషన్ వన్ ట్యాక్స్ చిరకాల స్వప్నం సాకారం అయిందన్నారు. నాగరిక్ దేవోభవ నినాదంతో ముందుకెళుతున్నామని, నిత్యజీవితంలో అనేక విదేశీ వస్తువులు వాడకాన్ని తగ్గించాలని, భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలని, ప్రజలంతా స్వదేశీ మంత్రి పాటించాలనికోరారు. చిన్న, సూక్ష్మ, కుటీర, ఎంఎస్‌ఎంఈలు అయినా భారతదేశం శ్రేయస్సు శిఖరాగ్రంలో ఉన్నప్పుడు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవన్నారు. భారతదేశ తయారీ, నాణ్యత ఒకప్పుడు ఉన్నతంగా ఉండేవని.. మనం ఆ వైభవాన్ని తిరిగి పొందాలన్నారు. మన పరిశ్రమలు ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలని మనం ఉత్పత్తి చేసేది ప్రపంచంలోని అత్యుత్తమ ప్రమాణాలను అధిగమించాలని మోదీ పిలుపునిచ్చారు. మన ఉత్పత్తులు భారతదేశ, ప్రపంచ ప్రతిష్టను పెంచాలన్నారు. గత 11 సంవత్సరాలలో 250 మిలియన్ల మంది ప్రజలు పేదరికాన్ని అధిగమించారని ఒక పెద్ద నవ మధ్యతరగతి ఉద్భవించిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. 1.2 మిలియన్ల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపులు మధ్యతరగతికి గణనీయమైన ఉపశమనాన్ని అందించాయని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు గృహనిర్మాణం, స్కూటర్లు, కార్లు, హోటల్స్ వంటి ఖర్చులను తగ్గిస్తాయన్నారు. పేదలు, నవమధ్యతరగతి రెండింతలు ప్రయోజనం పొందుతారని ఆయన తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో పన్నులు, టోల్‌ల సంక్లిష్టతల నుంచి విముక్తి కంపెనీలకు ఒక సవాలుగా ఉందన్నారు. నిత్యావసర వస్తువులయిన కాఫీ, నెయ్యి, బిస్కట్లు, నూనెలు వంటివి నేటినుంచి మరింత చౌకగా అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్తకార్లు కూడా చౌకధరలకే వస్తాయన్నారు. ఆరోగ్యబీమా వంటివాటిప్రీమియంలపై జీఎస్టీ కూడా తగ్గుతుందన్నారు. దీనివల్ల ప్రజల్లో వినిమయ సామర్థ్యం పెరుగుతుందని, పండుగ సీజన్లలో కొనుగోళ్లు మరింత పెరుగుతాయన్నారు. జిఎస్టీ హేతుబద్ధీకరణకు సంబంధించి రెండుశ్లాబులు తెచ్చినతర్వాత ఈ ఏడాది తొలినాళ్లలోనే ఆదాయపు పన్ను కొత్త శ్లాబులు కూడా ప్రకటించిన అంశాన్ని గుర్తుచేసారు. 12 లక్షలవరకూ కొత్త ఆదాయపు పన్నుపరిమితిని పెంచినట్లు ప్రధాని గుర్తుచేసారు. ఆదాయపు పనున్న సేవింగ్స్, జిఎస్టీలో పొదుపు వంటి కీలక నిర్ణయాలతో దేశంలో ఒక్క ఏడాదిలోనే రూ.2.5 లక్షలకోట్లు ప్రజాధనం పొదుపుచేయగలిగినట్లు ప్రధాని చెప్పారు. ప్రతి ఇంట్లో స్వదేశి చిహ్నమే ఉండాలని, ప్రతి షాపును కూడా స్వదేశీ ఉత్పత్తులతోనే ఏర్పాటుచేయాలని కోరారు. నేను స్వదేశీ వస్తువులనే కొంటాను, స్వదేశీ వస్తువులనే అమ్ముతానని గర్వంగా చెప్పాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ప్రతిపౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలని ప్రధాని దేశప్రజలకు విజ్ఞప్తిచేసారు.

# 'మెప్మా'కు 9 స్కోచ్ అవార్డులు

>> ఫలితం దక్కింది. 2025కి గాను రాష్ట్ర రెవెన్యూ శాఖ 2 ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు సాధించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల భూ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ రెవెన్యూ కోర్టు మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమల్లోకి తెచ్చింది. ఆర్డీవో, ఆ స్థాయికి ఆన్‌లైన్‌లో సమస్యలను పంపి సత్వరమే ఆమోదించేలా సరికొత్త వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఆన్ లైన్ కోర్టు మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు చేసి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచింది. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించింది. పౌరులకు సలభమైన యాక్సిస్ కల్పించారు. అందువల్ల దేశంలోనే అత్యుత్తమ వ్యవస్థగా గుర్తించి స్కోచ్ అవార్డుకు ఎంపిక చేశారు. రీ సర్వే 2.0 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా భూములను సహేతుక విధానాల్లో సర్వే చేసి తప్పులకు తావు లేకుండా, సరికొత్త సాంకేతికత వినియోగించి ట్యాంపరింగ్‌కు తావులేని సమగ్రమైన భూ రికార్డులను తయారు చేస్తోండగా దీనికి మరో స్కాచ్ అవార్డు దక్కింది. అలాగే వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి. తాజాగా దిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్‌లో ఈ అవార్డులను సంబంధిత అధికారులు అందుకున్నారు

**స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్ట్‌కు ఏడాది లోపే స్కోచ్ గోల్డెన్ అవార్డు అభినందనీయం: చంద్రబాబు**

మొదటి సంవత్సరం లోనే ప్రతిష్టాత్మకమైన స్కోచ్ గోల్డెన్ అవార్డు అందుకోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ విశిష్ట విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రాజెక్ట్‌లో భాగంగా 1,600 కుటుంబాలు సౌరశక్తితో విద్యుత్‌ను వినియోగిస్తుండగా,ఏటా 4.69 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి అవుతోందని వెల్లడించారు. ఫలితంగా కర్బన ఉద్గారాలను తగ్గించగలిగారని వివరించారు. హరిత స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ఈ ప్రాజెక్ట్ కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# ఆర్టీటీ సేవలు యథాతథం

>> కలిగిన అంతరాయం తదనంతర పరిణా మాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించా మని, ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. తెలుగుప్రజలతో ఆత్మీయ, మానవతా సేవా బంధం పెనవేసుకున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. తెలుగు ప్రజల పట్ల, తెలుగు భాష పట్ల ఎనలేని ప్రేమ చూపించే మాంఛో ఫెర్రర్ అంటే తనకు ఎంతో అభిమానం అని లోకేష్ తెలి పారు. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, విద్య, వైద్య, ఉపాధి, ఆర్థిక రంగాల ద్వారా ప్రజలకు ఆర్డీటీ అందించిన అన్ని సేవలూ యథాతథంగా త్వరలోనే కొనసాగించేందుకు పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తున్నామని మంత్రి నారాలోకేష్ భరోసా ఇచ్చారు.

# భారత్ అఖండ విజయం

>> లోనూ నాలుగు క్యాచ్‌లు జారవిడవడంతో పాక్ బ్యాటర్లు పరుగుల పండుగ చేసుకున్నారు. ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(58) అర్ధ శతకంతో చెలరేగగా.. సయీం ఆయూబ్(21) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే.. శివం దూబే రెండు వికెట్లు తీసి పాక్ జోరుకు కళ్లెం వేశాడు. ఆఖర్లో సల్మాన్ అఘా (17 నాటౌట్) ధనాధన్ ఆడగా పాక్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది.ఆసియాకప్ లీగ్ దశలో భారత బౌలర్లను ఎదుర్కోలేక చాపచుట్టేసిన పాకిస్థాన్ ఈసారి గొప్పగా పోరాడింది. సూపర్ 4 మ్యాచ్‌లో టాస్ ఓడిన పాకిస్థాన్ బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో భారీ స్కోర్ చేసింది. 21 పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన ఆ తర్వాత పుంజుకుంది. భారత బౌలర్ల, ఫీల్డర్ల వైఫల్యంతో ధనాధన్ ఆడిన సయీం ఆయూబ్ (21), ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్ (58) కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్ ప్లేలో ఇద్దరూ బౌండరీలతో రెచ్చిపోగా వికెట్ నష్టానికి 55 రన్స్ చేసింది పాక్. ఆ తర్వాత కూడా ఈ జోడీ దూకుడు పెంచుతూ పోయింది. హుస్సేన్ టలాట్ 10, మొహమ్మద్ నవాజ్ 21, సల్మాన్ అఘా 17, ఫహీమ్ అష్రాఫ్ 20 పరుగులు చేయడంతో పాకిస్తాన్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. భారత బౌలర్లలో శివమ్ దూబే 2 వికెట్లు తీయగా, హార్దిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాక్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యఛేదనలో భారత ఓపెనర్లు దంచేశారు. తొలి ఓవర్ నుంచే ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ బౌండరీలతో హోరెత్తించారు. ఇద్దరూ సమయోచితంగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. పవర్ ప్లేలో భారత్ వికెట్ కోల్పోకుండా 69 పరుగులు చేసింది. మంచి దూకుడు మీదున్న సమయంలో ఫహీమ్ అష్రాఫ్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 28 బంతులెదుర్కొని 8 ఫోర్లతో గిల్ 47 పరుగులు చేశాడు. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ క్రీజులో నిలబడలేకపోయాడు. మూడు బంతులెదుర్కొని పరుగుల ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. అనంతరం తిలక్ వర్మతో కలిసి జట్టు ఇన్నింగ్స్ చక్కదిద్దుతున్న సమయంలోనే అబ్రార్ అహ్మద్ బౌలింగ్ అభిషేక్ శర్మ బంతిని బౌండరీ తరలించే యత్నంలో హరీష్ రవూఫ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. సంజూ శాంసన్ 13 పరుగులు చేసి వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా(7)తో కలిసి తిలక్ వర్మ (19) జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇంకా ఏడు బంతులుండగానే, భారత్ 4 వికెట్లు కోల్పోయి 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. భారత బ్యాటర్లలో అభిషేక్ వర్మ (74), శుభ్‌మన్ గిల్ (47), తిలక్ వర్మ 30, సంజూ శాంసన్ 13, హార్దిక్ పాండ్యా 7 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో హారిస్ రవూఫ్ 2 వికెట్లు పడగొట్టగా, అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రాఫ్ చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన అభిషేక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# ఐఐటి ఖరగ్‌పూర్‌లో పిహెచ్‌డి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** దేశంలోని అత్యుత్తమ ఐఐటిలో ఒకటిగా పేరొందిన ఖరగ్ పూర్ ఐఐటిలో పిహెచ్‌డి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖరత్‌పూర్ ఐఐటిలో ఈ ఏడాది ఇది ఐదవ ఘటన కావడం గమనార్హం. వివరాలు ఇలావున్నాయి. ఝూర్కండ్‌కు చెందిన హర్ష్‌కుమార్ పాండే (27) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి చేస్తున్నాడు. పాండే హాస్టల్‌లో వుంటున్నాడు. శనివారం మధ్యాహ్నం అతని తండ్రి మనోజ్ కుమార్ పాండే కుమారుడికి ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చిన ఆయన సెక్యూరిటీ అధికారులకు సమాచారం అందించి వాకబు చేయమని కోరాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఐఐటి సెక్యూరిటీ అధికారులు అంబేద్కర్ హాల్‌లోని హర్ష్ కుమార్ గదికి రాగా లోపలి నుంచి గడియ పెట్టి వుంది. దీంతో సెక్యూరిటీ అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చిన తరువాత అందరు కలిసి తలుపులను బద్దలు కొట్టగా హర్ష్ కుమార్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వున్నాడు. వెంటనేహర్ష్ కుమార్‌ను క్యాంపస్‌లోని బిసిరాయ్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చని పోయినట్లు వైద్యులు తెలిపారు.

# ఇవి చారిత్రక సంస్కరణలు

>> సులభంగా హృదయానికి చేరుతుందని చెప్పడం తెలిసిందే. వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది వ్యాపారులు, అకౌంటెంట్లు, అధికారులు, ఉద్యోగులు, నిపుణులు అభినందించారని జిఎస్టీ 2.0 అనేది కేవలం పన్ను సంస్కరణ కాదు.. ఇది ప్రజలే ముందు అనే విధానం. ఇది ఖర్చులను తగ్గిస్తుంది, అనుసరించే విధానాన్ని సులభతరం చేయడంతోపాటు ప్రతి ఇంటిని, రైతులను, విద్యార్థు లను శక్తివంతం చేయడంతోపాటు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ట్రాక్టర్ల నుండి పాఠ్యపుస్తకాలు, మందుల వరకు ఆదా చేసిన ప్రతి రూపాయి సుస్థిరాభివృద్ధికి దోహదపడుతుంది. ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు ఇది ఒక మార్పు తెలిపారు సోమవారం ఉదయం తొలిగంటల నుంచి పౌరసంబంధాలల్లోకి రానున్న జిఎస్టీ 2.0 నెక్స్ట్‌జెన్ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. ఈ సంస్కరణల ద్వారా అదనంగా దాదాపు ..2 లక్షల కోట్ల ప్రయోజనం లభిస్తుందని అంచనా. 'ప్రజలే ముఖ్యం' అనే విధానంతో తీసుకొచ్చిన ఈ కొత్త జిఎస్టీ విధానం ప్రతి ఇంటికీ, రైతులకు, విద్యార్థులకు, వివిధ రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు ఈ మార్పు వల్ల ..8,000 కోట్ల ప్రయోజనంలభించనుంది. వస్తువులపై జిఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గింది. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గింది. అలాగే, పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టివిలు, ఎసిలు, సిమెంట్ వంటి వాటిపై జిఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి పెద్ద ఊరట లభించింది.

**రాష్ట్రానికి దక్కనున్న ప్రయోజనాలు:**

ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు జిఎస్టీ 2 సంస్కరణలు దోహదం చేస్తాయి. ప్రభుత్వం నిర్దేశించిన 10 మార్గదర్శక సూత్రాలైన పేదరికం లేని సమాజం, జనాభా నిర్వహణ మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచస్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతి వృత్తుల అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి సూత్రాల సాధనకు ఈ సంస్కరణలు తోడ్పడతాయని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలుగురాష్ట్రాల గుండెలపై ఆల్మట్టి కుంపటి

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** ఆల్మట్టి ఎత్తు పెంపునకు కర్నాకట ప్రభుత్వం చేపడుతున్న ఎగువ కృష్ణ ప్రాజెక్టు ఫేజ్-3 వల్ల తెలుగురాష్ట్రాలు కరువు కోరల్లో విలవిలలాడే పరిస్థితి ఏర్పడబోతుంది.ఆల్మట్టి పెంపు వల్ల దిగువన ఉన్న తెలంగాణకు,ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. చెన్నై తాగునీటి పథకంకి కూడా ప్రమాదం పొంచి ఉంది. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును ప్రస్తుత 519 మీటర్ల నుండి 524 మీటర్లకు పెంచడానికి సన్నద్ధమైందని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య చేసిన ప్రకటనలు తెలుగు రాష్ట్రాలలో ప్రకంపనలు రేపుతున్నాయి. భూసేకరణ కోసం 70,000 కోట్ల ఖర్చుచేసి 1.33 లక్షల ఎకరాల భూమిని సేకరించే ప్రతిపాదనను ఆమోదించడంతో తెలంగాణలో బిఆర్ఎస్,కాంగ్రెస్‌మధ్య రాజకీయ విమర్శలు ప్రతివిమర్శలు మొదలైనాయి. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలమట్టిపై మౌనం వహించడాన్ని ప్రశ్నించింది. ఎట్టకేలకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆల్మట్టిని నిర్ధద్వంద్వంగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తుపెంపును మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్‌ను వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును అనుమతించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఆల్మట్టి ఎత్తు పెంపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యొక్క నదీతీర హక్కులకు శాశ్వతంగా హానికరం కాబట్టి స్టే ఆర్డర్ పొందింది. ఆల్మట్టి ఎత్తు పెంపు వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కర్ణాటక ప్రభుత్వం ఆనకట్ట ఎత్తును పెంచడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంపుదల వల్ల కర్ణాటక అదనంగా 100 టిఎంసి అడుగుల నీటిని నిల్వ చేసుకునేందుకు వీలు కలుగుతోంది. ఆల్మట్టి డ్యామ్‌కారణంగా ఇప్పటికే ప్రతి వర్షాకాలం పశ్చిమ మహారాష్ట్రాలోని సాంగ్లీ,కొల్లాపూర్ జిల్లాలు ముంపుకు గురవడమే కాకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం రివాజుగా మారింది.

# అగ్రసేన్ జయంతి మహోత్సవం

>> స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరవుతున్నారు. గౌరవ అతిథులుగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు,డాక్టర్ డి.అనసూయ సీతక్క, గడ్డం వివేకానంద, ఎ.లక్ష్మణ్‌కుమార్,వాకిటి శ్రీహరి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొంటున్నారు. ఎంపి అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నగేందర్, మాజీ ఎంపీ,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ గౌరవ అతిథులుగా హాజరవుతున్నారు. అగర్‌వాల్ సమాజ్, అగ్రసేన్ సమాజం వారు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు. తరువాత అగ్రసేన్ కాశీలో భగవాన్ శివుడిని ప్రసన్నం చేసుకోవడానికి కఠిన తపస్సు చేశాడు. అగ్రసేన్ తపస్సుతో సంతోషించిన శివుడు, మహాలక్ష్మి దేవిని ఆరాధించమని సూచించాడు. అగ్రసేన్ మహాలక్ష్మి దేవిని ఆరాధించాడు. ఆమె ప్రత్యక్షమై, తన ప్రజల సంక్షేమం కోసం వ్యాపారాన్ని వృత్తిగా చేపట్టమని చెప్పింది. ఆమె అగ్రసేన్‌ను ఆశీర్వదించి, కొత్త రాజ్యాన్ని స్థాపించమని ఆదేశించింది. మహాలక్ష్మి ఆశీస్సులతో అగ్రసేన్ మహారాజు, రాణితో కలిసి దేశమంతా కొత్త రాజ్యానికి స్థలం వెతికేందుకు బయలుదేరారు. ఒక ప్రదేశంలో ఆయన పులి పిల్లలు మరియు తోడేళ్ల పిల్లలు కలసి ఆడుకుంటున్న దృశ్యాన్ని చూశాడు. దీనిని శుభసూచకంగా భావించి, ఆ ప్రాంతాన్ని వీరభూమి (వీరుల భూమి)గా గుర్తించి, అక్కడే రాజ్యం స్థాపించాడు. ఆ నగరానికి "అగ్రోహా" అని పేరు పెట్టారు. అగ్రోహా వ్యవసాయం, వ్యాపారంలో అభివృద్ధి చెందింది. మహారాజ అగ్రసేన్ తన ప్రజల శ్రేయస్సు కోసం అనేక యజ్ఞాలు చేశారు. ఆ రోజుల్లో యజ్ఞం చేయడం అనేది శ్రేయస్సుకు చిహ్నంగా భావించేవారు. అలాంటి ఒక యజ్ఞం జరుగుతున్నప్పుడు, బలి ఇవ్వడానికి తీసుకువచ్చిన ఒక గుర్రం యజ్ఞవేదిక దగ్గర నుండి తప్పించుకోవడానికి బాగా ప్రయత్నిస్తున్నది. దానిని గమనించిన మహారాజ అగ్రసేన్ కరుణతో నిండిపోయి, సిరి సంపదను మృగాల బలితోనే సాధించాలా అని ఆలోచించాడు. అహింస భావన మహారాజ అగ్రసేన్ మనసును బలంగా ఆకర్షించింది. ఈ విషయాన్ని ఆయన మంత్రులతో చర్చించాడు.మంత్రులు... మహారాజ అగ్రసేన్ అహింసను అవలంబిస్తే, పొరుగు రాజ్యాలు దీనిని బలహీనతగా భావించి అగ్రోహాపై దాడి చేయవచ్చు అని అన్నారు. దానికి మహారాజ అగ్రసేన్, అన్యాయం, హింసలను ఆపడం బలహీనత కాదని సమాధానమిచ్చి, తన రాజ్యంలో ఎలాంటి హింసా చాటువలు జరగకూడదని, జంతువులను చంపకూడదని ప్రకటించాడు. తర్వాత మహారాజ అగ్రసేన్ 18 మహా యజ్ఞాలు నిర్వహించాడు. ఆయన తన రాజ్యాన్ని 18 మంది కుమారులలో పంచి, వారి గురువుల పేర్ల ఆధారంగా 18 గోత్రాలను స్థాపించాడు. ఈ 18 గోత్రాలు భగవద్గీతలోని 18 అధ్యాయాల వలె వేర్వేరుగా ఉన్నా, మొత్తం కలసి ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి. ఈ విధంగా అగ్రోహా బాగా అభివృద్ధి చెందింది. జీవితాంతంలో మహారాజ అగ్రసేన్ తన పెద్ద కుమారుడు విభును సింహాసనంపై కూర్చోబెట్టి తానే వానప్రస్థాశ్రమం స్వీకరించాడు. అగ్రోహా సంపన్నత వల్ల పొరుగున ఉన్న రాజులకు అసూయ కలిగి వారు తరచూ దాడులు చేశారు. ఈ దాడుల వల్ల అగ్రోహాకు ఎన్నో సమస్యలు వచ్చాయి. క్రమంగా అగ్రోహా బలహీనమైంది. చివరికి ఒక పెద్ద అగ్ని ప్రమాదం నగరాన్ని ముంచేసింది. ఆ అగ్ని వల్ల ప్రజలు దేశమంతటా చెదరిపోయారు. నేటి రోజుల్లో ఈ వారిని అగర్వాల్లు అని పిలుస్తారు. వీరు ఇప్పటికీ తమ 18 గోత్రాలను అలాగే కొనసాగిస్తూ, మహారాజ అగ్రసేన్ పేరు ప్రతిష్ఠలను నిలబెడుతున్నారు. మహారాజ అగ్రసేన్ బోధనల ప్రకారం అగర్వాల్లు నేటికీ సామాజిక సేవలో అగ్రగాములుగా ఉన్నారు.

# హనుమకొండలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు ప్రారంభం

**హన్మకొండ బ్యూరో, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 21.తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న కాకతీయ నృత్య నాటకోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించగా, మంత్రులు జూపల్లి క్రిష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు నిర్వహించారు. డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శించారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. బతుకమ్మ పండుగ సందర్భంగా అలేఖ్య ప్రదర్శనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కతో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు,గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాష్,వరంగల్ మేయర్ గుండు సధారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తిలకించారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కళాకారులను ఘనంగా సత్కరించారు. అంతకుముందు హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి ,వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి హోటల్ హరిత కాకతీయ నందు స్వాగతం పలికిన వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర సిపి సన్ ప్రీత్ సింగ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం హన్మకొండలో కాకతీయ నాటకోత్సవాలు ప్రారంభించిన తెలంగాణ డి.సిఎం భట్టి విక్రమార్క తదితరులు

22-9Pg3exHMNWJQEKV 3 VJA_22-9Pg3exHMNWJQEKV.qxd 9/22/2025 12:47 AM Page 1



# మలయప్పస్వామి వాహనాలు ఊరేగే ఆలయ మాడవీధులు ఎంతో పవిత్రం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**ఏడుకొండల స్వామి కొలువైన ఆలయం చుట్టూ ఉన్న మాఢవీధులకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్ళున్న వీధులను పవిత్రంగా భావించి తమిళంలో "మాడాం"అని పిలుస్తారు. అది మాఢవీధులుగా మారింది. ఒకప్పుడు తిరుమల ఆలయం చుట్టూ స్వామి వారు వాహనంలో ఊరేగడానికి సరియైన వీధులు లేవు. అందుచేత బ్రహ్మోత్సవాల ధ్వజారోహణం కొండపై చేసినా వాహన సేవలు, ఊరేగింపులు తిరుచానూరులో జరిపే వారు. శ్రీరామానుజులు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పాటు చేయించి స్వామివారు వీధుల్లో ఊరేగేందుకు చూశారు. ఆలయం చుట్టూ నాలుగు మాఢవీధులు నాలుగు వేదాలకు ప్రతీకలు. మాఢవీధుల్లో భక్తులు, టిటిడి అధికారులు ,సిబ్బంది ఒక్కరేమిటీ అందరూ పూర్తిగా పాదరక్షలు లేకుండా కనిపిస్తారు.

**తూర్పుమాఢవీధి:** ఆలయానికి తూర్పుముఖంగా ఉన్నదే తూర్పుమాఢవీధి. శ్రీవారి ఆలయం ముందునుండి పుష్కరిణి వరకు ఉండే వీధిని తూర్పుమాఢవీధిగా పిలుస్తారు. ఒకప్పుడు పుష్కరిణి గట్టుపై కూడా ఇళ్ళు ఉండేవట. ఈ వీధిలోనే స్వామివారి కొయ్యరథం కూడా ఉండేది. ఆలయానికి ఎదురుగా ఉన్న వీధిని సన్నిధివీధి, వేయికాళ్ళమండపం ఉండేవి. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చారిత్రాత్మక కట్టడం వేయికాళ్ళ మండపం తొలగించారు.

**2.దక్షిణమాఢవీధి:** ఈ వీధిలోనే తిరుమలనంబి గుడిఉంది. దీనిపక్కనే వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుండి గుడికి చేరే వంతెన క్రిందే ఒకప్పుడు గుర్రాలపాక ఉండేదట. కొండకు వచ్చిన రాజులు గుర్రాలను అక్కడే కట్టివేసేవారట. ఈ వీధి మొదట్లో ఆగ్నేయంలో ఊంజల్‌మండపం ఉంది. గతంలో స్వామివారికి ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవలు ఈ మండపంలోనే జరిగేవి. ప్రతిరోజూ సాయంత్రం శ్రీనివాసుడు ఉభయనాంచారులతో ఈ మండపంలోనే ఊయల ఊగుతూ భక్తులకు కనువిందుచేస్తాడు.

**3.పడమరమాఢవీధి:**ఔ ఆలయానికి వెనుకవైపు ఉన్నదే పడమరమాఢవీధి. ఒకప్పుడు ఎన్నో మఠాలు, సత్రాలు ఉండేవి. ప్రస్తుతం తిరుమల చిన్నజీయర్‌స్వామి మఠం, కర్నాటక సత్రాలు ,కల్యాణమండపం, వసంతమండపం ఉన్నాయి. అనంతాళ్వారుతోట శ్రీవారి ఆలయానికి పడమరవైపు ఉంది.

**4.ఉత్తరమాఢవీధి:** స్వామి పుష్కరిణికి పడమటివైపు పాతపుష్కరిణి ఉండేది. అచ్యుతరాయులు 16వ శతాబ్ధంలో మళ్ళీ తవ్వించి "అచ్యుత రాయకోనేరు"అని పేరు మార్చాడని చెబుతారు. పుష్కరిణిగానే ప్రసిద్ధిచెందింది. ఉత్తరమాఢ వీధిలో ఉత్తరాధిమఠం, తిరుమలనంబి తోళప్పు కైంకర్యనిలయం, అమోబిలమఠం శ్రీవైఖానస అర్చకనిలయం ఉన్నాయి. ఆలయానికి ఉత్తరదిశలో వరాహస్వామి ఆలయం ఉంది. ఈ వీధిలోనే తాళ్ళపాకవారి ఇల్లుఉండేది. తాళ్లపాక వెంగమాంబ మొదట్లో ఈ ఇంటిలో నివసించేది. ఆమె సమాధి తరిగొండ బృందావనంగా మారింది. గోవిందుని ఆలయం చుట్టూ మాఢ వీధుల్లో చేసే ప్రదక్షిణ మహాప్రదక్షిణం అని పిలుస్తారు.

# తిరుమల సమాచారం

## పుష్పాలన్నీ దేవదేవుని పాద సేవకే



**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ప్రతి చెట్టూ, ప్రతి రాయి, ప్రతి పుష్పం, లతలు తరులు ఒకటేమిటీ అన్ని ఆద్యంత దేవదేవుని సేవకే అన్నట్లు ముస్తాబవుతాయి. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తజన ప్రియుడేకాదు, పుష్పాలంకారప్రియుడుకూడా. ఇలా వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండపై సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ సంరంభం ఆరంభమైంది. ఇందుకు తొలిఘట్టంగా మంగళ వారం (రేపు)రాత్రి అంకురార్పణ చేపట్టనున్నారు. ఆలయం పైభాగాన, పరిసరాల్లో, కల్యాణవేదిక ఉద్యానవనం ప్రాంతాల్లో పలు రకాల కళాకృతులు, ఫల, పుష్ప కళాకృతులు తీర్చిదిద్దారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశుల వుతున్నారు. దేవలోకంలో శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామి పుష్పాలతో ఆనందపరవశులవుతారు. అందుకే తిరుమలలో మహిళలు కూడా పుష్పాలు ధరించరాదనేది ఆచారం. ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా అద్భుతంగా ఏర్పాట్లు వున్నాయి.

## గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వకండి: టిటిడి విజ్ఞప్తి



**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి ఏటా జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 28వతేదీ రాత్రి గరుడవాహనసేవకు అలంకరించేందుకు చెన్నైనుండి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులా భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టిటిడికి చేరవని, కానుకలతో టిటిడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. తిరుమలేశుని బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుండి గొడుగులు ఊరేగింపుగా తీసుకురావడం ఆనవాయితీ. ఈ గొడుగులు 27వతేదీ తిరుమలకు చేరుకుంటాయి. ఆదివారం ఉదయం గొడుగులు ఊరేగింపు చెన్నై నుండి మొదలైన సందర్భంలో టిటిడి విజ్ఞప్తి చేసింది.

## బ్రహ్మోత్సవాల సమయంలో కొండంతా మరింత పరిశుభ్రత

### రెండు బ్యాంక్‌లు క్లీనింగ్ యంత్రాలు విరాళం

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర పుణ్యక్షేత్రంలో తిరుమలకొండ ఖ్యాతిచెందింది. రోజుకు లక్షమందివరకు భక్తులు వచ్చినా పరిశుభ్రతలో ఎక్కడా రాజీలేని ధోరణితో టిటిడి అధికారులు పర్యవేక్షణ జరుగుతుంది. అలాంటిది దేవదేవునికి తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాల వేళ భక్తులు రోజుకు 2లక్షలమందివరకు కొండపైనే ఉంటారు. భక్తులు వినియోగించి పడేసిన చెత్తాచెదారాన్ని, ఆలయం ముందు, మాఢవీధుల్లో, తిరుమల అంతటా ధుమ్ముకూడా కనిపించకుండా టిటిడి చేస్తున్న కృషికి ఇప్పుడు ఆదివారం ఉదయం రెండు బ్యాంక్‌ల శాఖలు సామాజిక దృక్పథంతో శుభ్రంచేసే యంత్రాలను విరాళంగా అందించాయి. ఐడిబిఐ బ్యాంక్ ఎండి ,సిఈఓ రాకేశ్‌శర్మ 18 క్లీనింగ్‌యంత్రాలను టిటిడికి విరాళంగా అందించారు. ఈ యంత్రాలను ఆలయం ముందు టిటిడి ఆరోగ్యశాఖ డిప్యూటీ ఈఓ సోమన్నారాయణ, ఆరోగ్య అధికారి డాక్టర్



మధుసూదన్‌కు ఐడిబిఐ హెడ్ సాయికృష్ణ, తిరుపతిశాఖ హెడ్ పల్లిరమేశ్, బ్రాంచ్ మేనేజర్ దూడల రాజేశ్ అందజేశారు.

**యుబిఐ బ్యాంక్‌శాఖ:** తిరుమలలో అత్యధిక ధుమ్ము, చెత్తను సులభంగా శుభ్రం చేసేందుకు కొన్ని అధునాతన యంత్రాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విరాళంగా అందజేసింది. ఈ యంత్రాలను స్వయంగా టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పరిశీలించి వినియోగించారు. ఆలయం ముందు నీటిని వెదజల్లుతూ శుభ్రం చేసే ఈ యంత్రాలు మరింతగా శుభ్రతలో దోహదపడుతాయి.



## శ్రీవారి దర్శనం ఆనందం

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం ఆనందదాయకమని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, సినీనటుడు రఘు, బిజెపి ఏపి ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డిలు వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఐదు లారీల రేషన్ బియ్యం పట్టివేత

**నెల్లూరు క్రైమ్ సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఐదు లారీల్లో తరలించడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యంను నెల్లూరు సివిల్ సప్లై అధికారులు ఆదివారం పట్టుకున్నారు. నగర శివారులోని మూడో మైలు సమీపంలో చెన్నై పోర్టుకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఐదు లారీల రేషన్ బియ్యం జిల్లా సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సి ఎస్ డి టి షేక్ జమీర్ ఇతర సిబ్బంది తమకు వచ్చిన పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. పట్టుకున్న ఐదు లారీలను నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. లారీల్లోని సరుకు పిడిఎస్ బియ్యమా లేదా అనేది సోమవారం ఉదయం పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 07382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS Cell, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of deceased soldiers and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vac | Location of Vacancies (ECHS Polyclinics) |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 06 | Anantpur, Chittoor, Giddalur, Kadapa, Khammam & Nellore |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/ | 04 | Chittoor, Giddalur, Golconda & Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 26 | Anantpur, Eluru, Giddalur(03), Guntur (03), Kadapa, Khammam, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad-I (09), Secunderabad-II, Vijayawada (02) & Sainikpuri |
| Dental Officer | BDS | 75,000/- | 11 | Eluru, Golconda, Guntur, Karimnagar, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada & Sainikpuri |
| Dental Hygienist | Diploma in Dental Hygienist/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 11 | Anantapur, Chittoor, Eluru, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Sainikpuri, Secunderabad-I & Secunderabad-II |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 13 | Anantur, Chittoor, Golconda, Guntur, Kadapa, Karimnagar, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad-I(02), Secunderabad-II, & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) **OR** 10+2 with | 28,100/- | 08 | Anantpur, Karimnagar, Mahabubnagar, Secunderabad-I(02), Secunderabad-II, Vijayawada & Sainikpuri |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 03 | Golconda, Guntur & Secunderabad-II |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 11 | Anantpur, Chittoor, Giddalur, Golconda (02), Karimnagar, Mahabubnagar, Secunderabad-I(02), Secunderabad-II & Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 04 | Chittoor, Giddalur, Golconda & Secunderabad-I |
| IT Net Tech | Diploma/Certificate/Equivalent in IT Networking, Computer Application | 28,100/- | 02 | Secunderabad-I (02) |
| Data Entry Operator/Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 22,500/- | 11 | Anantpur, Eluru, Golconda, Mahabubnagar, Secunderabad-I (04), Secunderabad-II, Sainikpuri & Vijayawada |
| Female Attendant | Literate | 16,800/- | 06 | Chittoor, Eluru, Guntur, Kadapa, Khammam & Sainikpuri |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 08 | Anantpur, Eluru, Golconda, Guntur, Karimnagar, Khammam, Kurnool & Sainikpuri |
| Driver | 8th Class/ Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Anantpur, Chittoor, Kadapa, Karimnagar, Mahabubnagar, Nellore & Secunderabad-II |
| Safaiwala | Literate | 16,800/- | 10 | Anantpur, Chittoor, Eluru, Giddalur, Golconda, Karimnagar, Khammam, Mahabubnagar, Secunderabad-II & Sainikpuri |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 06 | Eluru, Golconda, Guntur, Karimnagar, Secunderabad-II & Sainikpuri |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

2. **For Terms & Conditions, Application Form & Remuneration**. For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. 3. **Last Date of Receipt of Application as per Format Given at our Website**. Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad-500010, Telangana by **05 Oct 2025 (1800 hours)**. Any application received after **05 Oct 2025** will not be accepted. **Online applications will not be accepted. 4. Written Test cum Interview Date, Timing & Venue. Date & time of written test will be intimated to all accepted applicant through email. Candidates meeting the Qualitative Requirements will only be called for written test. Subsequently written test qualified candidates will be called for interview.** Candidates must bring all the original educational certificates, work experience certificate, registration certificate (medical and para medical staff) discharge book, PPO, Service Records, PAN Card, Aadhar Card and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW**





వార్త

విధి అంటూ ఎవ్వరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.


-లావోసు

# భారతీయులకు 'వీసా' షాక్!

ఎన్నికల తొలిరోజుల్లోనే ' మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అంటూనినాదం ఎత్తుకున్న శ్వేత సౌధాధినేత డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకీ అటువైపుగా అడుగులు వేస్తున్నారు.ఎవరేమనుకున్నా కాని, ఎవరేమైపోయినా కానీ తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్లనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారు.రేపటి పర్యవసానాలు ఎలా ఉంటాయో ఆలోచించకుండానే భారతీయులపై ఒంటికాలి మీద లేస్తున్నారు. నిన్నమొన్నటి వరకు భారతీయ తయారీ వస్తువులపై 25శాతం నుంచి 50శాతం మీదుగా నూరు శాతం సుంకాలనైనా వేయడానికి వెనుకాడబోనని హెచ్చరికలు చేశారు. ఒకపక్క భారత ప్రధాని నరేంద్రమోడీ తనకు 'జిగ్రీ దోస్త్' అంటూనే ఆయన నేతృత్వం వహించే భారత దేశంపైన సుంకాలు వడ్డీస్తూనే ఉన్నారు. ఏ కోశానా స్నేహధర్మం పాటిస్తున్నట్లు లేదు. ఆది నుంచి బెదరిస్తున్నట్లుగానే భారతీయ విద్యార్థులకు గోల్డెన్ షేక్ హ్యాండ్ ఇచ్చేశారు.ఏటా అమెరికా ఉద్యోగాల కోసం ఎగబడుతున్న భారతీయ ఉద్యోగార్థులకు హెచ్1బి వీసా దరఖాస్తు రుసుంను 1 లక్ష డాలర్లకు పెంచేశారు. భారతీయ కరెన్సీలెక్కలో రూ.88 లక్షలన్నమాట. ఆపైన వడ్డనసుంకాలుంటాయి. తమ దేశంలో ఉద్యోగానికి, ఉపాధికి తమ వారే సరిపోతారన్న ధోరణిలో ట్రంప్ ఇలాంటి సుంకాలు, రుసుముల పెంపు పథకాలను రచిస్తున్నారు. పరోక్షంగా భారతీయ విద్యార్థులు, ఉద్యోగార్థులకు రాచిరంపాన పెడుతున్నారని అనుకోవచ్చు. ఇలా దరఖాస్తు రుసుంలు పెంచడం వలన అమెరికా కంపెనీల మీద పెనుభారం పడుతోంది. అమెరికా టెక్ కంపెనీల ప్యాకేజీల మాటెలా ఉన్నా కంపెనీలన్నీ హెచ్1బి దరఖాస్తు చార్జీలు తామే పెట్టుకుంటాయి. అలాంటి ఒప్పందంపైనే మన దేశం నుంచి ఉద్యోగార్థులు అమెరికా ఉద్యోగాలకు వెళ్తుంటారు. ఇలా ఒక్కసారిగా ట్రంప్ వీసా దరఖాస్తుల రుసుం పెంచడంలో అమెరికన్ కంపెనీలు భారతీయుల్ని అమెరికాకు తీసుకెళ్లడంలో వెనుకడుగు వేస్తాయని, ఆ నేపథ్యంలోనే అమెరికాలోఉన్న ఏస్థాయి కంపెనీ అయినా అమెరికా జాతీయుల్నే తమవద్ద ఉద్యోగాలకు తీసుకుంటుందని ట్రంప్ అభిలాష. అమెరికాలో నిరుద్యోగం ప్రబలకుండా ట్రంప్చర్యలు పనికివస్తాయని అనుకునే వారుండవచ్చు. ఉండకపోవచ్చు.కానీ ట్రంప్ 2.0పాలనలో'అన్నీ మనమే, అన్నీ మనకే' అనేధోరణిలో ముందడుగు వేస్తున్నారు. తాజాగా అమెరికన్ హెచ్1బి వీసా నిబంధనలు మార్చాడు.1990లో అమెరికా వెళ్లే విదేశీయులకుహెచ్1బి వీసా నిబంధనలకు రూపకల్పన చేశారు. ఏటా 85వేల హెచ్1బి వీసాలకు అవకాశం ఉండగా అందులో 70 శాతంమంది భారతీయులే సంసిద్ధులౌతారు. 3,20,791 మంది భారతీయులకు హెచ్1బి వీసాలున్నాయి. ఈసారి వీసా కోసం ఎంపికలు కూడా లాటరీ పద్ధతిలో ఉంటాయి. తాజా విధానంలో లాటరీ విధానం ఎత్తేశారు.


కొత్తగా హెచ్1బి వీసా మంజూరుకి ఎన్నో సమస్యలు అడ్డొస్తాయి. రానురాను విమాన చార్జీలు కూడా పెరిగే అవకాశముంటుంది. ఇవన్నీ అమెరికా వెళ్లేందుకు తహతహలాడే విద్యార్థులను నిరుత్సాహపరచడానికే ఉద్దేశించాయి. కోటి రూపాయలు కడితేనే హెచ్1బి వీసా అన్న అమెరికా ప్రభుత్వ నిర్ణయం తర్వాత అక్కడున్న విదేశీ విద్యార్థుల్లో ఆందోళన బయలుదేరింది. టెక్ కంపెనీలు, ఉద్యోగుల మధ్యరుసుముల చెల్లింపుల విషయమై రేకెత్తిన సందేహాల నివృత్తికి ఆయా కంపెనీలు తమ ఉద్యోగులతో కలువనున్నాయి. వెకేషన్ ప్లాన్‌లో ఉన్న ఉద్యోగులను రద్దు చేసుకుని అమెరికాకు తిరిగి వచ్చేయాలని ఆయా కంపెనీల అడ్వయిజరీలు అందించాయి.ట్రంప్ వీసా విధానాల్లో మార్పులను సంపూర్ణంగా విశ్లేషించి కానీ ఉద్యోగస్తుల ప్యాకేజీలలో మార్పు ఉంటుందా? లేక ట్రంప్ పెంచిన భారాలను ఎవరు భరించాలి? అన్న అంశాలపై చర్చ ఉంటుంది. రుసుం భారం కొత్తదరఖాస్తులకే వర్తిస్తాయా? అన్నవిషయంపై 2,3రోజుల్లో కానీ ఓకొలిక్కిరావు. దరఖాస్తు పరిమితి మూడు ఏళ్లు, 6 ఏళ్లుగా ఉంటుందని ప్రకటించారు. తొలుత దరఖాస్తు చేసుకునే సమయంలోనే రుసుం ఉంటుంది. రెన్యువల్ సమయంలో కూడా ఏదేని మొత్తం చెల్లించాల్సి ఉంటుందా?అన్న వివరాలు తెలియాలి. కాగా కొంత సమాచారం మేరకు లక్ష డాలర్లు వార్షిక ఫీజుగానే నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇంతవరకు హెచ్1బి వీసా దరఖాస్తు రుసుం 215డాలర్లుగా ఉండేది. ఇదిలా ఉండగా ట్రంప్ గోల్డ్ కాయిన్‌ను కూడా ప్రవేశపెడుతున్నారు. 10 లక్షల డాలర్లు ఉంటుంది. గోల్డ్‌కాయిన్‌ల ద్వారా వచ్చే ఆదాయం 100 బిలియన్ డాలర్ల మొత్తం ఉండొచ్చు. దానిని అమెరికా అభివృద్ధి కోసం ఖర్చుబెట్టనున్నారు. ఇది కేవలం సంపన్నుల కోసం మిలియన్ డాలర్ల 'గోల్డ్‌కార్డ్' వీసా నిర్దేశించబడింది. అమెరికా పౌరసత్వం పొందేందుకు మార్గం సుగమం చేసే 'గోల్డ్‌కార్డ్' వీసాకు 2మిలియన్ డాలర్లు చెల్లించే పద్ధతిన ప్రవేశపెట్టారు. ఈ రెండు కొత్తవీసా కేటగిరిలను విదేశీయుల కోసం ప్రత్యేకించారు.ఎలాంటి సభ ఆమోదాలు లేకుండానేట్రంప్ తన స్వబుద్ధితో వీటిని ప్రకటించారు. కాంగ్రెస్ ప్లాటినం కార్డుకు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. కంపెనీలు తమ ఉద్యోగులను స్పాన్సర్ చేయాలంటే 2 మిలియన్ డాలర్లు చెల్లించాలి. 5 మిలియన్ డాలర్లు ఫీజు చెల్లించి ట్రంప్ ప్లాటినమ్‌కార్డు అందుబాటులోకి వస్తుంది. 270రోజులు అమెరికాలో ఉంటేఎలాంటి విదేశీ ఆదాయ పు పన్ను చెల్లించనక్కర్లేదనే వెసులుబాటు ఉంటుంది. ఇలాంటి ట్రంప్ ఆలోచనలు కేవలం వలస వ్యతిరేకులను సంతృప్తి పరచడానికి తీసుకున్నవేనని అనుకుంటున్నారు. కష్టపడి పనిచేసే తత్వమున్న అమెరికన్లను ఉపాధి విదేశీయులు అడ్డుపడుతున్నారనే యోచనతోనే ట్రంప్ కొత్తతరహా వీసా విధానాలను ప్రవేశపెట్టినట్లు భావిస్తున్నారు.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

మనిషి ఒంటిపై దుస్తులు వేసుకున్నా ముఖం మీద చిరునవ్వు లేనిచో ముస్తాబు పూర్తికానట్లే.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### ఇది పాలన లోపమా?

గవర్నర్లు, రాష్ట్రపతులు చట్టసభలు ఆమోదించి పంపిన బిల్లులను ఏవో కారణాలు చూపించి సంతకం చేయక, చేయకపోవడానికి తగిన కారణాలు చెప్పక తమ దగ్గరే చాలాకాలం తొక్కిపెట్టడం వలన పరిపాలన,ప్రజల సంక్షేమం కుంటుపడుతుంది.ఇది ప్రజాప్రభుత్వాన్ని అణగద్రొక్కడమని సాక్షాత్తు అత్యున్నత న్యాయస్థానం నొక్కి వక్కాణించింది. అందుచేత బిల్లులను ఓ కాలపరిమితి లోపల తప్పక ఆమోదించాలని సుప్రీంకోర్టు సూచనచేసింది. ఏ బిల్లుఅయినా రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉందని అనిపిస్తే న్యాయసలహాలు తీసుకునివెనక్కి పంపవచ్చు. మార్పులను సూచించవచ్చు. రిజర్వేషన్ల కాలపరి మితిని ఎప్పటికప్పుడు పెంచుకుంటూపోతున్నారంటే వారిజీవితంలో ఆర్థిక, సామాజిక వికాసాం ఇంకా అనుకున్నంత స్థాయికిఎదగనట్టేకదా!ఇదిపాలనలోపమా లేక మరొకటా?

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాలు బాగా అతలాకుతలం అయ్యాయి. చాలా చోట్ల వాగులు, వంకలపై ఉధృతిని మించి వర్షపు నీరు ప్రవహించింది. దీనివల్ల బాహ్య ప్రపంచానికి కొద్దిసేపు సంబంధాలు తెగిపోయాయి.చాలావాగులపై బ్రిడ్జిలునిర్మించాలని డిమాండ్ ఉన్నప్పటికీ వాటి ప్రతిపాదనలు పేపర్‌లకే పరిమితం అవుతున్నాయి. సంబంధిత వాగులపై బ్రిడ్జిల నిర్మాణం జరగడానికి బడ్జెట్‌ను కేటాయించాలి. అలాగే సంబంధిత అధికారుల నుంచి ఎక్కడెక్కడ వాగులపై బ్రిడ్జిల నిర్మాణ అవసరమోప్రతిపాదనలు తీసుకోవాలి.భారీగావర్షాలు కురిసినప్పుడుజనజీవనానికిఎలాంటిప్రాణనష్టంజరగకూడదు.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### జీవవైవిధ్య పరిరక్షణ

మానవునికి ప్రకృతి, జీవవైవిధ్యం రెండు కళ్లు వంటివి. ఆధునిక మానవుని జీవనశైలి మార్పు వలన పర్యావరణ లేమితోపుడమివేడెక్కిపోవటంతోపాటు జీవవైవిధ్యం దెబ్బతింటుంది.ప్రపంచవ్యాప్తంగా అత్యధికవన,జల, జీవరాశులున్న దేశాల్లో ఇండియాది 8వ స్థానం. భారత్‌లో ఉన్న 18 జీవావరణ ప్రదేశాల పరిరక్షణకు ప్రజల్లో అవగావన కల్పించడంలో ప్రభుత్వాలు మరింత కృషి చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### సరికొత్త ఆశ

నేపాల్ కుదుటపడుతోంది ఒక్కరోజులోనే బితావాహ పరిస్థితి చూసిన దేశం ఇవ్వాళ శాంతి వైపు అడుగులు వేస్తూ సరికొత్త నవోదయం వైపుచూస్తున్నాయి.అందుకు తగ్గట్టుగానే నలుగురు నిపుణులతో మంత్రివర్గం ఏర్పాటు చేసిన సుశీల ఇప్పటికే పని ప్రారంభించారు. ప్రజాస్వామిక విలువలు హక్కుల రక్షణ అవినీతి ఆశ్రిత పక్షపాతం వల్ల పడిన మరకలు తుడిచివేసే దిశగా సరికొత్త ప్రభుత్వం అడుగులు వేయాలి. అంత మాత్రమే కాదు ఇటీవల చాలా దేశాలలో పౌర ప్రభుత్వాలను గద్దె దించి ఆర్మీ సేనలు గద్దె నెక్కిన నేపథ్యం చూసాం. కానీ ఇప్పుడు నేపాల్ ఆర్మీ చీఫ్ మధ్యవర్తిత్వం వహించి దేశాన్ని ఒక గాడిన పెట్టడానికి ప్రయత్నించడం ఒక గొప్ప సందర్భం బంగ్లాదేశ్ పాఠం చారిత్రక తప్పిదాలకు దారి చూపుతుండగా నేపాలి సందర్భం సరికొత్త ఆశను చిగురింపజేస్తుంది.

- భారత అవినాష్, జనగామ

### వనరుల సదుపాయం కల్పించాలి

విజ్ఞాన శాస్త్రాన్ని కేవలం వారి చదువులో భాగంగా పరిశోధన చేస్తూ ఒక దృక్పథంతో చేపట్టిన ప్రయోగ ఫలితాలు మనిషి జీవనానికి, ప్రాణరక్షణకు,సౌలభ్యానికి తోడ్పడే మహానుభావుల త్యాగం అమూల్యం, చిరస్మరణీయం. వాటి ఫలితాలు అనుభవించడం చాలా తేలిక. కావున అటువంటి ఆశయాన్ని, కృషిని గుర్తిస్తూ ఉన్నత విద్యావంతులు ఉద్యోగంతో పాటు మరింత ముందుకు సాగేందుకు కృషి చేస్తే మరిన్ని రంగాల్లో కొన్ని సమస్యలు పరిష్కారం అవ్వొచ్చు. వీటికోసం దేశంలో పరిశోధన చేసే విద్యార్థులకు ఆర్థిక,సహాయం, ప్రోత్సాహం విరివిగా కల్పించాలి. వారికి అన్ని వనరులు కల్పిస్తే వయస్సు పెరిగినా లక్ష య సాధనకోసం వారు శ్రమించగలరు.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

### కఠిన చర్యలు అవసరం

మద్యం సేవించి డ్రైవింగ్ హైదరాబాద్‌లో ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారింది.వాహనదారులే కాకుండా, అమాయక ప్రయాణికులు,బాటసారులు కూడా ఈ ప్రమాదానికి గురవుతున్నారు.పట్టుబడిన వారిలో ఎక్కువమంది 18 నుండి 40 ఏళ్లమధ్యవారే.వారిరక్తంలో మద్యం స్థాయిలు ప్రమాద కరంగా ఎక్కువగా ఉన్నాయి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో మద్యం సేవించి డ్రైవింగ్ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరం. ఆరోగ్య సేవలపై భారం పెరుగుతోంది.

-వి. కృష్ణ కుమార్, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వరద బురదలో విశ్వనగరం!

*ప్రతిసారి వర్షంపడితే నగరం స్తంభించడం కొత్త విషయం కాదు. కానీ ఈసారి వరుసగా వారం రోజులపాటు వర్షం పడటం వలన సమస్యలు మరింత పెరిగాయి.కాలువలు శుభ్రం చేయకపోవడం, డ్రైనేజీలు మూసుకుపోవడం, రోడ్లపై నీరు చేరడం ఇవన్నీ జిహెచ్‌ఎమ్‌సి పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తాయి. అధికారుల వైఫల్యం వల్లే వర్షం ప్రజలకు విపత్తుగా మారిందని పౌరులు ఆగ్రహిస్తున్నారు. ప్రజలు ఇప్పుడు ఒకటే మాట చెబు తున్నారు. విశ్వ నగరమని గొప్పలు చెప్పుకుంటారు, కానీ వారం రోజుల వర్షం పడగానే నగరం విషాద నగరంగా మారిపోతుంది. ఇక్కడ జీవించడం ఒక కష్టసాధ్యమైన పని అవుతోంది. ఈ సమస్యలు ఎప్పటికి తీరుతాయో తెలియదు అని.వర్షం అనేది ప్రకృతి వరం అయినప్పటికీ,దాన్ని ఎదు ర్కొనే ప్రణాళికలు లేకపోతే అదిప్రజలకు విపత్తు అవుతుంది. ఈవర్షం ప్రజలకు ఇబ్బందులు మాత్రమేకాదు, పాలకుల వైఫల్యాన్ని కూడా బహిర్గతం చేసింది అనేది నగ్నసత్యం.*



మన్నారం నాగరాజు

వారం రోజులుగా దంచి కొట్టిన వర్షాలు కాస్త శాంతించాయి. తెలంగాణ వ్యాప్తంగా అన్ని డ్యాంలు వాటి స్థాయిలకు మించి ఫుల్ అవడంతో మిగులు జలాలను దిగువ ప్రాంతాలకు వదులుతున్నారు.అయితే గత పదేళ్లల్లో ఎప్పుడు లేనంత వర్షాలు హైదరాబాద్‌లో కూడా పడ్డాయి. వారం రోజుల నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఇది గడిచిన పదేళ్లలోనే అత్యంత ఎక్కువ వర్షం పాతం అంటున్నారు. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఇక ఓ గంటసేపు వాన గట్టిగా కురిస్తే, హైద్రాబాద్ చెరువైపోతుంది. అలాంటిది, రోజుల తరబడి వర్షం హైద్రాబాద్‌ని ముంచెత్తితే పరిస్థితి ఎలా వుంటుంది.? దాదాపు కోటి పైచిలుకు మంది జనాభా. పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు, పలువురు మంత్రులు, సాఫ్ట్‌వేర్ రంగానికి కేరాఫ్ అడ్రస్, పారిశ్రామికీకరణకు నిలువెత్తు నిదర్శనం, ఆకాశ హర్మ్యాలు.. హైద్రాబాద్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. కానీ, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు తయారయ్యింది. భారీ వర్షాలతో హైద్రాబాద్ పరిస్థితి. గత పాలకుల నిర్వాకం అని లైట్‌తీసుకుంటే కుదరదిప్పుడు. టిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవత్సరాలు పై బడిన హైద్రాబాద్‌లో ఏం మార్పులు తీసుకొచ్చారు? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థితిలోవుంది. ఇక హైదరాబాద్ నగరం గత వారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల వలన మరోసారి కుదేలైంది. వర్షం అంటే సాధారణంగా ప్రకృతి ప్రసాదం, పంటలకు ఆశీర్వాదం, నగరానికి చల్లదనం అని అనుకుంటారు. కానీ హైదరాబాద్ ప్రజలకు వర్షం అనగానే ఆనందం కన్నా భయం ఎక్కువ అవుతోంది. ఎందుకంటే ఒక గంట పాటు వర్షం కురిసినా నగరంలో జీవితం పూర్తిగా స్తంభిస్తుంది. రోడ్లు చెరువుల్లా మారిపోతాయి, ట్రాఫిక్ జామ్‌లు అంతులేని క్యూలా మారతాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునుగుతాయి, బస్తీల్లో మురికినీరు చేరుతుంది. ఈ వారం రోజులుగా ప్రతి రోజు ఎప్పుడో ఒక సమయంలో కురిసిన వర్షం నగరాన్ని మళ్లీ మళ్లీ పరీక్షించింది. మొదటి రోజు వర్షం కురిసినప్పుడే ప్రధాన రోడ్లపై వాహనాలు కదలకుండా నిలిచిపోయాయి. రెండవ రోజు పరిస్థితి మరింతగా దిగజారింది. మూడవ రోజు నుంచే పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. నాలుగవ రోజు మురికికాలువలు పొంగిపొర్లి బస్తీలలోకి చేరాయి. ఐదవ రోజు పాత భవనాలు కూలిపోయాయి. ఆరో, ఏడవ రోజు వర్షం కురిసే సమయానికి ప్రజలు ఇళ్లలో నుంచే బయటికొచ్చేందుకు భయపడ్డారు. ట్రాఫిక్ సమస్య మొదటి నుంచే పెద్ద ఇబ్బంది. వర్షం పడగానే హైదరాబాద్‌లోని ప్రధాన రోడ్లు నిలిచిపోతాయి. హైటెక్ సిటీ, మియాపూర్, గచ్చిబౌలి, మణికొండ, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఎర్రమంజిల్ వంటి ప్రాంతాల్లో వాహనదారులు గంటల తరబడి నిలబడిపోయారు. ఒక కిలోమీటరు దూరం వెళ్లడానికి ఒక గంట పట్టింది. ఆటోలు దొరకలేదు. బస్సులు రాకపోవడంతో ప్రజలు తడిసి ముద్దయ్యారు. మెట్రో స్టేషన్లలో జనం నిలిచిపోయి రైళ్లు రావడానికే గంట సమయం పట్టింది. రెండు చక్రాల వాహనదారులు వర్షపు నీటిలో గుంతల్లో పడిపోయి గాయపడ్డారు.చాలా చోట్ల కార్లు నీటిలో ఇరుక్కుపోయాయి. వర్షం పడితే నగరం స్తంభించడం ఇప్పుడు సహజమైన దృశ్యంలా మారింది. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిమరింత దారుణంగా ఉంది. అల్వాల్, మలక్‌పేట్, ముషీరాబాద్, షేక్ పేట, బహదూర్‌పురా,



బోయిన్‌పల్లి, చంద్రాయణగుట్ట, మాదన్నపేట, అంబర్‌పేట్, కాచిగూడ, హిమాయత్ నగర్, యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ వంటి ప్రాంతాల్లో వర్షపు నీరు మురికికాలువ నీటితో కలిసి ఇళ్లలోకి చేరింది. రాత్రివేళలు ప్రజలు నీటిని బయటకు తోసేందుకు బకెట్లు పట్టుకుని గడిపారు. ఇళ్లలోని సామానులు తడిసి పాడైపోయాయి. వృద్ధులు, పిల్లలు ఆ మురికి నీటిలోనే గడపాల్సి వచ్చింది.కొన్నిచోట్ల బస్తీలలో గుడిసెలు కూలిపోయాయి. ప్రజలు పొరుగు ఇళ్లలో లేదా పాఠశాల భవనాలలో తలదాచుకున్నారు.విద్యుత్ సమస్య ఈ వారం ప్రజలకు మరొక కష్టం తెచ్చింది. వర్షం కురిసిన ప్రతీసారి చెట్లు వేరుతో సహా కూలిపడి విద్యుత్ తీగలపై పడడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. కొన్ని కాలనీలు ఒకే రోజులో 8-10 గంటల పాటు చీకటిలోనే గడిపాయి. విద్యుత్ లేకపోవడంతో ఇళ్లలోని మోటర్లు పని చేయక తాగునీరు సేకరించడంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. చీకటిలో దోమలసమస్య మరింతగా పెరిగింది. ఆరోగ్య సమస్యలు కూడా తీవ్రంగా తలెత్తాయి. వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగాయి. ఫలితంగా డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్నాయని ఆసుపత్రులు చెబుతున్నాయి. పిల్లల్లో జ్వరం, దగ్గు, జలుబు కేసులు పెరిగాయి. పలు ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో నిండిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా వందలాది కేసులు నమోదయ్యాయి. ఈ వారం రోజుల వర్షం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపింది.పాత భవనాలు, గోడలు కూలిపోవడం వలన కొన్ని చోట్ల ప్రాణనష్టం కూడా సంభవించింది. అధికారులు పాత ఇళ్లను ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చినా, పేద కుటుంబాలకు వెళ్లడానికి వేరే చోటు లేకపోవడంతో ప్రమాదం తప్పలేదు. పాత నగరంలోని కొన్ని ఇళ్లు కూలిపోవడంతో ప్రజలు భయంతో గడిపారు. జిహెచ్‌ఎమ్‌సి సిబ్బంది అత్యవసరంగా సహాయం చేసినా, సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. చిన్న వ్యాపారులు, రోడ్డు పక్క దుకాణదారులు ఈవర్షంతో తీవ్రంగా నష్టపోయారు. వర్షంపడగానే వీధుల్లో కస్టమర్లు కనిపించకపోవడంతో అమ్మకాలు పడిపోయాయి. వర్షపు నీటితో దుకాణాలు తడవడంతో సరుకులు పాడైపోయాయి. రోజువారీ ఆదాయం మీద ఆధారపడి జీవించే వ్యాపారులు ఈ వారం ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. పండ్ల వ్యాపారులు, కూరగాయల అమ్మకందారులు నష్టపోయారు. మార్కెట్లలో సరుకులు తడవడంతో ధరలు పెరిగాయి. విద్యార్థులు కూడా ఇబ్బంది పడ్డారు. వర్షం పడే సమయాల్లో స్కూల్ బస్సులు సమయానికి రాలేకపోవడంతో పిల్లలు గంటల తరబడి నిలబడ్డారు. రోడ్లపై ట్రాఫిక్ వల్ల ఆలస్యమవడంతో పాఠశాలలకు సమయానికి చేరుకోలేకపోయారు. కొన్ని చోట్ల పాఠశాలలు ముందుగానే విద్యార్థులను వదిలేయాల్సి వచ్చింది. తల్లిదండ్రులు వర్షంలో పిల్లలను తీసుకువెళ్లడం కోసం కష్టపడ్డారు. ఉద్యోగులు, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేసేవారు, ఈ వారం రాత్రివేళ ఇళ్లకు చేరుకోవడం చాలా కష్టపడ్డారు.వర్షం పడగానే ఆఫీసుల వద్ద వాహనాలు కదలకుండా నిలిచిపోవడంతో చాలామంది తమ కార్యాలయాల్లోనే ఎక్కువసేపు గడిపారు.కొందరు రాత్రి 10-11 గంటలకు మాత్రమే ఇళ్లకు చేరుకున్నారు. మెట్రో స్టేషన్లలో జనం నిలబడి రైళ్ల కోసం వేచి చూశారు. ఆటోలు, క్యాబ్‌లు దొరకకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. హైదరాబాద్ రోడ్ల అసలు పరిస్థితి ఈ వర్షాల వలన బహిర్గతమైంది. ఎన్ని కోట్లతో రోడ్లు వేశామంటున్నా, వారం రోజుల వర్షానికే గుంతలు, గోతులు బయటపడ్డాయి. వర్షపు నీటిలో దాగి ఉన్న గుంతల్లో వాహనాలు పడిపోవడం తరచూ జరిగింది. ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్‌ఎమ్‌సి సిబ్బంది తాత్కాలికంగా బారికేడ్లు పెట్టినా, సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. ప్రతిసారి వర్షంపడితే నగరం స్తంభించడం కొత్త విషయం కాదు. కానీ ఈసారి వరుసగా వారం రోజులపాటు వర్షం పడటం వలన సమస్యలు మరింత పెరిగాయి.కాలువలు శుభ్రం చేయకపోవడం, డ్రైనేజీలు మూసుకుపోవడం,రోడ్లపై నీరు చేరడం ఇవన్నీ జిహెచ్‌ఎమ్‌సి పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తాయి. అధికారుల వైఫల్యం వల్లే వర్షం ప్రజలకు విపత్తుగా మారిందని పౌరులు ఆగ్రహిస్తున్నారు. ప్రజలు ఇప్పుడు ఒకటే మాట చెబుతున్నారు. విశ్వ నగరమని గొప్పలుచెప్పు కుంటారు, కానీ వారం రోజుల వర్షం పడగానే నగరం విషాద నగరంగా మారిపోతుంది. ఇక్కడ జీవించడం ఒక కష్టసాధ్యమైన పని అవుతోంది. ఈ సమస్యలు ఎప్పటికి తీరుతాయో తెలియదు అని.వర్షం అనేది ప్రకృతి వరం అయినప్పటికీ,దాన్ని ఎదుర్కొనే ప్రణాళికలు లేకపోతే అదిప్రజలకు విపత్తు అవుతుంది. ఈవర్షం ప్రజలకు ఇబ్బందులు మాత్రమేకాదు, పాలకుల వైఫల్యాన్ని కూడా బహిర్గతం చేసింది అనేది నగ్నసత్యం. •

# స్వీయ డిజిటల్ సమృద్ధి అవసరం

సయ్యద్ నిసార్ అహ్మద్

భారతదేశం ప్రపంచ పట్టంలో ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటి సమాజంలో ఓ విషయంలో వెనబడివున్నామన్న సందేహం మాత్రం కలుగుతోంది. అన్ని రంగాలతోపాటు మనదేశం డిజిటల్ పరంగా అభివృద్ధి సాధించాల్సిన అవసర ఎంతోవుంది.డిజిటల్ పరంగా ఇంకా ఇతరులపై ఆధారపడి ఉన్నాం. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) నివేదిక ప్రకారం, సాఫ్ట్‌వేర్, క్లౌడ్ సేవలు, సోషల్ మీడియా వంటివి ప్రధానంగా విదేశీ ముఖ్యంగా అమెరికా సంస్థల నియంత్రణలో ఉండటం వల్ల మన ఆర్థిక వ్యవస్థ, భద్రత, స్వతంత్రతతకు ముప్పు ఏర్పడుతోంది. ఇది కేవలం సాంకేతిక విషయం కాదు, ఇది మన దేశ మనుగడకు సంబంధించిన అంశం.మన డిజిటల్ అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం వల్ల కలిగే ప్రమాదాలు చాలానే ఉన్నాయి. ప్రస్తుతం పాన్ ఇండియా పేమెంట్లు, పన్నుల చెల్లింపు వ్యవస్థలు, ప్రభుత్వ పోర్టల్స్, బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లు వంటి ముఖ్యమైన సేవలు నేడు పూర్తిగా డిజిటల్ వ్యవస్థలపై ఆధారపడి కొనసాగుతున్నాయి. ఒకవేళ ఏదేని విదేశీ విధాన నిర్ణయం లేదా వాణిజ్య వివాదం కారణంగా ఈసేవలు నిలిచిపోతే మన దేశంమొత్తంస్తంభించిపోతుంది. గతంలో బలహీనమైన దేశాలు అవసరాల కోసం విదేశీయులపై ఆధారపడటం వల్ల ఎదుర్కొన్న సమస్యలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఇది కేవలం ఊహాజనితంకాదు, నిజంగా జరగగల ప్రమాదం. ఈ సమస్యను అధిగమించడానికి జీటీఆర్ఐ ఒక స్పష్టమైన సూచన చేస్తోంది. 2030 నాటికి 'డిజిటల్ స్వరాజ్ మిషన్'ను స్థాపించుకోవాల్సిన ఆవశ్యతను తెలియజేసింది. ఈ మిషన్ ద్వారా దేశీయ ఆపరేటింగ్ సిస్టమ్‌లు, క్లౌడ్ మౌలికసదుపాయాలు, సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలు, స్థానిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు అభివృద్ధి చేయాలి. ఇది చిన్నపాటి వ్యాపారాల కోసం కాదు, మన దేశ రక్షణ,ఆర్థిక, డేటా సార్వభౌమత్వం వంటి కీలకమైన అంశాల కోసం ఇది అత్యంత అవసరం. ఈ రోజుల్లో డేటా అనేది డబ్బుతో సమానం. భారతీయ వినియోగదారుల భారీ డేటా విదేశీ సంస్థల చేతుల్లోకి వెళ్తోంది, అవి వాటి కృత్రిమ మేధ (ఏఐ)వ్యవస్థలకు ఇంధనంగా పని చేస్తున్నాయి. మన డేటాను వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించుకోనివ్వడం అనేది చమురు లేదా ఖనిజాలు వంటి వ్యూహాత్మక వనరులను ఇతరులకు అప్పగించడం లాంటిదే. దీనివల్ల మన స్వతంత్రత దెబ్బతింటుంది. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు ఈ సమస్యను పరిష్కరించడానికి కలిసి పనిచేయాలి. ఇందుకోసం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. డిజిటల్ స్వరాజ్యం కోసం స్పష్టమైన విధానాలు, గడువులు, బడ్జెట్‌లు, పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్య నమూనాలను రూపొందించాలి. దేశీయ ఆపరేటింగ్ సిస్టమ్‌లు, క్లౌడ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెట్టాలి. పరిశోధన అభివృద్ధి (ఆర్ అండ్ డీ)కి ప్రోత్సాహం ఇవ్వాలి. వినియోగదారుల డేటాను దేశీయ నియంత్రణలో ఉంచే విధానాలను కఠినంగా అమలు చేయాలి. డేటా స్థానికీకరణ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దేశీయ సాఫ్ట్‌వేర్ మరియు క్లౌడ్ సేవల నాణ్యతను పెంచాలి. డిజిటల్ ప్రపంచంలో పౌరుల పాత్ర, వారి డేటా విలువ గురించి అవగాహన కల్పించాలి. •

# నానాటికి తీసికట్టుగా మారుతున్న ప్రభుత్వ విద్య

శ్రీ శ్రీ కుమార్

దేశంలో ఉపాధ్యాయుల సంఖ్య కోటి దాటింది. కేంద్ర విద్యా శాఖ యుడైస్ ప్లస్ 2024-25 నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లే. కేంద్ర ప్రభుత్వం బాలికల విద్య పెరగడంకోసం ఏర్పరిచిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అరుణాచల్ ప్రదేశ్‌లో మహిళా ఉపాధ్యాయుల కోసం విద్యార్థినులు 65 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని కూడా వార్తలు చదివాం. ఇది చాలా దారుణమైన విషయంగా చెప్పుకోవాలి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు యుడైస్ వెల్లడించింది. దేశంలో ప్రతి పాఠశాలకు ఏడుగురు టీచర్లు, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నట్లు పేర్కొంది. ఈ లెక్కన ఒక్కో పాఠశాలలో సగటున 168మంది విద్యార్థులు ఉన్నట్లు అర్థమవుతుంది. టీచర్ల స్థానంలో తెలంగాణ 10వ, ఏపీ 12వస్థానాన్ని పొందాయి.చండీగఢ్ రాష్ట్రంలో మాత్రం అత్యధికంగా ఒక్కో పాఠశాలలో సగటున 1222 మంది విద్యార్థులు ఉండటం గమనార్హం. దేశంలో 7993 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేకపోగా అక్కడ 20,817 మంది టీచర్లు పనిచేస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. లక్షకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. వాటిలో దాదాపు 34 లక్షల మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలుస్తోంది. బాలికల ఎన్రోల్మెంట్‌లో మాత్రం పెద్దగా వృద్ధి లేకపోవడం శోచనీయం. కాగా మహిళా టీచర్లసంఖ్య 54 ఉండటం వారికి ఈ వృత్తిపట్ల ఆసక్తిని తెలియజేస్తున్నది. ఇక పాఠశాలల్లో మౌలిక వసతుల్లో కొంత పురోభివృద్ధి కనిపించింది. కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలు పెరిగినా అవి ఏ మేరకు విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయి.అనేది మదింపు జరగాల్సి ఉంది. మొత్తం మీద డ్రాపౌట్ రేట్ తగ్గినట్లుగా నివేదిక తెలుపుతున్నది. విద్యుత్తు, మౌలిక వసతులు రక్షిత నీటి సరఫరా, బాలబాలికలకు టాయిలెట్స్ విషయంలో కొంత పురోభివృద్ధి కనపడటం ఆశావహంగాఉంది. యుడైస్ ప్లస్ గణాంకాలు ప్రైమరీ, మధ్యంతర, సెకండరీ పాఠశాలల వారీగా, రాష్ట్రాల వారీగా పాఠశాలల సంఖ్య, వాటిలో ఎన్రోల్మెంట్ ఏ విధంగా ఉందో వివరిస్తున్నాయి. దేశంలో 25 కోట్ల మంది విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు హాజరవుతున్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పడిపోయింది. 10,046 పాఠశాలలుమూతపడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గుతుండగా ప్రైవేటు పాఠశాలల సంఖ్య స్వల్పంగా పెరిగింది. తెలంగాణ రాష్ట్రంలో476 ప్రైవేట్ పాఠశాలలు పెరిగాయి. అదే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు 7, ఎయిడెడ్ పాఠశాలలు 38తగ్గడం గమనార్హం. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలలు మూసుకుపోతుంటే ప్రైవేట్ పాఠశాలలు దూసుకుపోతున్నాయి. 37 రాష్ట్రాలు,



కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 2022-23 నుండి 2024 25 వరకు అన్నిరకాల సమాచారం యుడైస్ ప్లస్ నివేదికలో లభ్యమవుతుంది.ఒక ప్రక్కన దేశంలో విద్యపట్ల అవగాహన పెరిగిందని ఉపాధ్యాయుల సంఖ్య కోటి దాటిందని, చదువుకునే విద్యార్థుల సంఖ్య 25 కోట్లకు దాటిందని విద్యపట్ల అవగాహన పెరిగి తల్లిదండ్రులు తమ పిల్లలనుబడిలో చేర్పిస్తున్నారని సంతోషించాలా లేక ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తూ నడుపుతున్న పాఠశాలల్లో విద్యార్థుల నమోదు క్రమంగా తగ్గుతూ కొంతమంది వ్యక్తుల, సంస్థల లాభాలకై నడిచే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని బాధపడాలా? చాలా కొద్దిమంది మాత్రమే సమాజ శ్రేయస్సుదృష్ట్యా లాభాలు లేకుండా సేవా ప్రాతిపదికన పాఠశాలలు నడిపే వాళ్లు ఉన్నారు. అసలు ప్రభుత్వ విద్యపై ప్రజలకు ఎందుకు నమ్మకం సన్నగిల్లుతున్నదో ప్రభుత్వాలు కానీ అధికారులు కానీ సమగ్ర సమీక్ష జరపడం లేదు. అందరూ మంచి అర్హతలతో,ఉన్నత చదువులతో, శిక్షణతో, ఎంపిక పరీక్ష లాంటి అనేక ఆటంకాలు దాటుకుని వచ్చిన వారే ప్రభుత్వ ఉపాధ్యాయులు. అదేవిధంగా ప్రభుత్వ బడులలో చదివేవారు పేదలు బడుగు బలహీన వర్గాల పిల్లలే. దేశంలో వారి సంఖ్యకు కొదవ లేదు. కానీ ఆశ్చర్యకరంగా ప్రభుత్వం నడిపే బడులలో విద్యార్థుల నమోదు తగ్గుతున్నది. పేద వర్గాల పిల్లలు కూడా ప్రైవేటు బడులలోనే చదువు నేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు. అది ఎంత ఆర్థిక భారమైనా వారి తల్లిదండ్రులు వెనకాడడం లేదు. కేంద్ర ప్రభుత్వం విద్యపై నిర్వహించిన కాంప్రహెన్సీవ్ మాడ్యులర్‌సర్వే 2025 (ఏప్రిల్-జూన్) ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ట్యూషన్ల కోసం దేశంలో సగటున చేస్తున్న వ్యయం 2400కు కోట్లకు పైగానే ఉండటం ఆశ్చర్యకరం. ఇది ప్రభుత్వ పాఠశాలల ఉనికికే ప్రమాదం. సరియైన సమయంలో సరియైన నిర్ణయం సరియైన చర్యలు తీసుకొనకపోతే వాటి మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. నిజానికి పల్లెటూర్లలో మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రభుత్వం బడులు నడుపుతుంది. కానీ ప్రజల్లో వాటిపట్ల ఆదరణ తగ్గింది. సమీప పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుతున్నారు. పర్యవసానంగా కొన్నిచోట్ల ప్రభుత్వ బడులు మూసివేయాల్సిన అగత్యం ఏర్పడింది.ఎన్నికలలో కొన్నిచోట్ల ఒకటి, రెండు ఓట్లకోసం పోలింగ్ బూతులు కేటాయించినట్లు (అది ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలబెట్టడం కోసం) ఒకరిద్దరు విద్యార్థుల కోసం ప్రభుత్వం బడి నడపడం సాధ్యం కాదు. అట్టి బడులను మూసివేస్తారు లేదా సమీపంలోని గ్రామాలలోని బడులలో విలీనం చేస్తారు.ఈరకంగా దేశంలో పదివేలకు పైగా ప్రభుత్వ బడులు మూతపడడం శోచనీయం.యుడైస్ ఆగస్టు 2025 ప్రకారం తెలంగాణలో రెండువేలకు పైగా ప్రభుత్వ బడులలో జీరో హాజరు నమోదువల్ల వాటిని మూసి వేయడం జరిగింది. ఇది దేశంలో రెండో స్థితిలో ఉంది. 78 శాతం బడులలో 100 కంటే తక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారు. 35పాఠశాలల్లో ఒకటి నుండి 30 మంది మాత్రమే పిల్లలు ఉండడం ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. "అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాన ప్రభుత్వ బడుల పరిస్థితి నానాటికీ తీసికట్టుగా ఉంది. ఉపాధ్యాయుల కొరత, తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు బోధన జరగకపోవడం, ఇంగ్లీష్ మీడియం ఎక్కువగా అందుబాటులో లేకపోవడం వంటి అంశాలు ప్రభుత్వ విద్యను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. •

# విజయవాడ వార్త

## యూరియా,డీఏపీ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### చీఫ్‌విప్ జీవీ,డీసీసీబీ చైర్మన్ 'మక్కెన'


వినుకొండ,సెప్టెంబర్21,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గం,పల్నాడు జిల్లాలో యూరియా,డీఏపీ పక్కదారి పట్టించే వారిపై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వీ ఆంజనేయులు ఆదేశించారు. ఆదివారం డీసీసీబీ ఛైర్మన్ మక్కెనతో కలసి ఈ మేరకు



జిల్లా,నియోజకవర్గ వ్యవసాయా ధికారులతో జీ.వీ సమీక్ష,సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పని చేస్తుందని ఎవరికీ ఎరువుల కొరత లేకుండా ప్రణాళికాబద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులంతరూ సమన్వయంతో పని చేసిన రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు ఎన్ని ఎకరాలు పంటవేస్తే అన్ని ఎకరాలకు యూరియా,డీఏపీ అందించాలన్నారు. ఎరువుల విషయంలో ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో వినుకొండ వ్యవసాయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ రవికుమార్,వినుకొండ ఏవో వరలక్ష్మి,బొల్లాపల్లి ఏవో అబ్బూరి అంకారావు,ఈపూరు ఏవో రామారావు,నూజెండ్ల ఏవో ఆంజనేయనాయక్ పాల్గొన్నారు.

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిపి దంపతులు

విజయవాడ క్రైం,సెప్టెంబరు 21,ప్రభాతవార్త: దసరా ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి పట్టు వస్త్రాలను సిపి రాజశేఖరబాబు దంపతులు సమర్పించారు. ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 22 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకొని పోలీసు వారి ఆడపడుచు అయిన అమ్మవారికి అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయం నేపథ్యంలో



సిపి రాజశేఖరబాబు సతీసమేతంగా ఆదివారం సాయంత్రం సమయంలో అమ్మవారికి చీరెను,సారెను సమర్పించారు. తొలుత కమీషనర్ దంపతులు ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణ లోని రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుతో అమ్మవారికి చీరె,సారెను తీసుకొని శ్రీ కనకదుర్గ గుడికి వెళ్ళగా,ఈఓ శీనానాయక్,ఆలయ వైదిక కమిటీ,నగర పోలీసు కమీషనర్ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి వరివెట్టంతో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నగర పోలీస్ కమీషనర్ సతీ సమేతంగా అమ్మవారికి పట్టువస్త్రాలను సమరి ్పంచారు. కార్యక్రమంలో డిసిపిలు కెజివి సరిత,తిరుమలేశ్వరరెడ్డి, ఉదయరాణి,ఏడిసిపిలు ,ఏసిపిలు,సిఐలు,ఎస్ఐలు,పోలీసు అధికారులు,వారి కుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు. నోట్ :

## ప్రజాసేవలో సురక్ష కమిటీ ముందంజ : సిపి రాజశేఖరబాబు

విజయవాడ క్రైం,సెప్టెంబరు 21,ప్రభాతవార్త: ప్రజాసేవలో సురక్షా కమిటీ,వేంకటేశ్వర భక్తి సమాజంలు తిరుమలలో లక్షలాది మందికి అన్నదానం కోసం 10 టన్నుల కూరగాయలను టిటిడి అన్నదాన కార్యక్రమానికి పంపడం అభినందనీయమని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ కమీషనర్ కార్యాలయం వద్ద నుండి తిరుమల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థాన



నిత్యాన్నదానంకు ఎన్టీఆర్ జిల్లా సురక్ష కమిటీ,వెంకటేశ్వర భక్త సమాజం వారి అధ్వర్యంలో 10 టన్నుల కూరగాయలను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలను నిర్వహించి కూరగాయల లారీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో లక్షలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, అనేక సంస్థలు అన్న దానం కోసం కూరగాయలను వితరణగా ఇస్తున్నారని,నేడు విజయవాడ నుండి వేంకటేశ్వర భక్తి సమాజం,సురక్ష కమిటీలు పది టన్నుల కూరగాయల టిటిడి అన్నదానానికి పంపిస్తున్నారన్నారు. సురక్ష కమిటీ అధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, గతంలో నగరంలో సుమారు 10వేల సిసి కెమేరాలను ఏర్పాటు చేయడానికి ఈ సురక్షా కమిటీలు కీలకంగా వ్యవహరించారన్నారు.మానవ సేవే మాధవ సేవ అనే విధానాన్ని అవలంభిస్తున్నారని, ప్రజా సేవలో ముందుంటున్న సురక్ష కమిటీని ఈ సందర్భంగా అభినందిస్తూ,అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అందుకే అన్నదానంకు అనేక మంది సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి కెజివి సరిత,సురక్షా కమిటీ కన్వీనర్ కుదరవల్లి నర్స య్య,బొప్పన మహీనాథ్,కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి,వెంకటేశ్వర భక్త సమాజం వారు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రుల వేడుకల సందర్భంగా ఆఫీసర్లు అందరూ దసరా విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఎన్టీ ఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా ఆదేశాల మేరకు నేడు,ఈ నెల 29న కూడ సదరు వేదికను రద్దు చేసామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. జోనల్ కార్యాలయాల్లో కూడ ఈ రెండు తేదీల్లో నిర్వహించమని ప్రజలు దీనిని గమనించాల్సిందిగా ఆయన కోరారు.

## ఎఐతో మోటోపాడ్ 60 నియో 5జి

విజయవాడ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ ఎఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, భారతదేశంలో తన ఎకోసిస్టమ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించేందుకు, సరికొత్త మోటో పాడ్ 60 నియో 5జి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వినోదం, సృజనాత్మకత, ఉత్పాదకతను సజావుగా మిళితం చేయడానికి రూపొందించబడిన ఈ టాబ్లెట్, 90హెచ్‌జడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన ఏకైక 11అంగుళాల 2.5కె డిస్‌ప్లేతో తన విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది.

## క్లయిమ్ సెటిల్మెంట్‌లో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ముందంజ

విజయవాడ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు పరిశ్రమలో అత్యధికంగా 99.60 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని చేరుకున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా దర్యాప్తు అవసరం లేని మరణ క్లయిమ్‌ను పరిష్కరించడానికి సగటు సమయం కేవలం 1.1 రోజులు మాత్రమేనని, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీ అమిష్ బ్యాంకర్ మాట్లాడుతూ, "క్లెయిమ్‌లు అనేవి మనం చేసిన వాగ్దానాలకు వాస్తవికతను కలుస్తాయన్నారు.

## నేటి నుంచి శ్రీమారుతీ దేవాలయంలో శరన్నవరాత్ర మహోత్సవాలు

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచికామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు సెప్టెంబర్ 22నుంచి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించబడతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.22 సోమవారం ఉదయం 8గంటలకు ఉత్సవ ప్రారంభ జ్యోతిప్రజ్వలన,కలశ స్థాపనకు శ్రీశృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీమఠం పీఠాధిపతులు శ్రీపరమహంస పరివ్రాజకాచార్యవర్యులు జగద్గురు శ్రీగంభీరానంద భారతీ స్వామివారి కరకమలములతో జరుగుతాయని తెలిపారు.జ్యోతిప్రజ్వలన ప్రముఖ పారిశ్రామికవేత్త,కళ్ళం గ్రూప్ సంస్థల అధ్యక్షులు కళ్ళం మోహనరెడ్డి దంపతులచే జరుగును.కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని నిరా ్వహకులు కోరుతున్నారు.



## అమరావతిలో 'జాబ్ మేళా' ద్వారా 450 కి పైగా ఉద్యోగాల భర్తీ

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏపీ సిఆర్డిఏ సౌజన్యంతో సెప్టెంబర్ 24, 2025న ఉదయం 10 గంటల నుంచి తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ కేంద్రంలో "జాబ్ మేళా" నిర్వహించనున్నారు. ఈ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అమరావతి పరిసర ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతోంది. ఈ జాబ్ మేళాలో మొక్సి ఐటీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, Paytm, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ , LMS కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటున్నాయి. ASP.NET డెవలపర్స్, హెల్ప్ డెస్క్ టెక్ సపోర్ట్, వెబ్ డిజైనర్స్, UX డెవలపర్స్, ఫార్మసిస్ట్స్, ఫార్మసీ



అసిస్టెంట్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ టెక్నీషియన్స్, జూనియర్ టెక్నీషియన్స్, ప్రొడక్షన్ క్వాలిటీ టెక్నీషియన్స్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోంది. B.Tech, MCA, డిగ్రీ, ఇంటర్, ఎస్ఎస్సి, ITI, డిప్లొమా, బీటెక్, ఏదైనా డిగ్రీ, పీజీ చదివిన ఫ్రెషర్స్, అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు రూ.10,000 నుంచి రూ. 40,000 వరకు వేతనం లభిస్తుంది. కొన్ని ఉద్యోగాలకు అదనంగా ఇన్సెంటివ్‌లు, ట్రాన్స్‌పోర్ట్, ఫుడ్ అకామిడేషన్ మరియు ఇతర అలవెన్సులు సైతం లభిస్తాయి. ఈ జాబ్ మేళా ద్వారా రాజధాని ప్రాంత యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి వివరాలకు గ్రామంలోని సిఆర్డిఏ ఫెసిలిటేటర్‌ను సంప్రదించవచ్చు లేదా శంకర్ 9848424207, శ్రీకర్ 9963425999 నెంబర్లలో కాల్ చేయవచ్చు. జాబ్ మేళాలో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు నైపుణ్యం పోర్టల్ https://naipunyam.ap.gov.in/లో నమోదు చేసుకొనవలెను.

## దసరా ఉత్సవాల సందర్భంగా 1490 సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ : కమీషనర్


విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త: దసరా ఉత్సవాల సందర్భంగా 1490 సిబ్బందితో 24 గంటలు మూడు షిఫ్ట్‌లలో పారిశుద్ధ్య నిర్వహణ,ప్రజల సౌకర్యార్థం ఆరు ప్రాంతాల్లో ఉచిత చెప్పుల స్టాండ్లు,సామాన్లు భద్రపర్చే ప్రదేశాలను ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఎటువంటి లోపం లేకుండా



నగరపాలక సంస్థ త్రాగునీరు,మరుగుదొడ్లు,ఉచిత చెప్పుల స్టాండ్ వంటి ఏర్పాట్లు చేస్తెందని,39 ప్రాంతాల్లో 60 లక్షల వాటర్ బాటిళ్ళను ఏర్పాటు చేయబోతున్నామని,19 ప్రాంతాల్లో 405 తాత్కాలిక మరుగు దొడ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరో వైపు పారిశుద్ధ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని,దేశ,విదేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు బందో బస్థ కోసం అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. విఎంసి మెయిన్ ఆఫీస్‌లో కమాండ్ కంట్రోల్‌లో నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు నివేదికలను సేకరిస్తూ,మౌలిక సదుపాయాలలో ఎటువంటి అవసరమైన వెంటనే కంట్రోల్ రూం ద్వారా అందేటట్లు 24 గంటలు మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది పనిచేస్తారని,అంతేకాకుండా మోడల్ గెస్ట్ హౌస్‌లో అన్ని శాఖల సమన్వయంతో అక్కడ కూడ సిబ్బంది మరోవైపు పనిచేయడానికి ఏర్పాటు చేసామని తెలిపారు.

## దసరా ఉత్సవాల్లో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేలా భక్తితో విధులు నిర్వహించాలి : సిపి

విజయవాడ క్రైం,సెప్టెంబరు 21,ప్రభాతవార్త: దసరా ఉత్సవాల్లో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేలా భక్తితో విధులు నిర్వహించాలని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. నేటి నుండి వచ్చే నెల 2 వరకు ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా ఉత్సవాల వేడుకలకు నగరం నలుమూలల నుండే కాకుండా తెలంగాణ,కర్నాటక ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారనిఈ నేపథ్యంలో భక్తులు,యాత్రికుల భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేయలనే సంకల్పంతో వివిధ జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బంది అధికారులకు ఆదివారం గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నిర్వహించిన సమావేశంలో 4500 మంది అధికారులు,సిబ్బందితో ప్రణాళికాబద్ధంగా పటిష్టమైన పోలీసు బందోబస్థును ఏర్పాటు చేశామన్నారు. ఆయన దసరా



బందోబస్థు విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు,సలహాలను అందించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 11 రోజుల పాటు జరిగే దసరా వేడుకలు ప్రత్యేక విశిష్టత,ప్రాధాన్యతలు ఉన్నాయని, దసరా ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు నగరానికి విచ్చేసే అవకాశం ఉందన్నారు. రొటీన్ బందోబస్థులా కాకుండా కొంత మనసు పెట్టి భక్తిశ్రద్దలతో బందోబస్థు విధులు నిర్వహిస్తే భక్తుల మన్ననలతో పాటు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని తెలియచేశారు. యూనిఫాంలో విధులు నిర్వహించే సమయంలో ఇతరులు మనల్ని గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని బందోబస్థు నిర్వహించే సందర్భంగా పాటించాల్సిన మార్గదర్శకాలు,విధి నిర్వహణలో వ్యవహరించే తీరును ప్రతి ఒక్క పోలీసు అధికారి,సిబ్బంది తెలుసుకోవాలన్నారు. మూడు షిఫ్టులలో బందోబస్థు విధులు నిర్వహించే ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాబట్టి మరింత సమర్థవంతంగా బందోబస్థు విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది,ఇతర శాఖల సిబ్బందితో కాని,విఐపిలతో కాని వివాదాలకు తావు లేకుండా సమన్వయం చేసుకోవాలనిఇటువంటి బందోబస్థుల్లో సమన్వయంతో వ్యవహరిస్తే సజావుగా సాగుతుందన్నారు. దర్శనానికి విచ్చేసే సాధారణ భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కూడ వారితో మర్యాదగా వ్యవహరిస్తూ సక్రమంగా అమ్మవారి దర్శనం అయ్యేలా చూడాలని అదే సమయంలో క్యూ లైన్లలో ఏ విధమైన సంఘటనలకు ఆస్కారం లేకుండా క్యూలైన్‌లో భక్తులు సక్రమంగా కదిలేలా కృషి చేయాలన్నారు. బందోబస్థు సందర్భంగా నిర్దేశించిన ప్రదేశంలో విధులు నిర్వహించడంతో పాటు రిలీవర్ వచ్చే వరకు పాయింట్ వదలి వెళ్ళకూడదని పేర్కొన్నారు. బందోబస్థులో ప్రధాన పాత్ర వహించే సెక్టార్ ఇన్‌ఛార్జిలు అప్పటికప్పుడు జరిగే సంఘటనలను అంచనా వేసి చురుగ్గా వ్యవహరించాలన్నారు. అదే విధంగా కమాండ్ కంట్రోల్ నుండి సిసి కెమేరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కావున అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని తెలియచేశారు.అంతేకాక ఈ సారి అన్ని శాఖలను సమన్వయం చేసుకొని కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని,అక్కడ అన్ని శాఖలను సంబంధించిన అధికారులు ఉంటారని,ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే కమాండ్ కంట్రోల్‌కు తెలియచేస్తే వెంటనే సంబంధిత అధికారులు ఆయా సెక్టార్ల అధికారులకు సమాచారాన్ని ఇచ్చి తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్యూలైన్లలో,హోల్డింగ్ ఏరియాలో భక్తులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని గుర్తిస్తే వెంటనే కమాండ్ కంట్రోల్‌కు తెలియచేస్తే చర్యటు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా దాదాపు 10 వేల మంది విధులు నిర్వహించడం జరుగుతోందన్నారు. డిసిపిలు కెజివి సరిత,తిరుమలేశ్వరరెడ్డి,ఉదయరాణి,ఎస్‌విడి ప్రసాద్,సాయిప్రసాద్,ఆనందరెడ్డి,ఉదయభాస్కర్,ఏడిసిపిలు రామకృష్ణ,కె.కోటేశ్వరరావు,అడిషనల్ ఎస్‌పిలు,ఏసిపిలు,సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా జైళ్ల శాఖ, రవాణా శాఖ అధికారులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 21:** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను ఆదివారం జిల్లా జైళ్ల శాఖ, రవాణా శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు ఉప రవాణా కమిషనర్(దీగిది) సీతా రామిరెడ్డి, గుంటూరు ప్రాంతీయ రవాణా అధికారి శ్రీహరి ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి, మొక్కలను అందజేశారు. పోలీస్ మరియు





రవాణా శాఖ అధికారులు సమన్వయం కలిగి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని రవాణా శాఖ అధికారులకు ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. గుంటూరు జిల్లా జైలు సూపరింటెండెంట్ కాంత రాజు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసి, శాలువాతో సత్కరించి మొక్కను అందించారు. పోలీస్ మరియు జైళ్ళ శాఖ సమన్వయంతో పనిచేద్దామని ఎస్పీ తెలిపారు.

## బీచ్ ఫెస్టివల్‌కు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చేలా ప్రచార ప్రణాళికలు తయారు చేయాలి

బాపట్ల,సెప్టెంబర్21,ప్రభాతవార్త: బీచ్ ఫెస్టివల్ కు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చే విధంగా ప్రచార ప్రణాళికల తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్ పర్యాటకశాఖ అధికారులకు అదేశాలు అందించారు. స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణా సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు సూర్యలంకలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి సామాజిక మాధ్యమాలలో, ఇతర ప్రచార విధానాల గురించి పర్యాటకశాఖ అధికారులను ఆరా తీశారు. బాపట్ల జిల్లాలోని కాజు ప్రాసెసింగ్, ఆక్వా ప్రాక్సింగ్, చీరాల చేనేత వస్త్రా తయారీ గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా, వారిని ఆకర్షితులు చేసే విధంగా సామాజిక మాధ్యమాలైనటువంటి ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్ ల ద్వారా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. సూర్యలంక బీచ్ అందాలను, బీచ్ ఫెస్టివల్ లో నిర్వహించే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిసే విధంగా వీడియోల చిత్రీకరణలో స్పష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో నిడివి ఒక నిమిషం కంటే తక్కువ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో అప్లోడ్ చేసే వీడియోలను అందరూ సులువుగా చూసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి



విజయవాడ,విశాఖపట్నం,తిరుపతి, హైదరాబాద్ వంటి పట్టణాలలో, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పట్టణంలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లో, బస్సులపై, ఆటోల పై, రైళ్లపై బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచార స్టిక్కర్లను అతికించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కరపత్రాలను ముద్రించాలన్నారు. స్థానిక మీడియా ద్వారా, సినిమా థియేటర్లలో, రేడియో మిర్చి ల ద్వారా సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచారం చేయాలన్నారు. ప్రచారాలన్నీ ప్రజలను ఆకట్టుకుని బీచ్ ఫెస్టివల్ కు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పర్యాటకశాఖ అధికారులకు తెలిపారు.

బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సూర్యలంకలో ఏర్పాట్లపై టూరిజం శాఖ సాంకేతిక అధికారులను ఆరా తీశారు. డయాస్ ఏర్పాట్లు, ప్రముఖుల కొరకు సీట్ల ఏర్పాటు, కార్యక్రమాల వీక్షణకు వచ్చే వారి కొరకు సీట్ల అమరిక, స్టాల్స్ ఏర్పాట్లు, హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి మరియు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు వేరువేరుగా గ్రీన్ రూమ్, మీడియా పాయింట్లకు రూమ్ ఏర్పాట్లు పై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రముఖులకు, అధికారులకు, మీడియా వారికి వేరువేరుగా పాసులు అందజేయాలన్నారు. హరిత రిసార్ట్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హరిత రిసార్ట్ మేనేజర్ కు పలు సూచనలు చేశారు. హరిత రిసార్ట్ లో ఉన్నటువంటి రూములను బీచ్ ఫెస్టివల్స్ ముగిసే వరకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ సీఎం సి ఓ పద్మారాణి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎస్.ఈ ఈశ్వరయ్య,డిఈలు, ఏఈలు, ఏపీ టూరిజం అథారిటీ బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని సినీ ప్రస్థానం ఒక అద్భుతం

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : అక్కినేని నాగేశ్వరరావు సినీ ప్రస్థానం ఒక అద్భుతమని,సినీ పరిశ్రమకు ఆయనో లెజెండ్ అని 7దశాబ్దాల పాటు వెండితెరపై తెలుగువారిని అలరించి వారి అభిమానం పొందారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో సంస్థ సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు నటించిన వివిధ సినిమాల్లో ఆయన




నటన అనన్య సామాన్యమన్నారు.భారతీయ సినీరంగంలో అక్కినేని అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద మ్మవిభూషణ్ అందజేసిందన్నారు.పద్మవిభూషణ్ అందుకున్న తొలి తెలుగు నటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ అక్కినేని నటించిన మిస్సమ్మ,తెనాలి రామకృష్ణ,మాయబజార్,లైలామజ్నూ, తదితర చిత్రాల్లో అద్భుతంగా నటించి తన హావాభావాలతో ప్రేక్షకులను మెప్పించారన్నారు.72సంవత్సరాల తెలుగు సినీ జగతిలో ప్రయాణించి తన నటనతో ప్రేక్షకుల మనసులు దోచుకున్నారన్నారు. రంగస్థల నటుడు కావూరి సత్యన్నారాయణ,ఘనశ్యామాచార్యులు

# సీఎం చంద్రబాబు నాకు దేవుడు: ఎమ్మెల్యే 'జూలకంటి'





మాచర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాచర్ల నియోజకవర్గ ప్రజలకు, తనకు దేవుడని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు శనివారం మాచర్ల పర్యటనలో నియోజకవర్గానికి కుప్పంతో సమానంగా నిధులు కేటాయించి... వరాల జల్లులు కురిపించారని జూలకంటి వెల్లడించారు. కూటమి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం ఎన్నడూ చూడని అభివృద్ధిని చూస్తోందని, ప్రజలు గతంలో ఎప్పుడూ అందుకోని సంక్షేమాన్ని అందుకుంటున్నామని వివరించారు.

**రూ.వేల కోట్లతో వరాల జల్లులు:**

మాచర్ల నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు కేటాయించి, సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికిరూ. 340.26 కోట్లు కేటాయించడం, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ తాగునీటికి నిధులు రూ.900 కోట్లు, అమృత్ స్కీం ద్వారా మాచర్ల పట్టణ తాగునీటి అవసరాలకు నిధులు రూ.140 కోట్లు కేటాయింపులు జరపడంపై ఎంతో ఆనందం ఉందని హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పునరుద్ఘాటించారు. అంతేకాకుండా అడగ్గానే తడవుగా మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు రూ.50 కోట్లు కేటాయించడం అలాగే నియోజకవర్గానికి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం చూస్తుంటే చంద్రబాబుకు ఈ ప్రాంత అభివృద్ధికి ఏ స్థాయిలో నిబద్ధతతో కట్టుబడి ఉన్నారో అర్థమవుతుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏపీ సీఎం నారా చంద్రబాబుకు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు ప్రజలతోపాటు తాను సదా రుణపడి ఉంటానని జూలకంటి ధన్యవాదాలు తెలిపారు.

## ఆదాయం అధికం.. కక్షిదారుల వసతులు మాత్రం నామమాత్రం!

గురజాల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గుర్తింపు ఉంది. ప్రభుత్వానికి ఆదాయ మార్గం, కార్యాలయాలకు, సంబంధిత వ్యక్తులకు ఆదాయ మార్గం సమకూర్చుతుంది అనేది విదితమే. జిల్లా కేంద్రాల్లో రిజిస్ట్రార్ కార్యాలయాలు సేవలు అందిస్తున్నాయి. పల్నాడు ప్రాంతం గురజాలలో బ్రిటీష్ కాలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పడింది. కాల క్రమంలో రాజకీయ పోకడలకు ప్రభుత్వ స్వస్తి పలికింది. గురజాల కేంద్రంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పేరు పొందింది. నాడు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం ప్రభుత్వ బిల్డింగ్‌లో ఉండగా ఆర్డీవో కార్యాలయం నిర్మాణం నిమిత్తం కారంపూడి రోడ్డులో ప్రైవేటు బిల్డింగ్‌లోకి మారింది. ఆయన




వైఎస్ఆర్ ప్రభుత్వ కాలంలో కారంపూడి రోడ్డు నుంచి పల్లెగుంత రోడ్డులో అద్దె లీజు పేరుతో 2024 ఫిబ్రవరిలో కార్యాలయం చిరునామా మారింది. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. దీంతో పరిపాలన సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో భాగంగా స్థానిక మూడు రోడ్ల కూడలి బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద గల గ్రామ సచివాలయంలోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మార్చి 2025లో మారింది. సంబంధిత బిల్డింగ్‌లో కిందభాగం కార్యాలయ పనులకు, పైభాగం రికార్డు రూముగా కొనసాగుతున్నాయి. అయితే బిల్డింగ్ కక్షిదారులకు అసౌకర్యంగా మారిందని తెలుస్తోంది. ముందు భాగం ఖాళీ స్థలం కావడం ఎలాంటి షెడ్డు లేకపోవడంతో ఎండకు, వర్షానికి ఇబ్బంది పడుతున్నారు. ఇరుకు గది కావడంతో కక్షిదారులు బయట వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైగా ఒకటికి, రెండికి కక్షిదారులు అల్లాడుతున్నారు. ఇంకోవైపు నాలుగు రోడ్ల కూడలితోపాటు రహదారుల ఆక్రమణలతో నిండిపోయింది. కార్యాలయానికి వచ్చే కక్షిదారుల ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ లేక రోడ్లపై ఉంచుతున్నారు. మొత్తంగా కార్యాలయం అందుబాటులోకి వచ్చినా వసతుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. అధిక ఆదాయం లభిస్తున్నా కక్షిదారుల వసతులను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా వసతులపై దృష్టి సారించాలని కక్షిదారులు కోరుతున్నారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పల్లపు ప్రశాంతి కొనసాగుతున్నారు.

## పరకామణి సొమ్ము రూ.100 కోట్లు పాయసంలా దిగమింగిన జగన్ అండ్‌కో ముమ్మాటికీ శిక్షార్హులే : 'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట,సెప్టెంబరు21,ప్రభాతవార్త: కొండె వైసీపీ దోపిడీకి ఆనర్హం అని మరోసారి జగన్ అండ్‌కో నిరూపించారని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా పాలనలో వివిధ మార్గాలలో ప్రజలను పీల్చిపిప్పిచేసి, ప్రకృతి వనరులను చెరబట్టి అందినకాడికి రాష్ట్రాన్ని సర్వం దోచేసిన వైసీపీ నాయకుల ధనదాహం చల్లారలేదని ప్రత్తిపాటి తెలిపారు. చివరకు భక్తులు తమ మొక్కులు తీర్చుకునే క్రమంలో కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరునికి అత్యంత భక్తి శ్రద్దలతో సమర్పించిన కానుకలను కూడా దిగమింగానికి జగన్ అండ్‌కో వెనకాడకపోవడం శోచనీయమని అన్నారు. పరకామణి సొమ్మును దారిమళ్లించి, రియల్ ఎస్టేట్, ఇతర విభాగాలలో పెట్టుబడులు పెట్టి కుబేరులు అవుదామన్న వారి నీచ ఆలోచనలకు సాక్షాత్ ఆ వేంకటేశ్వరస్వామే ముగింపు పలికారని ప్రత్తిపాటి వివరించారు. భక్తుల సొమ్ము దిగమింగిన పాపాత్ముల భరతం పట్టటానికి స్వామి తాను చేయాల్సింది చేశాడని అన్నారు. ఇక మిగిలిన కార్యాన్ని దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు పూర్తిచేయాల్సి ఉందని అన్నారు. పరకామణి సొమ్ము కాజేసిన వారు, వారి వెనకుండి కథ నడిపించినవారు, వారికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరూ ముమ్మాటికి శిక్షార్హులేనని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో ఏడుకొండలు లేవు, వెంకన్నస్వామికి రెండు కొండలే అన్నవారికి కాలమే సమాధానం చెప్పిందని అన్నారు. అదేవిధంగా అధికార మైకంతో విర్రవీగి, ప్రజలను హింసించి, రాష్ట్రంలోని ప్రకృతి వనరులను చెరపట్టి దోచుకున్నది చాలక, చివరకు పరకామణి సొమ్మును పాయసంలా దిగమింగిన వారికి అంతకు పదింతలు శిక్షపడాలని ప్రత్తిపాటి అన్నారు. ప్రకృతి వనరుల దోపిడీతో వైసీపీ ధనదాహం తీరలేదని, చివరకు భక్తుల ముడుపులు, మూటలు కట్టి దస్త్రలకి జగన్ అండ్‌కో దిగజారారని ప్రత్తిపాటి అన్నారు. తిరుమల వెంకన్నసొమ్ము పెట్టుకున్నవారికి పుట్టగతులు ఉండవనేదే జగనెరిగిన సత్యమని అన్నారు. జగన్ ఎప్పటికీ గ్రహించలేని పచ్చినిజం, భక్తుల సొమ్ము టీటీడీ సొమ్ము దిగమింగినవారు, ఇప్పటికీ తమను మించిన నీతిమంతులు లేరన్నట్లు మాట్లాడుతూ, తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ టీటీడీపై దుష్ప్రచారం చేసే లక్ష్యం, పాలకవర్గాన్ని, ప్రభుత్వాన్ని బదనాం చేయడమే ధ్యేయంగా వ్యవహరించడం సిగ్గుచేటని ప్రత్తిపాటి తెలిపారు. పరకామణి దొంగలను, వారికి కొమ్ముకాసి కోట్లు కాజేసిన తెరవెనుక నాయకుల కథ సిబిఐ విచారణతో ముగిస్తుందని ప్రత్తిపాటి వివరించారు.

## అయ్యప్పలకు భిక్ష వడ్డించిన ఎమ్మెల్సీ రాజశేఖర్

నాదెండ్ల,సెప్టెంబరు21,ప్రభాతవార్త: గణపవరం గ్రామ పరిధిలో కాపురం దొంతనయం వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం నందు అయ్యప్పమాల ధరించిన సుమారు 600మంది భక్తులకు ప్రతి నిత్యం దాతల సహకారంతో సాయంత్రం భిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాగా



శనివారం రాత్రి గురుస్వాములు మాదినేని చంద్రమోళి, వడ్లమూడి నాగేశ్వరరావు, కొల్లూరి గోపాలకృష్ణల సహకారంతో అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు గైకొన్నారు. నాయుడు రమేష్, వలేటి హిమవంతరావు, మండలనేని వెంకటేశ్వర్లు, తులం పూర్ణచంద్రరావు, చక్రవరం శివన్నారాయణ రాజు, సిద్దు హనుమంతరావు, చావలమడుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఖాసింబీకు ఘననివాళి



చిలకలూరిపేట, సెప్టెంబర్21,(ప్రభాతవార్త: పట్టణంలోని మద్దినగర్‌కు చెందిన షేక్ ఖాసింబీ ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మద్దినగర్‌లోని వారి నివాసానికి వెళ్లి ఖాసింబీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి మనుమడు షేక్ రఫీ, కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. షేక్ కరిముల్లా, షేక్ మహబుల్లా తదితరులు నివాళులు అర్పించారు.

## చిరుమామిళ్లలో స్వచ్ఛభారత్



నాదెండ్ల,సెప్టెంబర్21,ప్రభాతవార్త: బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనలతో, భారత ప్రధాని నరేంద్రమోడీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్వాడ్ పక్షోత్సవ కార్యక్రమాలను బిజెపి నాయకులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేశారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవా పక్వాడ్ ఇన్‌ఛార్జ్, అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, బిజెపి నాయకులు ఆలా శివకోటిరెడ్డి, నాతాని రామకృష్ణయ్య, నాగండ్ల వీరయ్య, డి వెంకటశ్రీనివాస కుమార్, పోతుల్ బ్రహ్మానందం, నల్లబోతు రంగారావు, మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు హర్షవర్ధన్‌రెడ్డి, నూతక్కి రాయలు, నూతక్కి అబ్రహం, పీటర్‌పాల్, డానియేల్ పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'మీ కోసం' కాల్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ కృతికాశుక్లా



నరసరావుపేట, సెప్టెంబరు21 ప్రభాతవార్త : మీ కోసం కాల్ సెంటర్ 1100సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదివారం జిల్లా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోతే తమ ఫిర్యాదులకు సంబంధించి సమాచారం తెలుసుకోవటానికి 1100 నెంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క ఆర్జీలు నమోదు చేసుకునేందుకు మీ కోసం డాట్ ఏపి డాట్ జిఓవి డాట్ ఇన్ వెబ్ సైట్‌ను వినియోగించుకోవలన్నారు. అర్జీ ఇచ్చే సమయంలో కరెక్ట్‌గా దానిని పూరించాలని సూచించారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును వెంట తీసుకుని రావాలని కలెక్టర్ కృతికా శుక్లా కోరారు.

## సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'



నరసరావుపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాచర్ల పర్యటనలో కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తమ నియోజకవర్గంలో ఒక్క రోజు కూడా సెలవు లేకుండా విజయవంతంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సిఎం చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## లింగంగుంట్ల భూముల సమస్యపై సిఎంకు వినతి



నరసరావుపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : మండలంలోని లింగంగుంట్ల గ్రామ పరిధిలో ఉన్న పుష్పగిరిపీఠం భూములకు సంబంధించి నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి రైతులు తీసుకెళ్ళారు. గ్రామ నాయకులు గంగుల పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించారు. దశాబ్దాలుగా భూముల సమస్యలతో గ్రామస్తులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రభుత్వం తరపున తగిన సహకారం అందించాలని కోరారు. దీనిపై సిఎం నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని పార్టీ నాయకులు గంగుల పెద్దిరెడ్డి తెలియజేశారు.

## బాల్ బ్యాడ్మింటన్ లో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థినికి స్వర్ణం

నరసరావుపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థిని బి.శరణ్యకు బంగారు పతకం లభించింది. వివరాలను ఆదివారం కళాశాలలో జరిగిన విద్యార్థిని అభినందన కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు తెలియజేశారు. 10వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో తమ విద్యార్థిని శరణ్య పాల్గొన్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా టీమ్ ప్రథమస్థానంలో నిలిచేందుకు శరణ్యం అద్భుతమైన ప్రతిభ కారణమన్నారు. శరణ్యను అభినందించిన వారిలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ సుధీర్, పి.డి. వై.మధుసూదనరావులు ఉన్నారు.



## పల్నాడులో సిఎం పర్యటన విజయవంతం : నాగోతు శౌరయ్య



నకరికల్లు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : పల్నాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషమన్నారు. స్వచ్ఛఆంధ్ర సేవలో ఐదు కోట్ల మంది భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన స్ఫూర్తికి ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

## డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి 'కొమ్మాలపాటి' అభినందన




నకరికల్లు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : రాష్ట్రంలో డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిఎస్సీని పూర్తి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులను భావిభారత పౌరులుగా తయారు చేసే వృత్తిలోకి ప్రవేశించే ఉపాధ్యాయులు ఆదర్శంగా విధులు నిర్వహించాలని కొమ్మాలపాటి శ్రీధర్ సూచించారు. నిరుద్యోగ యువత నిరుత్సాహం పడవద్దని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహించడం జరుగుతుందని కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

## అచ్చంపేటలో వైద్య రాహిత్యం కారణంగా బంధువుల ధర్నా - ప్రభుత్వ చర్యల అవసరం

పెదకూరపాడు, (అచ్చంపేట) సెప్టెంబరు 21 ప్రభాతవార్త : పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఫిట్స్ రావడంతో షేక్ నాగులు (45) అనే వ్యక్తిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళిన బంధువులు, కానీ ప్రథమ చికిత్సలో ఆలస్యం కారణంగా ఆయన మృతిచెందారు. ఆసుపత్రి ముందు మృతదేహంతో బంధువులు, స్థానికులు ధర్నాకు దిగారు. మృతుడుకు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు. బంధువల ఆరోపణ ప్రకారం, వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రాణం పోయిందని వారు తెలిపారు. గతంలో కూడా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీలు, ప్రమాద బాధితులు సమయానికి వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయని వారు గుర్తు చేశారు. ఈ ఘటనపై బంధువులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కఠినంగా వైద్య సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని కోరుతున్నారు.

## అమరావతిలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం

అమరావతి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : సమదృష్టి క్షమాతా వికాస్ ఏవం అనుసంధానమండలి రాష్ట్ర సర్వసభ్య సమావేశం అమరావతి శ్రీ సరస్వతీ శిశు విద్యామందిర్ నందు జరిగింది.




జాతీయస్థాయిలో దివ్యాంగజనుల అభివృద్ధి, సాధికారత కోసం సక్షం ఎన్నో ఏళ్ళుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంది. అమరావతిలో జరిగినటువంటి సమావేశం నందు జాతీయ సహకార్యదర్శి సురేష్‌పాటిల్, దక్షిణ భారత సంఘటన కార్యదర్శి కె.కృష్ణమోహన్, అమరావతి కండ కార్యవాహగాజుల నరేంద్ర, ఖండ సంపర్క ప్రముఖ్ పులిపాటి వెంకట పవన్‌కుమార్, శిశువిద్యామందిర్ ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు, వాక వెంకటేశ్వర్లు, టి.రామకృష్ణ, పలువురు పెద్దలు, సంస్థ నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది : ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'



రొంపిచర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం ఆటో డ్రైవర్లతో పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సేవా పథకంతో ఆర్థికంగా ఊతమిచ్చిందన్నారు. సేవా పథకం గురించి పూర్తి వివరాలను తెలియజేశారు. ఆటో, ట్యాక్సీ, మ్యాక్సిక్యాబ్ డ్రైవర్ల ఆర్థిక భద్రత కోసం వాహనమిత్ర పథకాన్ని పేరు మార్చి సేవా పథకంతో పునరుద్ధరించడం జరిగిందన్నారు. అక్టోబర్ 1 నుండి రూ.15 వేలు విడుదల చేస్తామన్నారు. సమస్యలను అర్థం చేసుకొని ఇంధన ధరల తగ్గింపు, రోడ్ల మరమ్మత్తులు, వాహన భీమా సబ్సిడీలు వంటి వాటితో ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. నియోజకవర్గంలో వందల మంది ఆటో డ్రైవర్లు వాహనమిత్ర పథకంతో లబ్దిపొందుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## ఉమ్మడివరంలో ఉచిత వైద్య శిబిరం




వినుకొండ, సెప్టెంబర్21, ప్రభాతవార్త: పట్టణంలోని విజయ నర్సింగ్‌హోమ్ ఆధ్వర్యంలో మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఏరా ్పటు చేశారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన సుమారు 200 మంది ప్రజలు వైద్యశిబిరంలో పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన వారికి డాక్టర్ సత్య కిరణ్ విక్రమ్ ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరగంధం ఆనంద్,గ్రామ పెద్దలు వీరగంధం రత్తయ్య,గరిమిడి తిరుపతిరావు,మక్కెన శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన విజయ నర్సింగ్‌హోమ్ ఆసుపత్రి యాజమాన్యాన్ని డాక్టర్ సత్య కిరణ్ విక్రమ్‌ను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అపరకర్మల సత్రంలో సామూహిక పితృతర్పణాలు

వినుకొండ,సెప్టెంబర్21,ప్రభాతవార్త: వినుకొండ పట్టణ పురోహితులు, పురోహిత సామ్రాట్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో స్థానిక గుంటి ఆంజనేయస్వామి దేవస్థానం పక్కన గల అపరకమ్మల సత్రం నందు మహాలయ అమావాస్య పితృతర్పణాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పట్టణానికి చెందిన పురప్రముఖులెందరో ఈ కార్యక్రమంలో పాల్గొని పితృతర్పణాలు చేశారు.



## బెల్లంకొండ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



సత్తెనపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : బెల్లంకొండ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు బెల్లంకొండ నరసింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు బెల్లంకొండ వీరయ్య - హనుమాయమ్మల జ్ఞాపకార్థం మహాళయ అమావాస్య సందర్భంగా 25 మంది పేదలకు భోజన ప్యాకెట్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ నాయకులు కొప్పురావూరి వెంకట సుబ్బారావు, వనమా నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో స్వచ్ఛ రథం ప్రారంభం

సత్తెనపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : పట్టణంలో ఆదివారం స్వచ్ఛరథం ప్రారంభమైంది. ఎంపిడివో శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్యాన్ని పంచాయితీలలో మెరుగుపరిచేందుకు స్వచ్ఛ రథాన్ని




ప్రారంభించడం జరిగిందన్నారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులను తిరిగి ఉపయోగించే విధంగా కొనుగోలు చేసేందుకు మండలంలో ఎంపికైన గ్రామాలలో అందిస్తామన్నారు. నందిగామ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, టిడిపి మండల అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, నాయకులు ఆళ్ళ సాంబయ్య, తాతినేని సాంబశివరావు, డిప్యూటీ ఎంపిడివో షేక్ రెహమాన్, ట్రైనర్ బొల్లయ్య, పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తకు ఆర్థికసాయం

నకరికల్లు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలోని వెంగళరెడ్డి కాలనీకి చెందిన టిడిపి కార్యకర్తకు నాయకులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి షేక్.మహ్మద్ రఫీ వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలను నాగూల్‌మీరాకు అందజేశారు. స్థానిక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నవారు త్వరగా కోలుకోవాలని మహ్మద్ రఫీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీలర్ మస్తాన్‌వలి, పఠాన్ ఖాజా, జానీ తదితరులు పాల్గొన్నారు.

## 'గార్డ్స్' ఆధ్వర్యంలో 'గురజాడ' జయంతి

చిలకలూరిపేటటౌన్,సెప్టెంబర్21,ప్రభాతవార్త: సంఘసంస్కరణ దృక్పథంతో రచనలు చేసిన గొప్పకవి గురజాడ అప్పారావు అని ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గురజాడ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.



గురజాడ మూఢవిశ్వాసాలపై, బాల్య వివాహలపై తన కలాన్ని ఎక్కుపెట్టిన కవి దిగ్గజం అని అన్నారు. బాలల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ ముత్యాల సరసాలు అనే కొత్త ఛందస్సును ప్రవేశపెట్టి దేశభక్తిని ప్రభోదించిన కవి గురజాడ అని తెలిపారు. తెలుగులో వచ్చిన తొలి కథానిక దిద్దుబాటును, కన్యాశుల్కం నాటకాన్ని అందించింది అని గురజాడ అప్పారావు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ చలపతిరావు రచించిన మానవుడే మహనీయుడు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.తొలుత గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ అధ్యక్షులు ధూళిపాళ్ల వెంకట్రావు,గార్డ్స్ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, సలహదారులు మాజీ ఎజిపి దాసరి చిట్టిబాబు, శాఖా గ్రంథాలయ ఇన్‌చార్జి డి వీర్రాజు, గోవిందు, సరోజని, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పార్లమెంటు.. పిల్లలచే ప్రమాణ స్వీకారం

పెదకూరపాడు, (కోసూరు) సెప్టెంబరు 21 ప్రభాతవార్త : మండలంలోని క్రోసూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో ప్రగతి బాల పార్లమెంటు పిల్లలచే ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ఎంపిపి కోటయ్య పాల్గొన్నారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ చందమామ చేతుల మీదుగా బాలలపార్లమెంటు పిల్లలకి ఐడి కార్డులు ప్రధాన చేశారు. విశిష్ఠ అతిథులుగా వైద్య విస్తరాధికారి శిఖ సాంశాన్ మండల సర్వేయర్ శ్రీధర్ అంగన్‌వాడీ టీచర్ రాణి గుడ్‌షెఫర్డ్ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో సిస్టర్ స్మిత మహిళా పోలీస్ పాల్గొన్నారు. ప్రగతి పార్లమెంటులో 14 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రిగా ఆవుల బోయాస్, స్పీకర్గా ఆవల ఎస్తేరు, విద్యాశాఖా మంత్రిగా శృతి, ఆర్థికశాఖ మంత్రిగా రేణుక, సోషల్ సర్వీస్ మినిస్టర్గా జంపయ్య, క్రీడాశాఖ మంత్రిగా అశోక్, హెల్త్ మినిస్టర్‌గా శ్రావణి, బాలల సంరక్షణ అధికాంరి జోసెఫ్, పర్యావరణశాఖ మంత్రి మాధవి, సాంస్కృతికశాఖ ఇమ్మానియేల్, విదేశాంగ శాఖా మంత్రి జాన్‌వెస్లీ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్‌షెఫర్డ్ సిబ్బంది లక్ష్మణ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడేపల్లి,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం టిడిపి నాయకులు బాధితుల ఇంటికివెళ్లి అందజేశారు.మంగళగిరి పెద్దవడ్లపూడి గ్రామంలో



కఠారి బాలసా ్వమి కి రూ.50,978లు, యేళ్ళ రమాదేవి రూ.62,038లు మొత్తం 1,13,016ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ చేతుల మీదుగా అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య,మాదల రమేష్‌బాబు,కొడవలి ఆనంద్,కఠారి సాంబయ్య,జాలాది సందీప్,సారంగపాణి,పత్రా శ్రీనివాసరావు,పందిపాటి ప్రసాద్,నూతక్కి రాజశేఖర్,గుడిమెట్ల మరియదాస్,అరుణ్ దత్ తదితరులు పాల్గొన్నారు.

## 'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

### -మంగళగిరి, తాడేపల్లి నగరపాలక కమిషనర్ అలీమ్ బాషా



మంగళగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాషా తెలిపారు. ప్రస్తుత వాతావరణ మార్పుల దృష్ట్యా నగరం లో అంటు వ్యాదులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని,ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. నగర పరిధి లో ఏ ప్రాంతంలో అయినా ఆరోగ్య సంబంధిత సమస్యలు, అంటు వ్యాధులు, అతిసార, డెంగ్యూ, మలేరియా వంటి ఏ సమస్య ఉన్నా, అనుమానాలు ఉన్నా తక్షణం కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన మంచినీటిని మాత్రమే త్రాగాలని. ఏవైనా అనారోగ్య లక్షణాలను గుర్తించిన వెంటనే సమీప అర్బన్ హెల్త్ సెంటర్లో కి వెళ్లి తక్షణమే చికిత్స తీసుకోవాలని అన్నారు. వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, సురక్షి తం లేనివిధంగా విక్రయిస్తున్న ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోరాదని తెలిపారు. వ్యాధులు పట్ల ముఖ్యంగా అంటువ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

## శ్రీ కాశీఅన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

మంగళగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: మంగళగిరి శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర అన్నదాన మహోత్సవ కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల సందడితో పాటు భక్తి కాంతులు వెదజల్లుతూ శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా



ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. ట్రస్ట్ ఛైర్మన్ పందేటి సాంబశివరావు తో పాటు జనసేన నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, మన్నెం శ్రీనివాసరావు, అరుణ స్వయంగా అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనాన్ని అందించారు. ట్రస్ట్ ఛైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎటువంటి విరామం లేకుండా ప్రతి నెల అమావాస్య సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదారత వల్లే భక్తులకు ఆహారం అందించే అవకాశం లభిస్తోందని అన్నారు. జనసేన నియోజకవర్గం తిరుమలశెట్టి కొండలరావు, మన్నెం శ్రీనివాస్ రావులు మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేస్తున్న పందేటి సాంబశివరావుకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల కోటేశ్వరరావు, మన్నెం అరుణ, కర్నాటి శివ సత్యనారాయణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, చాగంటిపాటి దేవవర్ధన్, ఖడ్గ శ్రీనివాసరావు, పందేటి శ్రీను, కళ్ళం శివ సాంబిరెడ్డి, ఆలూరి ఉమామహేశ్వరరావు, ప్రసాద్, భోజన పల్లి తాండవ, చీదేళ్ల వాసు, కోదాడ శ్రీనివాసరావు, చిరుమామిళ్ల రంగారావు, యేల్చూరి వెంకట సుబ్బారామిరెడ్డి, వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, గండికోట అచ్చయ్య, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, జంజనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం ఒక జీవన పాఠశాల

### -ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్: -భవిష్యత్తులో ఏఐతో గేమ్: డాక్టర్ లావు రత్తయ్య
### -భారతదేశం గ్రాండ్ మాస్టర్ల ఫ్యాక్టరీ: - పార్లమెంట్ సభ్యుడు శ్రీకృష్ణదేవరాయలు
### -విజ్ఞాన్స్ ప్రారంభమైన 62వ నేషనల్ చెస్ పోటీలు

పొన్నూరు, సెప్టెంబరు 21,ప్రభాతవార్త: చదరం నా జీవితంలో ఒక ఆట మాత్రమే కాదు, అది ఒక జీవన పాఠశాలని ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మనిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో చేబ్రోలు మండల పరిధి వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు



అశోక్ మాట్లాడుతూ 62వ జాతీయ చదరంగ ఛాంపియన్‌షిప్ వేదికపై నిలబడటం నాకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ ఆట నాకు చూపించిన మార్గం వల్లనే, ఈ రోజు నేను ఇక్కడ నిలబడి మీ ముందుకు వచ్చానన్నారు. భారతదేశం నేడు ప్రపంచానికి చదరంగ శక్తిగా ఎదిగిందన్నారు. విశ్వనాథన్ ఆనంద్, హారికృష్ణ, హంపి, హారిక, ప్రగ్నానంద లాంటి ప్రతిభావంతులు మన దేశానికి ఎనలేని కీర్తి తెచ్చారని కొనియాడారు. ఈ విజయాల వెనుక అనేకమంది కోచ్‌లు, గురువులు, కుటుంబ సభ్యుల త్యాగాలు ఉన్నాయన్నారు. చదరంగం మనకు ఏకాగ్రత, సహనం, వ్యూహరచన, వేగవంతమైన నిర్ణయాలు నేర్పుతుందన్నారు. ఇది కేవలం బోర్డు మీద ఆడే ఆట మాత్రమే కాదు. మన జీవితంలో ప్రతి సవాలును ఎదుర్కోవడంలో కూడా చదరంగం నేర్పే పాఠాలు ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ రోజు మీరు ఆడుతున్న ఈ పోటీ, రేపటి విజయాలకు ఒక పునాది రాయిగా నిలుస్తుందన్నారు. మన దేశం చదరంగం మరికొంత మంది గ్రాండ్ మాస్టర్లను సృష్టించగల సామర్థ్యం కలిగిందన్నారు. నేను ఒక కోచ్‌గా,ఒక గురువుగా ఎప్పుడూ కోరుకునేది మన విద్యార్థులు ప్రపంచానికి ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఆట మనకు ఏకాగ్రత, ప్రతి కదలికలో సహనం అవసరమని చెబుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎన్నో మార్గాలు ఉన్నాయని తెలియజేస్తుందన్నారు. విజయం వచ్చినప్పుడు వినమ్రతతో ఉండమని, పరాజయం వచ్చినప్పుడు ధైర్యంగా ముందుకు సాగాలని ప్రేరేపిస్తుందన్నారు. చివరగా ఈ పోటీని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు, తల్లిదండ్రులకు ఆటగాళ్ళందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

**భవిష్యత్తులో ఏఐతో చెస్ గేమ్: డాక్టర్ లావు రత్తయ్య**

భవిష్యత్తులో చదరంగం కేవలం మనుషుల మధ్య మాత్రమే కాకుండా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)తో కూడా జరగవచ్చని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులు ఇప్పటి నుండే తమ ఆలోచనా శక్తిని పదును పెట్టుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్ ఈ దిశగా ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి పట్ల కృషి చేస్తున్నదన్నారు.విద్యతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఈ పోటీలో 25మంది అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్లు, 400మందికి పైగా ప్రతిభావంతులైన ఆటగాళ్లు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఇది విద్యార్థులకే కేవలం ఆటలోనే కాదు, జీవితంలోనూ ఒక గొప్ప పాఠంగా నిలుస్తుందన్నారు.విజ్ఞాన్ యూనివర్సిటీ ఇప్పటికే అటెక్ అక్రిడిటేషన్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు సాధించి విద్యారంగంలో తన స్థాయిని నిరూపించుకుందన్నారు. ఆటోచే కాలంలో మరిన్ని గ్రాండ్ మాస్టర్లు మన దేశం నుంచి వెలువడేలా చేయడమే మా సంకల్పమన్నారు. ఈ పోటీ ప్రతి ఆటగాడి జీవితంలో ప్రేరణాత్మక మలుపుగా నిలవాలన్నారు.

**భారతదేశం గ్రాండ్ మాస్టర్ల ఫ్యాక్టరీ: శ్రీకృష్ణదేవరాయలు**

భారతదేశం చెస్ గ్రాండ్ మాస్టర్లకు ఫ్యాక్టరీగా పేరు పొందిందని విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. 62వ నేషనల్ చెస్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామన్నారు. పిల్లలు ఆటల పట్ల ఆసక్తి చూపించి చురుగ్గా పాల్గొనడం చాలా అవసరమన్నారు. విశ్వనాథన్ ఆనంద్ నుండి ప్రజ్ఞానంద వరకు అనేకమంది మహా ప్రతిభావంతులు మన దేశం నుండి వెలువడడం గర్వకారణమన్నారు. చిన్న వయసులోనే ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా పిల్లలు వారి అనుభవాన్ని పెంచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నితిన్ నారంగ్, చీఫ్ ఆర్బిటర్ అనంత రామన్, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.సురేష్, చీఫ్ అడ్వైజర్ కెవిలి శర్మ, సెక్రటరీ కె.జగదీష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ రవీంద్రరాజు, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## నేడు కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల అర్జీలపై సమీక్ష



బాపట్ల, సెప్టెంబర్21,ప్రభాతవార్త: జిల్లా కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో ప్రజల సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. మీ కోసం.ఎపి.గవర్నమెంట్.ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన కోరారు.

## మండల తెలుగు యువత అధ్యక్షునిగా బాల శంకర్‌రెడ్డి

కర్లపాలెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: కర్లపాలెం మండల తెలుగు యువత(యూత్) అధ్యక్షులుగా ఆట్ల బాల శంకర్ రెడ్డిని బాపట్ల శాసన సభ్యులువేగేశన నరేంద్రవర్మ నియమించారు. బాలశంకర్ ను నియమించినందుకు గానూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారికి కృతజ్ఞతలను అదివారం తెలిపారు.కర్లపాలెం మండల యూత్ అధ్యక్షులుగా ఆట్ల బాలశంకర్ రెడ్డి నియమించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఆట్ల దశరథ రెడ్డి,మెహన్ రెడ్డి, చరణ్ సాయి,అన్నవరపు బాలరామ్,నాగ సాయి,త్రిమూర్తి, తదితరులు పాల్గొన్నారు



## గుర్తు తెలియని మృతదేహం



కర్లపాలెం,సెప్టెంబర్21,ప్రభాతవార్త: కర్లపాలెం మండల పరిధిలోని పేరలి కొత్తపాలెం సమీపాన ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని పురుషుని శవం లభ్యమైన సంఘటన అధివారం చోటుచేసుకుంది.పోలీసులు తెల్పిన కదనం మేరకు కొత్తపాలెం పంట కాలువలో నీటి ప్రవాహానికి గుర్తు తెలియని పురుషుని శవం కొట్టుకు వచ్చిందని తెలిపారు. మృతుని వయస్సు సుమారుగా 25 నుండి 35 సంవత్సరాలు ఉంటాయన్నారు. మృతదేహం పై ఎరుపు రంగు రౌండ్ నెక్ టీ షర్టు మరియు బ్లాక్ రంగు ప్యాంటు ఉన్నాయన్నారు.ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తుపడితే కర్లపాలెం పోలీస్ వారికి తెలియపరచాలని కోరారు

## సొసైటీల్లో అక్రమాలను బయటపెడతాం

### -జిల్లాలో రూ.600కోట్ల వరకు అవినీతి: -వైకాపా రైతుల సొమ్మును దోచుకొంది
### -బోగస్ డ్వాక్రా గ్రూపులతో రుణాలు పొందారు: ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, సెప్టెంబరు 21,ప్రభాతవార్త: సొటీలలో జరిగిన అవినీతి, అక్రమాలను త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని చింతలపూడి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ప్రాథమిక



వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క గుంటూరు జిల్లాలోనే సుమారు రూ.500కోట్ల నుంచి రూ.600కోట్ల వరకు సొసైటీలలో అవినీతికి పాల్పడిందన్నారు. ఆధారలతో సహా బయటపెట్టి అవినీతిపరులపై చర్యలు తీసుకొంటామన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారాన్ని అడ్డంపెట్టుకొని రైతులకు సంబంధించిన సొమ్మును దోచేసిందన్నారు. బోగస్ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి, రుణాలు పొందారన్నారు. జొన్న, మొక్కజొన్న, కొనుగోళ్ళలో కూడా క్వింటాళ్లకు రూ.200పైగా నాయకులు దోచుకున్నారన్నారు. సొసైటీలలో పెండింగ్ బకాయిలను వసూలు చేసి, రైతులకు సకాలంలో రుణాలు అందించాలి, కానీ వైకాపా ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సొసైటీలను గ్రామీణస్థాయి నుంచి జాతీ స్థాయి వరకు తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులకు సంబంధించిన ఎరువులు, రుణాలు సొసైటీల ద్వారా అందిస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండేవిధంగా కట్టాల్సిన గిడ్డంగులను, శ్మశానాలలో, గ్రామానికి దూరంగా కట్టి, రైతులకు అందుబాటులో లేకుండా చేసిందన్నారు. నూతన పాలక మండల సభ్యులు అందుబాటులో ఉండాలని, రైతులకు అవసరమైన సేవలను అందించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ సూచించారు. అనంతరం నూతన అధ్యక్షులను, డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, ఆకుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

పొన్నూరు, సెప్టెంబరు 21,ప్రభాతవార్త: ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామని బిజెపి జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలోని శ్రీ కోదండరామాలయం పరిసరాలలోని పిచ్చిమొక్కలను సేవ పక్వాడా సందర్భంగా తొలగించి శుభ్రం చేశారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిశుభ్రత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులు కూడా కృషి చేయాలని కోరారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లోని పిచ్చిమొక్కలను, గడ్డిని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురుబాలు, వడ్రాణం ఉదయ్‌చంద్రరావు, గుడివాడ పవన్, ఆకాష్, గణేష్, సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

పెదనందిపాడుసెప్టెంబర్21(ప్రభాతవార్త): అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆదివారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు




అర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మహమ్మద్ షకీలబేగం, విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు లు మాట్లాడుతూ రచయిత, సంఘ సంస్కర్త, హేతువాది, అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు రచనలు 19 వ శతాబ్దం చివరిలో, 20 వ శతాబ్దం మొదటిలో విశేష ప్రాచుర్యం పొందాయని తెలిపారు. వారు రచించిన కన్యాశుల్కం నాటకం విశేష ఆదరణ పొందిందని, ఆనాడు సమాజంలో మహిళల పట్ల వివక్షతను ఎత్తి చూపారని, దేశమును ప్రేమించుమన్న వంటి పలు రకాల గేయాలు అభ్యుదయ భావాలను రేకెత్తించాయన్నారు. రచనలలో వాడుక భాషను విరివిగా వినియోగించారని. కవి శేఖర బిరుదును అందుకున్నారన్నారు. వారి అభ్యుదయ భావాలను ముందుకు తీసుకు వెళ్ళటమే మనం వారికి ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, నల్లమోతు రాజేంద్ర, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి మ్మ, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌లాల్‌కు ఫాల్కే అవార్డు కేటాయింపుపై అభినందన తీర్మానం



తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: వర్సటైల్ సినీ ఆర్టిస్టు, మళయాళ చిత్రసీమ సూపర్‌స్టార్ మోహన్‌లాల్‌కు భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం పట్ల మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ అభినందన తీర్మానం ఆమోదించినట్లుగా సంస్థ వ్యవస్థాపకులు సినీ దర్శకులు దిలీప్‌రాజా చెప్పారు. పెదరావూరు ఫిల్మ్ స్టూడియోలో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు మోహన్‌లాల్‌కు ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. తీర్మానం ప్రతిని మెయిల్ ద్వారా పంపించామన్నారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డ్‌లో 2023సంవత్సరానికి మోహన్‌లాల్‌ను జ్యూరి ఎంపిక చేయడం ప్రతిభకు పట్టంకట్టినట్లేనని దిలీప్‌రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. 40ఏళ్ళ చలన చిత్ర అనుభవంతో 400పైగా వివిధ భాషా చిత్రాల్లో నటించిన మోహన్‌లాల్ విశ్వనాధ నాయర్‌ను 2001లో పద్మశ్రీ 2019లో పద్మభూషణ్ అవార్డులు వరించినప్పటికీ నేడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం వెండి తెరకు అదనపు వెలుగు వచ్చినట్లుగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## 'పట్టుదలతో విద్యను అభ్యసించాలి'



తెనాలి, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో విద్యను అభ్యశించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని పలువురు వక్తులు విద్యార్ధులకు పిలుపునిచ్చారు. నారా కోడూరు, మందపాడు, ఇనిమెల్లలోని సీఎంఎస్ హోమ్‌లో పదవ తరతి చదివి 2024-2025 సంవత్సరంలో ఉత్తమ శ్రేణి మార్కులు సాధించిన పలువురు విద్యార్ధులకు నారా కోడూరులోని సిఎంఎస్ హోమ్‌లో ఆదివారం తెనాలికి చెందిన క్రిస్టియన్ స్కూల్ పూర్వ విద్యార్థి, రైల్వే ఉద్యోగి లాలంసాగర్ బాబు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సీనియర్ వైద్యులు, పోలీస్, డాక్టర్ మండవ శ్రీనివాసరావు, కడప మున్సిపల్ కార్పోరేషన్ అడిషనల్ కమిషనర్ కూచిపూడి రాకేష్, తెనాలి నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది పెరికల డానియేల్, చరంగ్లోబల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎ.వి.సాంబశివరావు, సిఎంఎస్ హాస్టల్ మేనేజర్ కె.రమేష్, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, మైలా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


## 'నిబంధనలను అతిక్రమించటం అధికారులకు తగదు'

తెనాలి టౌన్ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: అధికారులే నిబంధనలు అతిక్రమిస్తున్నారని,ఇది ఎంత మాత్రం సమర్ధనీయం కాదని, పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే పట్టణంలోని బుర్రిపాలెం రోడ్ లో ఉన్న రైతుబజార్ ప్రక్కన,పురపాలక సంఘ ఆధ్వర్యంలో నూతన దుకాణ సముదాయం నిర్మాణం జరుపుకుంటుంది,ఈదుకాణ సముదాయాలను, డ్రైనేజీలను ఆక్రమించి వాటిపై నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు.డ్రైనేజీలపై నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో వ్యర్థాలు తొలగింపు ఎలా సాధ్యమవుతుందని వారు ప్రశ్నించారు.నిబంధనలు పాటించాల్సిన అధికారులే వాటిని అతిక్రమిస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి డ్రైనేజీల పైనే నిర్మాణాలు ప్రజలు కూడా చేస్తే వారిని అధికారులు ఏ విధంగా ప్రశ్నిస్తారని,కావున వెంటనే ఈ దుకాణ సముదాయాలను అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## మండల వైకాపా కమిటీ అధ్యక్షుల నియామకం


తెనాలి టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి మండల అనుబంధ విభాగాలకు,నూతన అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది.పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు,తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని



శివకుమార్ ఆదివారం నూతన కమిటీలను ప్రకటించారు. యువజన విభాగం మండల అధ్యక్షుడిగా కుర్రా జస్వంత్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా పిల్లి ఉమా ప్రణతి,బీసీ సెల్ మండల అధ్యక్షులుగా స్వామి,మండల ఎస్సి సెల్ అధ్యక్షులుగా రవికిరణ్,మైనారిటీ విభాగానికి ఖాజా నియమితులయ్యారు. అదేవిధంగా పట్టణ పరిధిలో పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా లక్ష్మయ్య,పట్టణ మహిళా అధ్యక్షురాలుగా రాగ మంజరి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నాగేశ్వరరావు, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులుగా సుభాని నియమితులయ్యారు. అనంతరం వారిని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, పలువురు పార్టీ నేతలు అభినందించారు.పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని, తిరిగి మళ్లీ వైయస్ జగన్ ని ముఖ్యమంత్రిని చేసే విధంగా మనందరం కృషి చేయాలని, ఆ మేరకు పార్టీ కోసం కష్టపడాలని ఆయన సూచించారు.

## తెనాలిలో దంచికొట్టిన వర్షం!

తెనాలి టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది.భారీ వర్షంతో పాటు ఈదురుగాలులు కూడా తోడై ప్రజల సాధారణ జనజీవనానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది.ఉదయం నుండి తీవ్రఎండతో పాటు ఉక్కపోత గా ఉన్న వాతావరణం, ఒక్కసారిగా మారి మబ్బులు కమ్ముకుని



ఉరుములు, మెరుపులతో భారీ వర్షం మొదలైంది.సుమారుగా గంటకు పైగా ఏకధాటిగా కురిసిన ఈ కుండపోత వర్షానికి,పట్టణంలోని పలు వీధులు, ప్రధాన మార్గాలు జలమయమయ్యాయి.భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో,ఉరుములు మెరుపులు వస్తున్నప్పుడు చెట్లకింద,ఆరుబయట, విద్యుత్ స్తంభాల వద్ద,ప్రజలు ఎవరు ఉండవద్దని, పిడుగులు పడే అవకాశం ఉందని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.

## దసరా నవరాత్రులకు ముస్తాబైన ఆలయాలు


తెనాలి టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: సోమవారం నుండి ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు, పట్టణంలోని పలు దేవాలయాలు ముస్తాబయ్యాయి. దేవాలయాల్లో ఎటుచూసినా



ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ మ్మ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వైకుంఠపురం తో సహా,బోసురోడ్ లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, గంగానమ్మపేటలోని శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం, మారిసు పేటలోని శివాలయం, అలాగే శివాజీచౌక్ లోని శ్రీ కాళికామాత దేవస్థానం, అదే విధంగా దేవిచౌక్ లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారి దేవస్థానం,విద్యుత్ కాంతులతో,ఆధ్యాత్మిక శోభతో అలరిస్తున్నాయి.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు నిర్వహించే, ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం, ఏర్పాట్లు సాగుతున్నాయి.

## పేదలకు అన్నదానం

తెనాలి టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: శ్రీ షణ్ముఖ రైస్ జోన్ అధినేత తాళ్లూరి శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో, ప్రతినెల అమావాస్య రోజున నిర్వహించే,పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీ షణ్ముఖ సాయి రైస్ జోన్ వ్యాపార సంస్థ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ చంద్రమూర్తి (రాము) మాట్లాడుతూ, క్రమం తప్పకుండా ప్రతి నెల తన సొంత ఖర్చుతో అమావాస్య రోజున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నానని, ఈ అమావాస్య ఆదివారం మహాలయ పక్షం రావడంతో, పెద్దలను స్మరించుకుంటూ, వ్యాపారంతో పాటు, సేవా దృక్పథంతో,మాసంస్థ



సిబ్బంది సహకారంతో,ఒకచిన్న ప్రయత్నంగా,నావంతుగా ప్రతినెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

# ఏఎన్‌యు రెక్టార్ కార్యాలయం తాత్కాలికంగా మూసివేత!




ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు21, ప్రభాతవార్త: వర్సిటీలో ప్రొ వైస్‌ఛాన్సలర్ హోదాగా ఉన్న రెక్టార్ పదవి ప్రస్తుతం ఖాళీ అయ్యింది. 2024 జూలై నుంచి ఆచార్య కె.రత్నషీలామణి తాత్కాలిక రెక్టార్‌గా విధులు నిర్వహించారు. ఆమె ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్-2 గా వెళ్ళారు. ఆమె ఆ పదవిలో 3ఏళ్ళు ఉంటారు. వర్సిటీ నుంచి రిలీవ్ కావడంతో రెక్టార్ చాంబర్ తాత్కాలికంగా మూసివేయనున్నారు. వీసిగా గంగాధరరావు కూడా ఇన్‌ఛార్జ్‌గా ఉండటంతో ఇప్పట్లో ఆపదవిని భర్తీ చేసేందుకు అధికారులు సాహసం చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఆపదవికి పదుల సంఖ్యలో అధ్యాపకులు కర్ఛీఫ్ వేసుకున్నట్లు సమాచారం. మరికొందరు ఈ పదవికోసం ప్రజా ప్రతినిధుల చుట్టూత ప్రదిక్షణలు చేస్తున్నారు. గడిచిన వేసిగంగాధరరావు తనకు రెగ్యులర్ వీసిగా అవకాశం వచ్చిన తరువాత లేదా మరెవరైనా వీసిగా నియమితులతే అప్పుడు కొత్త రెక్టార్ భర్తీ అవసరం అవుతుంది. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కొందరు అధ్యాపకులు తాము తలోచెయ్యి వేసి పార్టీకోసం కష్టపడ్డామని చెప్పుకుని పదవులు పొందారని వర్సిటీలో ఓపెన్ సీక్రెట్‌గా ఉంది. ఈ క్రమంలో నిజమైన వారికి పదవులు రాలేదనేది వాస్తవమని పార్టీకేడర్ దృష్టికి వెళ్ళింది. కొత్త పదవులు కేటాయించే క్రమంలో అందుబాటులో ఉన్న వారికి ఆయా పదవులను ఇచ్చారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. నిజంగా పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారు నష్టపోయారనే వాదన వినిపిస్తోంది. అలాగే సామాజిక సమీకరణలు కూడా మార్పులు చేర్పులకు కారణమయ్యాయి. వారి వల్ల వర్సిటీ అభివృద్ధితో పాటు పార్టీకి కూడా కొన్ని ఇబ్బందులు కలిగించారని కూటమి నేతలకు, విద్యాశాఖ కార్యాలయానికి నిరంతరం పిర్యాదులు వెళుతున్నాయి. అలాగే కొందరు అధికారులు ప్రభుత్వ పెద్దల వద్ద ఒకరిపై ఒకరు పిర్యాదులు చేసుకున్నారని వర్సిటీలో చర్చ మొదలైంది. దీనిపై సీరియస్‌గా ఉన్న ప్రభుత్వ పెద్దలు రిజిస్ట్రార్ పదవిని స్థానికేతరులకు ఇచ్చే అంశాలు పరిశీలిస్తుంది. కాగా స్థానికులను కాదని స్థానికేతరులకు (వీసి మినహా) ముఖ్యమైన పదవులు ఇస్తే తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయాలనే ఆలోచనలో కొందరు ఉన్నారు. ప్రస్తుతం ఉన్న వారిలో సగం మందిపై ప్రభుత్వం అసహనం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ఒక ముఖ్య అధికారి మాత్రం నేను దాదాపు పదవిలో ఉండకపోవచ్చు కనీసం మిగిలిన ఉన్న కొద్ది సర్వీస్‌లో ఏదో ఒక కోఆర్డినేటర్ పదవినైనా ఇవ్వాలని కోరుతున్నారు. ఫిజిక్స్, హిస్టరీ, కామర్స్, జువాలజీ, జియాలజీ, వంటి విభాగాల నుంచి కొత్త రిజిస్ట్రార్, రెక్టార్ పదవులకు అవకాశాలున్నట్లు తెలిసింది. ఈ సారి సైన్స్ విభాగాల నుంచి పదవులు తగ్గొచ్చనే సమాచారం ఉంది. ఇప్పుడు పదవఉల్లో ఉన్న వారిలో అత్యధికంగా సైన్స్ విభాగాల వారే కావడంతో ఆ విధానం మారవచ్చు. వీసిగా వచ్చే వారి సామాజిక వర్గం ఆధారంగా రెక్టార్, రిజిస్ట్రార్ పదవులు భర్తీ చేయనున్నారు. ఎందుకంటే ఒక పాలకమండలి సభ్యులు పరిపాలనా పరమైన పదవుల్లో సామాజిక సమీకరణలు పాటించలేదని పిర్యాదుచేసినట్లు తెలిసింది.

## రైతులకు ఆధారభూత శక్తిగా అవతరిస్తున్న వ్యవసాయ సహకార సంఘాలు : ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆధారభూత శక్తిగా వ్యవసాయ సహకార సంఘాలు అవతరిస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. జగ్గయ్యపేట మండలంలోని పోచంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ సభలో ఎమ్మెల్యే రాజగోపాల్‌తో పాటు కెడిసిసి బ్యాంక్ చైర్మన్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు.



సభలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన పిఏసిఎస్ చైర్మన్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబించి సమూహబద్ధంగా పనిచేసి ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీయార్డు చైర్మన్, టిడిపి మండలపార్టీ అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, తెలుగు రైతు నేత కొనకొ సత్యనారాయణప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కపాటి జానకిరామయ్యకు ఘన నివాళి



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : పుర ప్రముఖులు, దానశీలి దివంగత ముక్కపాటి జానకి రామయ్యకు స్థానిక గౌతమ బుద్ధవిహార్ పార్కులో ఆదివారం నిర్వహించిన ప్రథమ వర్ధంతి సంస్మరణ సభలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జానకిరామయ్య సమాజసేవకు చేపట్టిన పలు బృహత్ కార్యక్రమాలు, దానశీలతల గురించి వక్తలు శ్లాఘించారు. జానకిరామయ్య కుమారుడు శ్రీనివాసరావు,జానకి తదితర కుటుంబ సభ్యులు, పలువురు ధ్యానులు, కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

## శ్రీచైతన్యలో వైభవంగా దసరా సంబరాలు

ఎ కొండూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విజయదశమి సందర్భంగా దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని దసరా సంబరాలను అత్యంత వైభవంగా జరిపారు. ఈ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు కనకదుర్గమ్మ వారి నవరాత్రుల సందర్భంగా విద్యార్థులు 11 రకముల వేషధారణలతో అలరించారు. ఈ విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి




చిహ్నంగా ఈ పండుగ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపు కుంటామని శ్రీ చైతన్య టెక్నో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ రత్నదుర్గ, ఇన్‌చార్జులు దేవిక, జి.లక్ష్మి తెలిపారు. ఈ విజయదశమి పర్వదిన ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే బతుకమ్మను ప్రతిష్ఠించి నృత్యాలు కోలాటాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో కలసి సందడి చేశారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో నిత్యాన్నదానానికి 10 టన్నుల కూరగాయలు

ఎ కొండూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త : తిరుమల బ్రహ్మోత్సవ నాయకుని బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల నిత్యాన్నప్రసాద కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా సురక్ష కన్వీనర్ కెవి నరసయ్య స్పాన్సర్‌షిప్‌తో 10 టన్నుల కూరగాయలతో వెళుతున్న లారిని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు దంపతులు చేతులతో ప్రారంభించి తిరుమలకు బ్రహ్మోత్సవాలకు





పంపారు. ఈ సందర్భంగా పుణ్య కార్యానికి కూరగాయలు పంపిన దాత సురక్ష నరసయ్యను సిపి ఎస్వీ రాజశేఖర్ బాబు ప్రశంసించారు. గాంధీ కోఆపరేటివ్ బ్యాంక్ వారు సిసి కెమెరాలకు రూ.1లక్ష చెక్కును నరసయ్య ద్వారా అందచేశారు. అలాగే విజయవాడకు చెందిన ప్రసాదాంధ్రుడు బొప్పన మహిణార్ చౌదరి తండ్రి బొప్పన నాగేశ్వరరావు పేరు ఒక వీధికి పెట్టారు. అలాగే ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని దేవాలయాలకు సిసి కెమెరాలు అమర్చుటకు ఎన్ఆర్ఐ మహిణార్ చౌదరి (లండన్) రూ.1లక్ష చెక్కును పెద్దల చేతుల మీదుగా సిపికి అందచేశారు. అమ్మవారికి పట్టుచీరను సురక్ష నరసయ్య సిపికి అందచేశారు. కార్యక్రమంలో డిసిపి సరిత, కార్పొరేటర్ చెనుమోలు ఉషారాణి, ఎన్ఆర్ఐ మహిణార్ మాతృమూర్తి బొప్పన నాగ శిరోమణి, వెంకటేశ్వర భక్త సమాజం వారు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీపండుగ ప్రత్యేక ఆఫర్లు

విజయవాడ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త : భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై మునుపెన్నడూ చూడని అత్యంత ఆకర్షణీయమైన ధరలకు గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ ఎమ్36 5జీ, గెలాక్సీ ఎఫ్06 5జీ, గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఎస్24, గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ, గెలాక్సీ ఎ35 5జీ, గెలాక్సీ ఎం35 5జీ, గెలాక్సీ ఎం16 5జీ, గెలాక్సీ ఎఫ్36 5జీపై ఆఫర్లు ఈనెల 22 నుండి అమలుకానున్నాయి.

## ఫ్లిప్‌కార్ట్ పండుగ సీజన్ డీల్స్

విజయవాడ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త : భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ఈ పండుగ సీజన్‌ను పండుగ డీల్స్‌తో ప్రారంభిస్తూ, 24 గంటలు కస్టమర్ మద్దతు కలయికతో హీరో, టీవీఎస్, బజాజ్, సుజుకి, టీవీఎస్ ఐక్యూబ్, చేతక్, ఏథర్, వీడా, ఓలా, ఆంపియర్ వంటి అనేక ప్రముఖ బ్రాండ్ల ద్విచక్ర వాహనాలకు ఫ్లిప్‌కార్ట్ యొక్క పండుగ డీల్స్‌ను అందజేస్తుందని ఫ్లిప్‌కార్ట్ ఎలక్ట్రానిక్స్ విభాగ ప్రతినిధి సుజిత్ ఆగాషే తెలిపారు.

## శ్రీదేవీ శరన్నవరాత్రుల వేడుకలకు సన్నద్ధమైన అమ్మవారి ఆలయాలు

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :భారతీయ సనాతన ధర్మాన్ని, హైందవ సంస్కృతిని ప్రతిబింబిస్తూ సంప్రదాయ సిద్ధంగా నియమనిష్టలతో జగన్మాతను ఆరాధించే దసరా శ్రీదేవీ శరన్నవరాత్రుల వేడుకల నిర్వహణకు అమ్మవారి ఆలయాలు సకల సన్నాహాలు పూర్తిచేశాయి. అలాగే బతుకమ్మ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో స్థానిక శ్రీధనశైల శ్రీరామాలయం (పెద్దరామాలయం) వద్ద ఆదివారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు, అమ్మవారి ఆరాధనలు ప్రారంభమయ్యాయి. జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈఏడాది



కూడా సద్గురు సన్నిధానంలో శ్రీదేవీ శరన్నవరాత్రుల వేడుకలను ఈనెల 22వ తేదీ ఉదయం గం.8.30లకు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతుల ఆధ్వర్యంలో శివానందగురు కల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రతినిధులు నవరాత్రుల వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కలశాన్ని స్థాపించి గణపతి పూజతో ఆరంభించి నవరాత్రోత్సవాలను శాస్త్రోక్తంగా శాంతి హోమం, పూర్ణాహుతి కూడా నిర్వహించనున్నామని చెప్పారు. కాగా జగ్గయ్యపేట పట్టణంలోని పలు దేవాలయాల్లో విజయదశమి శ్రీదేవీ శరన్నవరాత్రులు



ఉత్సవాలను వైభవంగా కొనసాగించేందుకు సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మీ, నకాశివారి వీధిలో కొలువుతీరిన శ్రీకనకదుర్గమ్మ తల్లి, దుర్గానగర్‌లోని శ్రీదుర్గామల్లీశ్వర స్వామి, రేణుకమ్మవారి దేవస్థానం,శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానాలలో అమ్మవారి నవరాత్రి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం రాత్రి బతుకమ్మ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.

## 'రేరా' సభ్యుడు శ్రీనివాసరావుకు అభినందన

పెదనందిపాడు సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త). తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తల ను గుర్తించి వారికి ఉన్నత పదవులు అందజేస్తున్న నిత్య కృషివల్యుడు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయాలు ప్రశంసనీయమని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శివ నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్



రేరా సభ్యులుగా ఎంపికైన దామరచర్ల శ్రీనివాసరావు కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీనివాసరావును కలిసిన వారిలో బ్యాంకు మేనేజర్ తెళ్ల సుబ్బారావు ఉన్నారు. ఆదివారం పెదనందిపాడు మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ జన్మదినోత్సవ సందర్భంగా చెన్నుపాటి శివ నాగేశ్వర రావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నేటినుంచి జిఎస్టీ తగ్గింపు పై సామాన్య పేద ప్రజల హర్షం

గుంటూరు విద్య,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : సామాన్య పేద ప్రజలకు ఖర్చుల భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ రేట్లను తగ్గించింది.అలాగే తగ్గించిన రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమలు చేయాలని నిర్ణయించడం పట్ల సామాన్యుల నుండి పేద ప్రజల వరకు హర్షం ప్రకటిస్తున్నట్లు స ్వరా ్ణంధ్ర ఎమార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..ఈ నిర్ణయంతో వంటగది వస్తువుల నుండి టివి ఫ్రిడ్జ్,హోమ్ అప్లయన్స్,పాలునెయ్యి,బట్టలు,అన్ని రకాల స్టేషనరీలు,ప్రతిదాని ధర మారుతుందని పేర్కొన్నారు.రేట్ల తగ్గింపు ప్రయోజనాలు అందించడానికి ఇప్పటికే మదర్ డైరీ,అమూల్,ఐటిసి వంటి కొన్ని కంపెనీలు ఉత్పత్తుల ధరలను తగ్గించాయని గుర్తు చేశారు.

## రావలసిన పారితోషికాన్ని ఇప్పించండి

గుంటూరు విద్య,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : 99అడుగుల మహాగణపతి ఉత్సవ వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన శ్లోకా ఫౌండేషన్‌కు ఇవ్వాలి ్సన రూ.1,75,000పారితోషికాన్ని మహాగణపతి ఉత్సవ కమిటి ఇవ్వలేదని ఆరోపిస్తూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట స్వామి ఆదివారం గుంటూరు జిల్లా ఎస్పీ ్కి ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు స్వామి తెలిపారు.సోమవారం జరిగే ఎస్పీ గ్రీవెన్స్‌లో కూడా లిఖితపూర్వక ఫిర్యాదును స్వయంగా ఎస్పీకి అందచేయనున్నట్లు స్వామి తెలిపారు.పారితోషికం పై కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,సెక్రటరీల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.దయచేసి పారితోషికం ఇప్పించాలని గంటా స్వామి ఎస్పీకి ఈ-మెయిల్ ద్వారా పంపిన ఫిర్యాదులో వేడుకున్నారు.శ్రీచైతన్య కళాశాల గ్రౌండ్ ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన 99అడుగుల మట్టి మహాగణపతి ఉత్సవ కమిటీ మా శ్లోకా ఫౌండేషన్ తోపాటు,నగరంలోన ఉన్న వివిధ సాంస్కృతిక సంస్థలతో సాంస్కృతి కార్యక్రమాలు జరిపించారని,ఈ కార ్యక్రమాలు ఆగస్టు 27నుంచి సెపె ్టంబర్ 20వరకు ప్రతినిత్యం ఎంతో ఘనంగా శాస్త్రీయ నృత్యాలతో నిర్వహించబడ్డాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.కార్యక్రమాలను అప్పటి ఎస్పీ సతీష్‌కుమార్ ఒకరోజు తిలకించి కళాకారులను అభినందించారని గుర్తు చేశారు.కళాకారులకు ఇవా ్వల్సిన సొమ్మును సెటిల్ చేయకుండా అందుబాటులోకి రాకుండా ఫోన్ ద్వారా కూడా సమాధానం చెప్పకుండా తప్పించుకొని వెళ్ళిపోయారని గంట స్వామి ఆ ఫిర్యాదులో ఆరోపించారు.కళాకారులు చిన్నారులు,మహిళలు మేకప్ మెన్స్‌కి సుమారు రూ.1,75,000ఇవ్వాల్సి ఉందని,మా యందు దయుంచి కమిటీ వారి నుంచి ఇప్పిస్తారని ప్రార్థిస్తున్నామని గంటస్వామి గుంటూరు జిల్లా ఎస్పీని వేడుకున్నారు.

## సజావుగా 'దూరవిద్య' ప్రవేశ పరీక్ష

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు21,ప్రభాతవార్త: వర్సిటీ దూరవిద్యా కేంద్రం ఆదివారం నిర్వహించిన ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశ అర్హత పరీక్ష సజావుగా జరిగిందని కోఆర్డినేటర్ డి.రామచంద్రన్ తెలిపారు. 10 కేంద్రాల్లో పరీక్ష జరిగిందన్నారు. ఈ పరీక్షకు 720మంది దరఖాస్తు చేసుకోగా 522మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణను డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, రామచంద్రన్ పర్యవేక్షించారు. కాగా, డాక్టర్ కె.శశిధర్, డాక్టర్ ఎన్.బాబులు ఈ పరీక్షలకు ప్రత్యేక పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల కానున్నాయి.

## నేటి నుంచి దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు

### - సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయాలు

కారంపూడి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రులు, విజయదశమి పండగ పర్వదినాలను పురస్కరించుకొని కారంపూడిలో నేటి నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు మహోత్సవాలు జరగనున్నాయి. వీర్ల అంకాళమ్మ దేవాలయం, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, దేవాలయాల వీధిలోని శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయం, శిరిడీ సాయి మందిరం ఆర్యవైశ్య వీధిలో సత్యసాయి మందిరంలో జరగనున్నాయి.





ఆదివారం దసరా మహోత్సవాల పుస్తకాన్ని సత్యసాయి మందిరంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ నెల 22 తేదీన బాలా త్రిపుర సుందరీదేవిగా, 23న గాయత్రీదేవి, 24న అన్నపూర్ణదేవి, 25న కాత్యాయనీదేవి, 26న మహాలక్ష్మీదేవి, 27న లలితా త్రిపుర సుందరీదేవి, 28న మహాచండీ, 29న సరస్వతిదేవి, 30న దుర్గాదేవి, అక్టోబరు 1న మహిషాసుర మర్దినిదేవి, 2న రాజరాజేశ్వరి దేవిగ భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా దేవాలయాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణంలో భాగస్వాములయ్యారు.

**వేదపారాయణాలు భజనలతో ఆరంభం**

కార్యక్రమం ప్రారంభంలో పండితులు వేదమంత్రాల జపంతో వేదికను పవిత్రం చేశారు. అనంతరం సాయి భక్తులు సమూహ భజనలు నిర్వహించి భక్తి రసానుభూతిని కలిగించారు. ఆలయ ప్రాంగణం అంతా సాయిబాబా నామస్మరణలతో మారుమ్రోగింది.

**భక్తులకు వివరాలు అందించే పుస్తకం**

ఆవిష్కరించిన దసరా మహోత్సవాల పుస్తకంలో తొమ్మిది రోజుల శరన్నవరాత్రి ప్రత్యేక పూజలు, ప్రతిరోజూ నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హారతుల వివరాలు పొందుపరిచారు. ముఖ్యంగా విజయదశమి రోజున జరగబోయే అన్నదానం, విశేష పూజలు, పవిత్ర రథోత్సవం వంటి అంశాలను స్పష్టంగా పొందుపరిచారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం దసరా మహోత్సవాలను విశిష్టంగా నిర్వహిస్తున్నాం. ఈసారి భక్తులకు ముందుగానే కార్యక్రమాలపై అవగాహన కలగాలనే ఉద్దేశంతో పుస్తకాన్ని సిద్ధం చేశాం. ప్రతిరోజూ భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షిస్తున్నాం... అని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కారంపూడి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని చింతపల్లి గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ 2006-07 ఆరో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వవిద్యార్థులంతా ఒకచోట ఆలింగనం చేసుకొని పాఠశాల మొత్తం తిరిగారు. ఈ కార్యక్రమానికి షేక్ రఫీ అధ్యక్షత వహిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండటం అభినందనీయంమన్నారం. పాఠశాలలో చదివిన విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండటం ఆనందించదగ్గ విషయమన్నారు. పాఠశాలలో




తమకు ఉన్న అనుభూతిని విద్యార్థులతో కలిసి పంచు కున్నారు. విదేశాలలో ఉన్న విద్యార్థులతో సోషల్ మీడియా ద్వారా వారిని అభినందించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల టీచర్లు చిట్టిబాబు, బి.శ్రీనివాసరావు, కృష్ణప్రియ, సునాద్, పి.కోటేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లపైకి వచ్చిన ర్యాంపు మెట్లు తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్

### --నగర కమీషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : ఈనెల 24నుంచి నగరంలో రోడ్డు,డ్రైన్ల మీదకు వచ్చిన ర్యాంపులు,మెట్లు తొలగింపు ప్రక్రియ చేపడతామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరంలో గత 5రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పలు ప్రాంతాలు జలమయమయ్యాయని రోడ్లమీద పడిన వర్షం డ్రైన్‌లోనిక వెళ్ళడానికి వీల్లేకుండా ర్యాంపులు,మెట్లు ఏర్పాటు చేయడం వల్లనే ఈ సమస్య ఏర్పడిందని,ఇప్పటికే పలు దఫాలుగా స్వచ్ఛందంగా తొలగించుకోమని చెప్పినప్పటికి కొందరు తొలగించకుండా



నిర్లక్ష్యంగా ఉన్నారని,దీనవలన చిన్నపాటి వర్షాలకు కూడా నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.డ్రైన్లను మూసేస్తూ ఏర్పాటు చేసిన ర్యాంపులు,మెట్లను మంగళవారం సాయంత్రంలోపు తొలగించుకోకుంటే,బుధవారం ఉదయం నుండి జిఎంసీ పట్టణ ప్రణాళిక సిబ్బంది వార్డుల వారీగా జేసిబిలతో తొలగింపు ప్రక్రియ చేస్తారని అందుకు జరిగిన నష్టానికి సంబంధిత నిర్మాణదారులే బాధ్యత వహించాలన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

గుంటూరు విద్య,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : నల్లపాడు లోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో దిశ భారత్ ఆంధ్రప్రదేశ్‌సంస్థ ఆధ్వ ర్యంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల కోసం కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి శేఖర్ నేతృత్వంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం విజయవంతంగా



నిర్వహించారు.వివిధ బ్రాంచీల్లో పాలిటెక్నిక్ కోర్సులు అభ్యసిస్తున్న 250మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి వక్తలుగా డాక్టర్ టి.కార్తికేయ శర్మ,డాక్టర్ బి.వెంకట్,డి.సంతోష్,ఎం.సైదారావు,ఎన్.శారద,డాక్టర్ ఎన్.సురేఖ తదితరులు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా,ఆత్మవిశ్వాసం నైపుణ్యాలు సానుకూల దృక్పథాలను మరింతగా మెరుగుపరచుకోవడానికి సాధ్యమైంది.

## భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

గుంటూరు విద్య,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : జిల్లా యువమోర్చా అధ్యక్షులు మైలా హరికృష్ణ ఆధ్వర్యంలో పవిత్రమైన సంకల్పంతో డ్రగ్స్ వద్దు అంటూ నమో యువ రన్ కార్యక్రమం ఎన్టీఆర్ స్టేడియం నుండి లక్ష్మీపురం మధర్ థెరిస్సా విగ్రహం వరకు నిర్వహించారు.నమో రన్ అనంతరం జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు,జిల్లా కమిటీ సభ్యులందరూ విద్యార్థులకు అందించిన మంచినీళ్ళ ఖాళీ ప్యాకెట్లు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను స్వచ్ఛభారత్ లో భాగంగా రహదారిపై నుంచి సేకరించి మున్సిపల్ కార్మికులకు చేరవేయడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర బిజేపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ విచ్చేశారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ బిజేపి ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు సేవాపక్షోత్సవాల్లో భాగంగా డ్రగ్స్ వద్దు అంటూ నమో యువ రన్ నిర్వహించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. యువమోర్చా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ యశ్వంత్,చల్లా కౌశిక్,ఉపాధ్యాక్షులు చిలకా బాలకోటయ్య,రామిశెట్టి గోపి,ఏక్కల సాయి,యువమోర్చా జిల్లా కార్యదర్శులు ఈశ ్వర్‌గౌడ్,రాజా,సాయి,బిజేపి రా ష్ట్ర ఉపాధ్యాక్షులు బిట్ర శివన్నారాయణ,బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిది దర్శనపు శ్రీనివాస్,బిజేపి గుంటూరు జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ కుమార్ గౌడ్,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్,బిజేపి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు భజరంగ్ రామకృష్ణ,దేసు సత్యనారాయణ,తోట శ్రీనివాసరావు,ఈదర శ్రీనివాసరెడ్డి,టివి రావు,జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి,సురేష్ జైన్,తానుచింతల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన వర్షపు నీరు తొలగింపు

గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : నగరంలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షపు నీరు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండడానికి కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రజారోగ్య అధికారులు యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టారు.మూడు వంతెనలు దగ్గ ర వర్షపు నీటిని క్లియర్ చేయడం వలన ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనదారులు రాకపోకలు సాగించారు.

21-9Pg5 9_21-9Pg5.qxd 9/21/2025 10:58 PM Page 1



# హెచ్-1బి వీసా కొత్త మార్గదర్శకాలు ఇవే..




## లక్ష డాలర్లు ఒక్కసారి చెల్లిస్తే చాలు

### ఇప్పటికే వీసా ఉన్నవారికి కొత్త ఫీజు వర్తించదు

### వారి ప్రయాణ హక్కులకు ఎలాంటి విఘాతం లేదు

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్, వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ హెచ్-1బి వీసాపై చేసిన ప్రకటన తీవ్ర గందరగోళం సృష్టించింది. దీంతో శ్వేతసౌధం మళ్లీ పలు అంశాలపై స్పష్టతనిచ్చి గందరగోళం తొలగించే యత్నం చేసింది. ఈ క్రమంలో లక్ష డాలర్లు వన్‌టైమ్ ఫీజుగా తేలింది. అమెరికా కాలమానం ప్రకారం సుమారు ఉదయం 9.31 గంటలకు అమల్లోకి వచ్చింది.

ఈ నిబంధన సెప్టెంబరు 21 కంటే ముందే దాఖలు చేసిన హెచ్-1బి వీసా పిటిషన్‌లకు వర్తించదని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) వెల్లడించింది. హెచ్-1బి వీసా కేటాయించాలని కంపెనీలు అధికారికంగా చేసుకొనే దరఖాస్తును పిటిషన్‌గా వ్యవహరిస్తారు. ఇప్పటికే ఆమోదం లభించిన పిటిషన్లు కూడా దీని పరిధిలోకి రావని వెల్లడించింది. ఇక ఇప్పటికే హెచ్-1బి వీసా చెల్లుబాటులో ఉన్నవారు కూడా అమెరికాకు రాకపోకలు సాగించవచ్చని తెలిపింది. ఈ మేరకు యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసఫ్ ఎడ్లో ఒక మెమోలో వెల్లడించారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు తమ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వీసాదారుల ప్రయాణ హక్కులపై కొత్త నిబంధన ప్రభావం చూపదన్నారు.

**భారత ఎంబసీ హెల్ప్‌లైన్ ఏర్పాటు..**

అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును భారీగా పెంచడంతో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం స్పందించింది. భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం +1-202-550-9931 నంబర్‌కు ఫోన్ లేదా వాట్సప్ చేయాలని సూచించింది. భారతీయులకు మాత్రమే అత్యవసర సాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపింది. హెచ్-1బి వీసాల్లో అత్యధికంగా 72 శాతం వరకు భారతీయులకే కేటాయిస్తున్నారు.

**పండుగ, పెళ్లి ప్రయాణాలు రద్దు**

హెచ్-1బి వీసా రుసుం అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వైట్‌హౌస్ చేసిన పరస్పర విరుద్ధ ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. ఈవిషయంలో సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. హెచ్-1బి వీసా రుసుమును లక్షల డాలర్లకు పెంచుతున్నట్లు తొలుత డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేశారు. దీంతో వీసా హోల్డర్లు, దరఖాస్తుదారులు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో యుఎస్‌లో ఉన్న టెక్ కంపెనీలు.. తమ ఉద్యోగులు వెంటనే యుఎస్‌కు తిరిగి రావాలంటూ మెయిల్స్ పంపించాయి. ఇది అనేక మందిని కలవరపాటుకు గురిచేసింది. ఇప్పుడు దేశం వీడితే మళ్లీ యుఎస్‌లోకి అడుగు పెట్టలేమేమో అని కంగారుపడ్డారు. దీంతో తమ ప్రయాణాలను రద్దు చేసుకున్నారు. ట్రంప్ ప్రకటన చేసిన కాసేపటికే 'లక్ష డాలర్లు అనేది వన్‌టైమ్ ఫీజు మాత్రమే' అని వైట్‌హౌస్ ప్రకటన చేసింది. ఈ క్రమంలోనే అనేకమంది తమ విమానటికెట్‌లను రద్దుచేసుకోవాల్సి వచ్చింది. శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్టునుంచి భారత్‌కువస్తోన్న ఓవిమానం టేకాఫ్‌కు కొద్ది సేపటి ముందు భారతీయ ప్రయాణికులు దిగిపో యారని సమాచారం. ఈ నేపథ్యంలో విమానం 3 గంటలు ఆలస్యంగా నడిచిందంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తనపెళ్లి కోసం చేయాల్సిన ప్రయా ణాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందంటూ మరో వ్యక్తి పోస్టు పెట్టినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి.



# ఏడు యుద్ధాలను ఆపా!

## నాకు నోబెల్ ఇవ్వాల్సిందే

### డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటన

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాట పాడారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక ఏడు యుద్ధాలను ఆపినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలన్నారు. న్యూయార్క్‌లో కార్నర్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకుడు ఇచ్చిన విందులో పాల్గొన్న ట్రంప్ 60 శాతం యుద్ధాలను వాణిజ్యంతోనే ఆపానని చెప్పారు. "ప్రపంచ వేదికపై తాము ఎన్నో గొప్ప పనులు చేస్తున్నాం. శాంతి ఒప్పందాలను కుదిరేలా చేస్తున్నాం. అనేక యుద్ధాలను ఆపేస్తున్నాం. ముఖ్యంగా భారత్- పాక్ ఉద్రిక్తతలను, థాయిలాండ్- కాంబోడియా, ఆర్మేనియా -అజర్‌బైజాన్, కొసావో-సెర్బియా, ఇజ్రాయెల్-ఇరాన్, ఈజిప్ట్-ఇథియోపియా, రువాండా-కాంగో యుద్ధాలను ఆపాము" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. తాను వాణిజ్యాన్ని అడ్డం పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా ఈ 7 పెద్ద యుద్ధాలను ఆపాను. వాటిలో 60 శాతం ఉద్రిక్తతలు అమెరికా వాణిజ్య ఒప్పందాలు చేసుకోదేమోననే భయంతోనే ఆగిపోయాయని వివరించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగితే, నాకు నోబెల్ శాంతి బహుమతి కచ్చితంగా వస్తుందని చాలా మంది చెప్పారు. అది సరే కానీ, మిగతా ఏడు యుద్ధాల సంగతేంటి? అని ప్రశ్నించారు. తాను ఇప్పటి వరకు ఏడు యుద్ధాలను ఆపాను. అందుకైనా నోబెల్ ఇవ్వాలికదా! అని పేర్కొన్నారు. పుతిన్‌తో మంచిసంబంధాలు ఉండటంతో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని సులభంగా నిలువరించవచ్చని తొలుత భావించాను. అయితే అది చాలా సంక్లిష్టంగా ఉందన్నారు. కానీ ఏదో ఒక రీతిలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని తాను భావిస్తున్నానని ట్రంప్ అన్నారు.

# ఎయిర్‌బేస్ తిరిగి ఇవ్వకుంటే అఫ్గాన్‌పై కఠిన చర్యలు: ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, సెప్టెంబర్ 21:** బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి ఇచ్చేయాలని లేని పక్షంలో అఫ్గాన్‌పై కఠిన చర్యలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. న్యూయార్క్‌లో మీడియా సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించారు. బగ్రామ్ ఎయిర్ బేస్ స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గానిస్థాన్‌తో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని, ఒక వేళ వారు అలా చేయకపోతే తాను ఏం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు. బగ్రామ్ ఎయిర్ బేస్‌ను అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అయితే ఎయిర్ బేస్‌ను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా బలగాలను ఆ ప్రాంతానికి పంపుతారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దానికి బదులిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు.

**ఎయిర్‌బేస్ ఇవ్వం... మా జోలికొస్తే దీటుగా బదులిస్తాం: తాలిబన్లు**

బగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్‌ను తాలిబన్లు తీవ్రంగా తిరస్కరించారు. కాబూల్‌లో ఆదివారంనాడు అఫ్గన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఫసిహుద్దీన్ ఫిత్రాత్ 'ఎయిర్‌బేస్ తిరిగివ్వడం సాధ్యం కాదు, అఫ్గనిస్తాన్ పూర్తిగా స్వతంత్ర దేశం. ఏ విదేశీ శక్తిపైనా ఆధారపడదు. తామెలాంటి బెదిరింపులకు, దురాక్రమణదారులకు భయపడం. కాదని, ఎవరైనా తమ జోలికొస్తే దీటుగా బదులిస్తాం' అని హెచ్చరించారు.



# గాజాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులు

## రెసిడెన్షియల్‌కాంప్లెక్స్‌పై దాడిలో 34 మంది మృతి

**గాజా సిటీ, సెప్టెంబరు 21:** ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న గాజా దాడుల్లో తాజాగా 34 మంది చనిపోయారు. రాత్రివేళల్లో జరిపిన దాడుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఓవైపు ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరగనున్న సందర్భంలోనే ఈ దాడులుజరిగాయి. ప్రపంచంలోని 140కిపైగా దేశాలు పాలస్తీనాను గుర్తిస్తామనిప్రకటించినప్పటికీ ఇజ్రాయెల్ మొండిగా తన దాడులు కొనసాగిస్తూనే ఉంది. షిఫా ఆసుపత్రిలో మొత్తం 14 మంది చనిపోయారని, రాత్రి వేళ జరిగిన దాడుల్లోనే ఎక్కువమంది చనిపోతున్నారు. గాజా దక్షిణ భాగంలో ఒక రెసిడెన్షియల్ బ్లాక్‌పై జరిగిన దాడిలో పౌరులు మరణించినట్లు ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది చెపుతున్నారు. ఈ వారంలో ప్రారంభించిన ఇజ్రాయెల్ ఆపరేషన్ మరింతగా పెరుగుతూ పోతోంది మధ్యప్రాచ్యంలో మరింతగా ఉద్రిక్తతలకకు దారితీస్తోంది. కాల్పుల విరమణ అనేది ఇప్పట్లో సాధ్యం కాదన్న అంశం తేటతెల్లం అవుతోంది. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేంతవరకూ తమ దాడులు ఆగవని, పాలస్తీనియన్లు ఆప్రాంతం నుంచి వెళ్లిపోవాలని పిలుపునిస్తోంది. ఈ దాడులు మరికొన్ని నెలలపాటు కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రకటించింది. యూఎన్ సమావేశాలు 23నుంచి ప్రారంభం అవుతున్నాయి. అగ్రరాజ్యాలు యుకె, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా, మాల్టా, బెల్జియం, లగ్జెంబర్గ్, పోర్చుగల్ దాడులు కొనసాగిస్తామని చెపుతున్నారు. ఇప్పటివరకూ జరిగిన దాడుల్లో 65 వేల మంది చనిపోయారు. 90శాతం జనాభాకు మానవతా సాయం కూడా అందడంలేదని తెలుస్తోంది.

# హెచ్1బి వీసాలవల్ల అమెరికన్లలో పెరుగుతున్న నిరుద్యోగం

## కొలువులన్నీ విదేశీ ఉద్యోగులకే పోతున్నాయని వైట్‌హౌస్ వెల్లడి

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** హెచ్‌వన్‌బి వీసాలు దుర్వినియోగాన్ని అరికట్టేందుకే వీసా దరఖాస్తు రుసుం పెంచడం జరిగిందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. హెచ్‌వన్‌బి వీసాలు 2003లో 32 శాతం వరకూ పెరిగితే ఇటీవలి కాలంలో 65 శాతానికి చేరాయి. దీనివల్ల అమెరికా పౌరుల్లో నిరుద్యోగం పెరుగు తోందని, హెచ్‌వన్‌బి వీసాల దుర్వినియోగంతో అమెరికా పౌరులకంటే విదేశీయులు తక్కువ జీతాలకే రావడంవల్ల తమ పౌరులకు అన్యాయం జరుగుతోందన్న భావన పెరిగిందని, అందుకోసమే లక్షడాలర్ల ఫీజును నిర్ణయించినట్లు చెపుతోంది. కంప్యూటర్ సైన్స్ పట్టభద్రుతుల్లో నిరుద్యోగం 6.1శాతం, కంప్యూటర్ ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో 7.5శాతం నిరుద్యోగం పెరిగిందని, బయాలజీ, చరిత్ర పట్టభద్రులకు అంతకంటే రెట్టింపుస్థాయిలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. విదేశీ స్టెమ్ వర్కర్లు అమెరికాలో 2000 నుంచి 2019 వరకూ చూస్తే రెట్టింపుకంటే ఎక్కువ మంది




ఉన్నారని, అందువల్లనే అమెరికాలో నిరుద్యోగం పెరిగి స్టెమ్ ఉద్యోగులకు ఉపాధిపెరుగుతోందని వైట్‌హౌస్ స్పష్టంచేసింది. మొత్తం 44.5శాతం పెరిగిందని వైట్‌హౌస్ స్పష్టంచేసింది. అమెరికా కంపెనీలు ఇపుడు హెచ్‌వన్‌బి వర్కర్ల స్థానంలో అమెరికా ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ఇదొక శుభపరిణామం అని అన్నారు. ఒక కంపెనీ 5189 మంది హెచ్‌వన్‌బి వర్కర్లను 2025లో ఆమోదిస్తే అదే కంపెనీ ఈ ఏడాది 16 వేల మంది ఉద్యోగులను తొలగించిందని మరో కంపెనీ 1698మంది హెచ్‌వన్‌బి వర్కర్లకు ఆమోదం తెలిపితే 2400 మంది అమెరికా ఉద్యోగులను ఒరెగాన్‌లోని కంపెనీ తొలగించిందని గుర్తుచేసారు. మూడో కంపెనీ కూడా 2022నుంచి 27వేల మంది ఉద్యోగులను తొలగించిందని, ఈ కంపెనీకి 25,075 మందికి హెచ్‌వన్‌బి అప్రూవల్ ఇచ్చిందన్నారు. మరో కంపెనీ 1000 మందికిపైగా అమెరికన్ ఉద్యోగులను తొలగించిందని, 1137 హెచ్‌వన్‌బి అప్రూవల్స్ తీసుకుందని వైట్‌హౌస్ తెలిపింది. అమెరికాఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ అన్న తమ ధృఢసంకల్పానికి అనుగుణంగానే ఈనిర్ణయం తీసుకున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి అమెరికాలో జన్మించిన వారికి ఉద్యోగాలు లభిస్తున్నాయని, అదే బైడెన్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో అన్ని ఉద్యోగాలు విదేశీ వర్కర్లకే కేటాయించారని గుర్తుచేసింది. విదేశీ జమల్లో కూడా 71 నుంచి 72శాతం భారతీయులకే వెళుతున్నట్లు గుర్తించామన్నారు. అందువల్లనే హెచ్1బి వీసా ఫీజులను లక్ష డాలర్లకు పెంచకపతప్పలేదని వైట్‌హౌస్ వివరణ ఇచ్చింది.

# శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి

## అటార్నీ జనరల్ పామ్ బోండీకి ట్రంప్ రహస్య సందేశం!

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్ వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు. అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్ బోండీతో ట్రంప్ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేం. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. మాజీ ఎఫ్‌బిఐ డైరెక్టర్ జేమ్స్ కోమీ, కాలిఫోర్నియా డెమోక్రటిక్ సెనెటర్ ఆడమ్ షిఫ్, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌కు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్లుగా ఉంది. ట్రంప్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టిఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీని గురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా ఆమె అద్భుతంగా పనిచేస్తోందన్నారు. కానీ, తన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు వర్జీనియాలోని లిండ్సే హాలిగాన్ వంటి ప్రాసిక్యూటర్ అవసరమని అభిప్రాయపడ్డారు. ఆమెను యుఎస్ అటార్నీగా నామినేట్ చేస్తానని ప్రకటించారు. లిండ్సే అందరికీ సమాన న్యాయం చేస్తారని వ్యాఖ్యానించారు.

# కాశ్మీర్‌లోనూ గాజా పరిస్థితులే

## మళ్లీ నోరు పారేసుకున్న పాక్ ప్రధాని

**లండన్, సెప్టెంబరు 21:** పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరో కాశ్మీర్‌పై విషయం కక్కారు. గాజాలో పరిస్థితే కాశ్మీర్‌లోనూ ఉందని అక్కసు వెళ్లగక్కారు. కశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే భారత్- పాక్ మధ్య ద్వైపాక్షి క సంబంధాలు సాధారణ స్థితికివస్తాయని అన్నారు. లండన్‌లో పాక్ జాతీయు లను ఉద్దేశించి మాట్లాడుతూ ఈవివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇరుప్రాం తాల్లో శాంతిస్థాపనకు భారత్ చొరవ చూపాల్సి ఉంటుందన్నారు. "భారత్- పాక్ ఇరుగుపొరుగు దేశాలు. కలిసిమెలిసి సహజీవనం సాగించాల్సి ఉంటుంది. అయితే కశ్మీర్ అంశం పరిష్కారమయ్యేంత వరకూ ఇరుదేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యం కాదు. కశ్మీర్ ప్రజల రక్తం వృథా కారాదు" అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశం పరిష్కారం కాకుండా ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పవచ్చని ఎవరైనా నమ్మితే వాళ్లు ఫూల్స్ ప్యారడైజ్‌లో విహరిస్తున్నట్టేనని పేర్కొన్నారు. కశ్మీర్ సమస్యపై నాలుగు యుద్ధాలు చేశామని, ఇందుకోసం లక్షలాది డాలర్లు ధార పోసామని, ఆనిధులను పాకిస్థాన్ ప్రజలఅభివృద్ధి, అభ్యుదయానికి ఉపయో గించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు. పొరుగుదేశానికి సహకరించడానికి బదులు పోరాట వైఖరినే ఇండియా ప్రదర్శిస్తోందని తప్పుపట్టారు. మనం శాంతిగా జీవనం సాగించాలా, పోరాటం కొనసాగించాలా? అయితే పరస్పర ప్రేమ, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే మన అభిమతం అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశంపై మాట్లాడుతూనే గాజాలో ఇజ్రాయెల్-హమాస్

# ఇక దేశవ్యాప్తంగా 'సర్' : ఇసి అలర్ట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** బీహార్‌లో చేపట్టినట్లే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. అక్టోబర్- నవంబర్ మాసాల్లో చేపట్టనున్నట్లు సంకేతాలిస్తూ, ఈ నెల 30లోగా సన్నద్ధం కావాలని ఈ మేరకు అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఇసి ఆదేశాలిచ్చింది. పుట్టిన స్థలం రికార్డులను పరిశీలించి ఓటరు జాబితా నుంచి అక్రమ విదేశీ వలసదారులను తప్పించడం ఎస్‌ఐఆర్ ప్రధాన లక్ష్యం. కేంద్ర ఎన్నికల సంఘం అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఇటీవల రాష్ట్రాలు, కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించింది. రాబోయే 10-15 రోజుల్లో ఎస్‌ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఇసి ఆదేశాలిచ్చింది. ఈ నెల 30 తేదీ లోపు చివరిసారిగా నిర్వహించిన ఎస్‌ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని పేర్కొంది. గత ఎస్‌ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సిఇఒలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరి సారిగా 2008లో ఎస్‌ఐఆర్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లోచివరిసారిగా ఎస్‌ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్‌ఐఆర్ 2002-04 మధ్య జరిగింది. బీహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్ నిర్వహించ నన్నట్టు ఇసి ఇటీవల ప్రకటించింది. 2026లో అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్

# 53వేల ప్యూన్‌పోస్టులకు 25 లక్షల దరఖాస్తులు



## రాజస్థాన్‌లో పెరుగుతున్న నిరుద్యోగం

**జైపూర్; సెప్టెంబరు 21:** దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుంది. చదువుకు తగిన జాబ్ రాకపోవడంతో ఏదో ఒక జాబ్‌లో సెటిలవ్వాలన్న ధోరణిలోకి వచ్చేస్తున్నారు. రాజస్థాన్‌లో ఇటీవల ప్యూన్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌చూస్తే నివ్వెరపోవాల్సిందే. మొత్తం 53,479 ప్యూన్ పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 24.76 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ పోస్టులకు టెన్త్ అర్హత కాగా డిగ్రీ/బీటెక్, ఎంఎస్సీ, ఎంబీఏ, లా, పీహెచ్‌డీలు చేసిన వాళ్లే ఎక్కువగా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ప్యూన్ పోస్టుల కోసం సుమారు 25 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2018 నుంచి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. ఇంకా సక్సెస్ కాలేకపోయాను. కనీసం ప్యూన్ జాబ్ వచ్చినా కూడా నిరుద్యోగిగా ఉండే బాధ తప్పుతుందని జైపూర్‌లోని గోపాలపుర ప్రాంతంలో కోచింగ్ తీసుకుంటున్న కమల్ కిశోర్ తెలిపారు. తాను ఎంఏ, బిఇడి పూర్తి చేశానని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగం రావడం అంటే జీవితానికి భద్రతఅన్నట్లే ప్యూన్‌గా నీళ్లు ఇవ్వడమైనా సరే ఏ అవకాశాన్ని కోల్పోవద్దని భావించామని పిజి పూర్తి చేసిన తనూజా యాదవ్, ఎంఎ, బిఇడి పూర్తిచేసిన సుమిత్రా చౌదరి అభిప్రాయపడ్డారు. ప్యూన్ పోస్టుల కోసం చివరి ఐదు గంటల్లోనే దాదాపు 1.11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే ప్రతి ఆరు సెకన్లకు ఒక అప్లికేషన్ నమోదైంది. ఇంత భారీ ట్రాఫిక్ కారణంగా సైట్ తరచూ క్రాష్ అయ్యింది. దీనివల్ల అప్లికేషన్ ప్రక్రియలో పలువురు సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. కొందరి డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాలేవు. దీంతో అప్లికేషన్ గడువును పొడిగించాలని పలువురు నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను వేడుకుంటున్నారు. చిన్న చిన్న పోస్టులకు లక్షల్లో దరఖాస్తులు రావడం రాజస్థాన్‌లో ఇదే తొలిసారి ఏమీ కాదు. గతంలో 2399 ఫారెస్ట్ గార్డు పోస్టుల కోసం దాదాపు 22 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఇదిలా ఉంటే, ప్రస్తుతం రాజస్థాన్‌లో అధికారిక లెక్కల ప్రకారం 18 లక్షల నిరుద్యోగులు రిజిస్టరయ్యారు. అయితే మొత్తం నిరుద్యోగుల సంఖ్య 35 లక్షల వరకు ఉండొచ్చని అంచనా.

# సంక్షిప్తంగా..

## వాణిజ్య ఒప్పందం చర్చలకోసం అమెరికాకు కేంద్ర మంత్రి గోయల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు తిరిగి ఊపందుకున్నాయి. ఈ ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేసే లక్ష్యంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం అమెరికాలో పర్యటించనుంది. ఈ నెల 22న ఈ బృందం అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయానికి చెందిన అధికారులు భారతదేశానికి వచ్చి చర్చలు జరిపిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబరు 16న అమెరికా చీఫ్ నెగోషియేటర్ బ్రెండన్ లించ్ నేతృత్వంలోని బృందం ఢిల్లీలో పర్యటించింది. భారత వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## అసోం రైఫిల్స్ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి: ఇద్దరు మృతి

**ఇంఫాల్,సెప్టెంబరు 21:** మణిపూర్‌లో అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఒక వాహనంలో ఉన్న వ్యక్తులు భద్రతా సిబ్బంది కాన్వాయ్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఇద్దరు జవాన్లు మరణించారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఇటీవల ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటించిన రోడ్డు మార్గంలో ఈ సంఘటన జరిగింది. ఇంఫాల్ శివారులోని జాతీయ రహదారిపై వెళ్తున్న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై మెరుపు దాడి జరిగింది. ఒక వ్యాన్‌లో వచ్చిన వ్యక్తులు గన్స్‌తో కాల్పులు జరిపి పారిపోయారు. అస్సాం రైఫిల్స్‌కు చెందిన నాయిబ్ సుబేదార్ శ్యామ్ గురుంగ్, రైఫిల్‌మ్యాన్ రంజిత్ సింగ్ కశ్యప్ ఈ కాల్పుల్లో మరణించారు. మరో ఐదుగురు జవాన్లు గాయపడ్డారు. వారిని ఇంఫాల్‌లోని రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ కాల్పులకు సంబంధించి మణిపూర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది శనివారం అదుపులోకి తీసుకున్నారు.

## నిషేధిత ఎల్టీటిఇ పునరుద్ధరణకు శ్రీలంక మహిళ కుట్రలు




**చెన్నై, సెప్టెంబరు 21:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఎల్టీటీఇ పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సిఐడి అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. నిషేధిత ఎల్టీటీఇ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి.

## సాధారణ సంబంధాలకు కాశ్మీర్ సమస్యే ప్రధాన అవరోధం



**లండన్, సెప్టెంబరు 21:** కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించకుండా భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యమవుతాయని ఎవరైనా అనుకుంటే, అది పగటి కలలు కనడమే అవుతుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే ముందు లండన్‌లో ఆయన ప్రవాస పాకిస్థానీలతో జరిగిన సమావేశంలో మాట్లాడిన షరీఫ్ ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలంటే కశ్మీర్ అంశాన్ని తేల్చాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్ పొరుగు దేశాలు. మనం కలిసే జీవించాలి. కానీ కశ్మీరీ ప్రజల త్యాగాలు వృథా కారాదు. వారి రక్తం ప్రవహిస్తున్నంత కాలం శాంతి సాధ్యం కాదు. భారత్ సహకరించే ధోరణిలో కాకుండా యుద్ధ వైఖరితో వ్యవహరిస్తోందని షెహబాజ్ విమర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై అంతర్జాతీయ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో భారత్‌తో జరిగిన నాలుగు యుద్ధాల వల్ల తమ దేశం బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోయిందని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేసి ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు.

22-09pg6exHMNWJQE 10_22-09pg6exHMNWJQE.qxd 9/22/2025 12:02 AM Page 1





రాహు, కేతు దోష నివారణ మండపం వద్ద భక్తుల నిరీక్షణ

# మహాలయ అమావాస్య... శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తజనం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మహాలయ అమావాస్య. ఆదివారం రావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం కిటకిట లాడింది. పితృదేవతలకు తర్పణాలు విడవటానికి సువర్ణముఖి తీరం చాలదన్నట్లు మారింది. పరిమిత అర్చకులతో వచ్చిన జనం తల్లడిల్లి పోయారు. దీనికి తోడు ఎండదడ పుట్టించింది. 'దేశ నలుమూలల నుంచి శివభక్తులు స్వామి అమ్మవార్ల పూజల కోసం ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహు, కేతు దోష నివారణ పూజల కోసం అమావాస్య రోజులు పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు ఆదివారం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు వేసవి ఎండలకు మించి ఎండలు దడపుట్టిస్తున్నా లెక్కచేయక కదలి వచ్చారు. దాంతో ఆలయంలో ఎటు చూసినా శివనామస్మరణతో పునీతమైంది. రాహు, కేతు దోష నివారణ పూజల కోసం బారులు తీరారు. ఓ వైపు వేసవిని మరిపిస్తూ ఎండలు దడపుట్టిస్తుండగా, మహాళయ అమావాస్య సందర్భంగా తరలి వచ్చిన జనంతో ఆలయం కిటకిట లాడింది. దళారులు తమ ఇష్టారాజ్యంగా దండుకోగా జేబు దొంగలు తమ చేతి లాఘవంతో భక్తుల డబ్బులను దండుకున్నారు.

## నేల తల్లి ఈనిండా అన్నట్లు...

ఆదివారం అమావాస్య. అది మహాళయ అమావాస్య కావటంతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నేల తల్లి ఈనింద అన్నట్లు భక్తులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. అమావాస్య సందర్భంగా భక్తులు కదలి వస్తారనే ముందస్తు సమాచారంతో ఆలయ ఈవో డి.బాపిరెడ్డి ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికి భక్తులకు ఇబ్బందులు పడ్డారు.

# సామాజిక సేవా కార్యక్రమాలతో టీం తారక్ ట్రస్టును బలోపేతం చేస్తాం!

### ట్రస్ట్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా బొల్లు గోవర్ధన్‌రెడ్డి



**పామిడి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూనే టీం తారక్ ట్రస్టును బలోపేతం చేస్తామని ఆ ట్రస్టు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బొల్లు గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. టీం తారక్ ట్రస్టు అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా పామిడి పట్టణానికి చెందిన టీడీపీ యువనాయకుడు బొల్లు గోవర్ధన్‌రెడ్డి ఎన్నికవ్వగా తన ఎన్నికకు సంబంధించి ఆ ట్రస్టు జిల్లా అధ్యక్షుడు నరేంద్రచౌదరి అందించిన నియామక ఉత్తర్వులను ఆదివారం ఆయన పత్రికలకు విడుదల చేశారు. ఈసందర్భంగా బొల్లు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ జాతీయ ఉత్తమ నటుడుగా అవార్డును అందుకోవటం గర్వించదగ్గ విషయం అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటైన టీం తారక్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులంతా అనేక సామాజిక సేవా కారక్రమాలతో నిరుపేదలకు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలియజేశారు. జూనియర్ ఎన్టీఆర్ మాకు ఆదర్శం అంటూ టీం తారక్ ట్రస్టు అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా ట్రస్టును మరింత బలోపేతం చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని బొల్లు గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు.

# కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్

- భూముల సర్వేకు అధికారుల కసరత్తు
- భారీ పెట్టుబడులతో వస్తున్న పరిశ్రమలు
- కంపెనీల రాకతో ఉపాధి, అభివృద్ధి

**కుప్పం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. కుప్పం ప్రాంతంలో సీఎం చంద్రబాబు చొరవతో వివిధ కంపెనీలు భారీ పెట్టుబడులతో వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే పలు సంస్థలు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ)తో సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కుప ్పం ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయి.
దక్షిణాది రాష్ట్రాలకు కుప్పం నుంచి చక్కటి రోడ్ కనెక్టివిటీ ఉండడంతో పాటు విద్యుత్, నీటి వసతులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ పరిశ్రమల స్థాపనకు పెట్టుబడిదారులు ఉత్సాహం చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా కుప్పం ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో అధికార యంత్రాంగం ఇండస్ట్రియల్ పార్క్‌కు అవసరమైన భూములను గుర్తించేందుకు సర్వే చేపడుతోంది. రామకుప్పం, శాంతిపురం మండలాల పరిధిలో ప్రస్తుతం అధికారులు సర్వే చేపడుతున్నారు.

### రూ.3,908 కోట్ల పెట్టుబడులకు సుముఖం

కుప్పం నియోజకవర్గంలో దాదాపు రూ.3,908 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే సుమారు 12 కంపెనీలు సుముఖత చూపాయి. మరిన్ని పరిశ్రమలు రానున్నాయి. వీటిలో పలు సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు సైతం చేసుకున్నాయి. వీటిలో మదర్ డెయిరీ, అలీప్, ఇ-రాయిస్ మోటార్స్, ఎస్‌విఫ్ సోయా, ఏస్ ఇంటర్నేషల్, శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్, శ్రేష్ట రెన్యూవబుల్స్ వంటి సంస్థలు కోట్లాది రూపాయలను కుప్పంలో పెట్టుబడులు పెట్టనున్నాయి. మదర్ డెయిరీ, ఎస్ ఇంటర్నేషనల్ పరిశ్రమలకు ప్రభుత్వం ఇటీవలే రాయితీలు సైతం ప్రకటించింది. ఈ రెండు సంస్థలే రూ.785 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. పలు పరిశ్రమలకు గుడుపల్లె మండలం పొగురుపల్లి వద్ద ఏపీఐఐసీకి చెందిన 300 ఎకరాల్లో భూములు కేటాయించనున్నట్లు సమాచారం. ఈ పరిశ్రమలు ఏర్పాటైతే స్థానికంగానే యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయంగా కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు రాజును 'ప్రభాతవార్త ప్రతినిధి' సంప్రదించగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు భూసర్వే ప్రారంభించామన్నారు. శాంతిపురం, రామకుప్పం మండలాల్లో భూముల లభ్యత ఏమేర ఉందనే విషయంగా సర్వే జరుగుతోందన్నారు. ఇండస్ట్రియల్ పార్కుకు ఎంత భూములు సేకరించాలనేది ఇంకా నిర్ణయించలేదన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, చిత్రంలో డైరెక్టర్ సత్యనారాయణ


# తిరుపతి ఐఐటీలో ఆర్ట్ ఎగ్జిబిషన్ అదుర్స్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటీ సారథ్యంలో రెండు రోజుల పాటు 'కళాంగిని వేడుక ఆర్ట్ వర్క్ షాప్‌ను' నిర్వహించారు. ఈ కార్యక్రమం సందడిగా మారింది. ఐఐటీలో కొత్తగా ఆర్టిస్టాది ఆర్ట్ క్లబ్‌ను స్థాపించారు. ఈ క్లబ్ సారథ్యంలో పలు సంప్రదాయ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు. రెండు రోజుల పాటు నిర్వహించదలచిన కళాంగిని వేడుక ఉల్లాస పూరిత వాతావరణంలో ఈ కార్యక్రమాలు సాగాయి. ఆదివారం రాత్రి రెండు రోజుల పాటు నిర్వహించిన ఆర్టిస్టుల కళాఖండాలతో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి భానుప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు.
ఈ కార్యక్రమాల్లో ఐఐటీతో పాటు సమీపంలోని ఐసర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తిరుపతికి చెందిన మహిళా ఆర్టిస్టులు రాగిమాను శ్రీదేవి, జి.గాయత్రి దేవి, బత్తుల అర్చన, ఎస్ లావణ్యలు వర్క్‌షాపులో పాల్గొన్నారు. విద్యార్థులకు పెయింటింగ్‌లో మెళుకులవను వివరించారు. ఈ ఆర్టిస్టులు ఫ్లోరల్, సీనరి పాట్ ఆడోర్మెంట్, పేపర్ డెకార్, తదితర అంశాల్లో విద్యార్థిని విద్యార్థులకు టిప్స్ నేర్పటంతో పాటు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో ఫ్యాకల్టీ అడ్వైజర్ పంచేటి జష్ణవ్, ఆర్ట్ క్లబ్ హెడ్ ఆర్పారుబీన్, మెంటర్ రోహాన్, రతన్, క్లబ్ సభ్యులు బియస్ఎన్ కౌశిక్, రిషికేశ్ రెడ్డి, స్వాత్విక్, ఇల్యానం, జి.హర్షవర్ధన్, రూబితా రంగనాథన్, సిద్దార్థ గుంటూరు నాగశ్వేత, శ్రీవర్షిణి, రుతిక, ప్రేక్షిదర్నే, వీరాసాయి సంతోష్, మౌర్య అబ్బాదాసరి, లక్ష్మీ చైతన్య, మేఘ్‌మెహతా పాల్గొన్నారు.




# కాపులపై సవతితల్లి ప్రేమ

**విజయవాడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** దశాబ్దాలుగా కాపు కులస్థుల పట్ల సవతి తల్లి ప్రేమను మాత్రమే చూపుతున్న ప్రభుత్వాలు అంతకంతకు వెనుకబడిపోతున్న తమ సామాజిక వర్గానికి ఇకనన్నా న్యాయం చేయాలని సమధర్మం, సమన్యాయం చేయాలంటూ కాపు రిజర్వేషన్ పోరాట సమితి కోరింది. సమితి రాష్ట్ర చైర్మన్ చనుమల్ల ప్రసాదరావు విజయవాడలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కాపు, బలిజ, ఒంటరి కులాలపై ద్వంద్వ నీతి పాటిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మా ఓట్లు కావాలి కాని ఇప్పటికి మేము ద్వితీయ శ్రేణి పౌరులుగానే వున్నామని వాపోయారు. ఇటు బీసీలకు, అటు ఈడబ్ల్యుఎస్‌లోని ఇతర ఓసీలకు ఇబ్బంది లేకుండా తమ కాపులకు జనాభా దామాషాలో తమకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మాసాబత్తుల శ్రీనివాస్, కన్వీనర్ రావి శ్రీనివాస్, కాపు జేఏసీ నేతలు ముత్యాల రామదాసు, రాయలసేన ఈశ్వర్, కర్రి వెంకటరమణ, ఆలా తారక రామారావు, తోట సాంబశివరావు, యర్రంశెట్టి అంజిబాబు, ఎస్ రాజేశ్వరి, చందు బావన్నారాయణ, వలవల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం

# సెల్యూట్ పోలీసన్నా

- మంత్రి నారా లోకేష్ ట్వీట్

**విజయవాడ,సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ఓ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌కు మంత్రి నారా లోకేష్ సెల్యూట్ చేశారు. పౌర సేవల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పారని ప్రశంసించారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ఎక్స్‌లో ఒక పోస్టు షేర్ చేశారు. కృష్ణా జిల్లా పెనమలూరు ట్రాఫిక్ విభాగంలో వెంకటరత్నం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఓ వైపు తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే... మరోవైపు మానవత హృదయంతో స్పందించారు. చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్తున్న నిరుపేదలైన చిన్నారులను చూసి తల్లడిల్లిపోయారు. వారిని షాపులోకి తీసుకెళ్లి కొత్త చెప్పులు కొనిచ్చారు. అందుకు సంబంధించిన బిల్లును చెల్లించారు. అప్పటివరకు ఎండలో చెప్పులు లేకుండా నడుచుకుంటూ వెళ్లిన పిల్లలు... తమ కాళ్లకు కొత్త చెప్పులు రావడంతో ఆనందంలో మునిగిపోయారు. వెంకటరత్నంకు థాంక్యూ సార్ అని చెప్పారు. అయితే ఈ దృశ్యాలను ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. అయితే ఈ వీడియోపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. "హ్యాట్సాఫ్ వెంకటరత్నం గారు... స్పందించిన మీ మనసుకు సెల్యూట్" అంటూ పోస్టు చేశారు. ఎండనక, వాననక అప్రమత్తంగా ట్రాఫిక్‌ని నియంత్రించే విధి నిర్వహణ... అటెన్షన్, టెన్షన్‌లు ఉన్నా పెనమలూరు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం స్పందించిన తీరుకు హ్యాట్సాఫ్. చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్తున్న స్కూల్ పిల్లలను చూసి తల్లడిల్లిపోయారు. వారందరినీ ఓ చెప్పుల దుకాణానికి తీసుకెళ్లి సరిపడే సైజు చెప్పులు కొనిచ్చారు. చెప్పులు వేసుకుని వెళ్తూ, థాంక్యూ సార్ అని చిన్నారులు బహుమతిగా విసిరిన చిరునవ్వుతో వెంకటరత్నం ముఖంలో వెల్లివిరిసిన సంతృప్తి.. ఎంత గొప్పది! ఇంకెంత అమూల్యమైనది. మీకు సెల్యూట్ వెంకటరత్నం అని లోకేష్ పేర్కొన్నారు. ఇదే వీడియోపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. వెంకటరత్నంకు అభినందనలు తెలి పారు. ఈ మేరకు అనిత ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. పౌర సేవల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పిన ట్రాఫిక్ పోలీస్ వెంకటరత్నంకు అభినందనలు చెప్పారు. పేద పిల్లల కష్టాలను చూసి చలించి మానవత్వంతో స్పందించిన తీరు అభినందనీయమని, ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదంతో రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిస్తున్న పోలీసుల కృషికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు.
విధినిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూనే మానవత్వంతో స్పందించి నిరుపేదలైన చిన్నారులకు తన సొంత డబ్బుతో చెప్పులు కొనివ్వడం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న వెంకటరత్నం రియల్ హీరో అని చెప్పడానికి సందేహం లేదని అన్నారు. వెంకటరత్నం గారు... మీ అమూల్యమైన సేవలకు హ్యాట్సాఫ్... అని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

# విద్యారంగ సమస్యలపై 25న రణభేరి

**కోట,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగ సమస్యపై పోరాటాలు చేయాల్సిన సమయం ఏర్పడుతోందని యూటీఎఫ్ నేత, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం అన్నారు. కోటలోని రెడ్డి కళ్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సదస్సుకు తిరుపతి జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది ఉపాధ్యాయులు తరలివచ్చారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 1991లో ఆనాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ఒక్క మెడికల్ కళాశాలను ప్రవేటు వ్యక్తులకు దారదాత్తం చేశారని ఆరోపణలతో ఆయన నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం పది మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే వాటిని నేటి ప్రభుత్వం ప్రేవేటుపరం చేయడం చూస్తుంటే విద్యారంగం సర్వనాశనం అవుతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పేద విద్యార్దుకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వంలో ఉపాధ్యాయులను సమాజంలో దోషులుగా చీత్రికరించే పని జరుగుతున్నదన్నారు. మరో వైపు ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వానికి మాటల్లో కనిపించే ప్రేమ చేతుల్లో కనిపించటం లేదన్నారు. 12వ పీఆర్సీ కమిషనర్ రాజీనామాచేసి 15 నెలలు గడిచినా మరొకరిని నియమించ లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా నేటి వరకు ఒక్క డీఏ కూడా ఇవ్వలేదన్నారు. సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్‌గా మార్చేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. ఆర్థిక సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులను స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరిచే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. ఈ నెల 25 చలో విజయవాడ పేరుతో రణబేరి మ్రోగించాలని నిర్ణయించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల యూటీఎఫ్ అధ్యక్షుడు ముప్పల మనోహర్, ప్రధాన కార్యదర్శి, భాస్కర్, బోగేశ్వరం, ఇంగిలా మస్తానయ్య, రాజశేఖర్, సురేష్‌కుమార్, ఎస్.ఎస్.నాయుడు, నవకోటీశ్వరరావు జి.వి.రమణ, ముత్యాల రెడ్డి, చలపతి శర్మ, దేవరాల నిర్మల, రామచంద్రయ్య పాల్గొన్నారు.



# గురజాడ అప్పారావుకు జగన్ నివాళి

**విజయవాడ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మహాకవి సంఘ సంస్కర్త గురజాడ అప్పారావును వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్మరించుకున్నారు. గురజాడ జయంతి సందర్భంగా ఆయనకు వైఎస్ జగన్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యానికి వేగుచుక్క, అంధ విశ్వాసాలపై సాహిత్యాన్ని పాశుపతాస్త్రంగా ప్రయోగించి మహిళాభ్యుదయానికి పాటుపడిన సాంఘిక సంస్కర్త గురజాడ అప్పారావు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్నా అని ట్వీట్ చేశారు.

# ఆర్డీటీ పరిరక్షణకు 23 నుంచి ఆందోళనలు

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో:** ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డీటీ పరిరక్షణే ధ్యేయంగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీ నుంచి దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని అఖిల పక్ష కమిటీ నిర్ణయం తీసుకుంది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ ఇచ్చే విషయంలో జరుగుతున్న జాప్యంపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి సాకే హరి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆర్డీటీ పరిరక్షణ అఖిల పక్ష కమిటీ కన్వీనర్‌గా సాకే హరిని ఎంపిక చేసుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బీజేపీ మినహా తెలుగుదేశం, వైసీపీ, సీపీఐ, సీపీఎం తదితర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు, దళిత సంఘాలు, మేధావులు హాజరయ్యారు. ఆర్డీటీ సంస్థను పరిరక్షించడమే ధ్యేయంగా కేంద్ర కార్యాలయాల ముట్టడి, రైల్‌రోకో, జాతీయ రహదారుల దిగ్బంధనం, జిల్లా బంద్, రాష్ట్ర బంద్, ఛలో ఢిల్లీ కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణను ఆందోళనకారులు ప్రకటించారు. ఇందుకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. ఈ సమావేశంలో వైసీపీ పీఏసీ మెంబర్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జనసేన పార్టీ తరుపున చంద్రశేఖర్, సీపీఐ తరుపున మల్లికార్జున, సీపీఎం తరుపున బాలరంగయ్య, కాంగ్రెస్ తరుపున సాకే శంకర్, సీపీఐఎంఎల్ తరుపున వేమన, బీఎస్పీ తరుపున గద్దల నాగభూషణం, ఎమ్మార్పీఎస్ నేత బీసీఆర్. దాస్, కె.పి.నారాయణస్వామి, కుంటిమద్ది ఓబులేసు, సామ్రాట్ మధు, అక్కులప్ప, జనవిజ్ఞాన వేదిక నాయకులు డా.గేయానంద్, ఇమామ్, ఎస్.ఎం.బాషా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక తరుపున కెవి. రమణ, జి.నారాయణరెడ్డి, రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రామచంద్ర, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ తరుపున భానుజ, ఏపీఎస్ ఆర్టీసీ సంఘం నాయకులు ఆనందరాజు, మాల మహానాడు నాయకులు రామాంజినేయులు, పూసల సంఘం నుంచి హనుమంతు, న్యాయ వాదుల సంఘం నుంచి బడా నారాయణరెడ్డి, నరసింహులు, చిన్న ఆంజినేయులు, గోవిందప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతున్న సాకే హరి



శ్రీశైలం రిజర్వాయర్ నుంచి విడుదలవుతున్న నీరు

# కృష్ణమ్మకు వరద ఉధృతి

- శ్రీశైలం డ్యాం 10గేట్లు ఎత్తి సాగర్‌కు నీటివిడుదల
- 883.90 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- జూరాలకు రెండు లక్షల ఇన్‌ఫ్లో వరద పోటు
- 29 గేట్లు ద్వారా దిగువకు నీరు విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** కృష్ణమ్మకు వరద ఉధృతి పెరుగు తున్నది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారింది. వరద క్రమంగా పెరుగుతూ వస్తున్నది. ఆదివారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885 అడుగులకు గాను 883.90 అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070 టీఎంసీలకు 209.5948 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 29,555 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 2,02,739 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 4479 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 65,626 క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 10అడుగులు ఎత్తి 2,75,700 క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 3,41,326 క్యూసెక్కుల వరద నాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది.

### జూరాలకు వరద పోటు

జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలకు జలకళను సంతరించుకున్నది. పాలమూరు వరప్రదాయిని జూరాలకు స్వల్పంగా వరద క్రమంగా పెరుగుతున్నది. ప్రాజెక్టుకు 2,20,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు కాగా, 29 గేట్లు ఎత్తి దిగువకు 2,01,405 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌస్‌కు 24,351 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.786 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 1030, కుడి కాలువకు 580 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా 2,28,835 క్యూసెక్కులుగా అవుట్ ఫ్లో నమోదైంది.

22-9P g7exHMNWJQE 11_22-9P g7exHMNWJQE.qxd 9/22/2025 12:00 AM Page 1



# ప్రతిపక్ష హోదా కోసం చిన్నపిల్లాడిలా మారాం చేస్తున్న జగన్

## చాక్లెట్,బిస్కెట్ కాదు ఇవ్వడానికి: హోం మంత్రి అనిత



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీకి వెళ్ళి అధ్యక్షా అనాలని అందరికీ కల ఉంటుంది. జగన్ పుణ్యమా అని వైసీపీలో గెలిచిన ఎంఎల్ఏలను దురదృష్టం వెంటాడు తోందని హోం మినిస్టర్ వంగలపూడి అనిత తెలిపారు. అసెంబ్లీకి వెళ్ళే అవకాశం జగన్ ఎంఎల్ఏలకు ఇవ్వకపోవడం దురదృష్టం అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక జగన్‌కి ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి. ప్రతిపక్ష హోదా ఇచ్చే సీట్లు రాలేదు కాబట్టి పులివెందుల ఎంఎల్ఏగా జగన్ అసెంబ్లీకి రావాలి అని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నాడు. ప్రతిపక్ష హోదా చాక్లెట్టో,బిస్కెట్టో కాదు అని మంత్రి అనిత పేర్కొంది.ఇక,గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో చంద్రబాబును అవమానిస్తే ఆయన వాకౌట్‌చేసి వెళ్ళిపోయారు అని వంగలపూడి అనిత గుర్తుచేసింది. టీడీపి ఎంఎల్ఏలను అసెంబ్లీకి వెళ్ళొద్దని చంద్రబాబు చెప్పలేదు. తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏలు గత ప్రభుత్వంలో అసెంబ్లీకి వచ్చి పోరాటం చేశారు. జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసీపీ ఎంఎల్ఏలను అసెంబ్లీకి పంపాలి కదా అని సూచించింది. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగలేదు. 11 మంది రాజీనామా చేసి వెళ్తే నష్టమేమీ లేదు. ఉప ఎన్నికల్లో ఉన్నవాళ్లు కూడా ఓడిపోతారని చెప్పుకొచ్చింది. ఇక లిక్కర్ స్కాంపై విచారణ జరుగుతుంది. విచారణ పూర్తైన తర్వాత లిక్కర్ స్కాంపై మాట్లాడుతామని మంత్రి వంగలపూడి అనిత వెల్లడించింది.

# భూమన అండతోనే దొంగతనం: మంత్రి లోకేష్



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో టిడిపి పరకామణి నుంచి రూ.వంద కోట్లు దోచుకున్న ఘటనలో తాడేపల్లి ప్యాలెస్‌కూ వాటాలు అందాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అప్పటి తితిదే బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డే ఆ వాటా సొమ్మును తాడేపల్లి ప్యాలెస్‌కు చేర్చారని నిందితులు ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారని పేర్కొన్నారు. భూమన అండదండలతనే పరకామణిలో దొంగలు పడ్డారని ఎక్స్ వేదికగా శనివారం దుయ్యబట్టారు.'భక్తులు ముడుపులు కట్టి,హుండీలో వేసిన కానుకల్ని రవికుమార్ అనే ఉద్యోగి దోచుకొని రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టారు. అప్పట్లో భూమన మనుషులు ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయాలని ప్రయత్నించారు. గనులు,భూములు, అడవులు, ఇలా వేటినీ వదలని జేగ్యాంగ్ చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు' అని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారు గుడిని, గుడిలోని హుండీని దోచేసిన పాపాల వైకాపా పాలకుడు జగన్,ఆయన గ్యాంగ్ పాపం పండిందని లోకేష్ హెచ్చరించారు. ఇప్పుడు పరకామణి వీడియోలు బయటపడ్డాయి. రేపు నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారు. అధికారం అండతో వారు చేయని అపచారం లేదు. భక్తులు మహాప్రసాదంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేశారు. అన్న ప్రసాదం నాణ్యత దెబ్బతింది. సామాన్యులకు శ్రీవారి దర్శనం దూరం చేశారు. శ్రీవారికి అపచారం చేయద్దని చంద్రబాబు బలిమాలినా జగన్ వినలేదు'అని లోకేష్ పేర్కొన్నారు. పరకామణిలో నగదు దొంగిలిస్తున్న వీడియోల్ని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మాటలయుద్ధంగా మారిన తిరుమల పరకామణి కేసు

## హైకోర్టు ఆదేశించినా ఆగని దూషణలు

**తిరుపతి,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు ఎంతో విశ్వాసంతో సమర్పించే కానుకలు లెక్కించే పరకామణిలో విదేశీ కరెన్సీ నాణేల చోరీ కేసు పునర్విచారణకు హైకోర్టు ధర్మాసనం ఆదేశించినా చేయకుండా లోక్‌అదాలత్‌తో రాజీచేయడమేంటని మండిపడ్డారు. అంతేగాక ఈ కేసులో అప్పటి టిటిడి బోర్డుకు, ఓ ఉన్నతాధికారికి ప్రమేయం ఉందని, వారంతా జైలుకెళ్లక తప్పదని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఈ కేసును సిఐడికి



### సిబిఐతో విచారణ చేయాలంటూ భూమన సవాల్

### జైలుతప్పదంటున్న బోర్డు సభ్యుడు భాను



అప్పగిస్తూ హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు విచారణ చేపట్టనున్న తరుణంలో రాజకీయంగా తిరుపతిలో పరకామణి కేసు మంటలురేపుతోంది.

ధమ్ముంటే సిబిఐతో విచారణ చేయించాలని భూమన ఆదివారం సవాల్ విసిరారు. సిఐడితో కాదని సిబిఐతో దర్యాప్తు జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రవికుమార్‌కు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడుల్లో ఆస్తులు ఉన్నాయని వెల్లడించారు. రవికుమార్ కేసులో అప్పటి టిటిడి ఛైర్మన్‌గా తన తప్పిదముంటే ,తన ప్రమేయం ఉంటే అలిపిరి వద్ద తలనరుక్కుంటానని కూడా భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో పరకామణి దొంగతనం కేసులో రవికుమార్ పరిస్థితి ఇప్పుడు ఏం కానుందనేది టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. అయితే ఈ వ్యవహారంలో గత బోర్డులో కొందరికి కోట్లరూపాయల్లో ముట్టాయనేది ప్రస్తుత టిటిడి బోర్డుసభ్యులు భాను ప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి వాదనలు.

రాజకీయంగా దూషణలు ఆగడంలేదు. ఈ ఘటనను గత వైసిపి ప్రభుత్వంలోని ధర్మకర్తల మండలి వెలికితీసిందని, అప్పట్లోనే అతనిపై కేసు నమోదు చేయించి చర్యలు తీసుకున్నా ,దేవుని సొమ్మును కాజేసిన రవికుమార్‌నుండి శ్రీవారికానుకగా ఆయన ఆస్తులు రాసిచ్చారని వైసిపి నేత,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు.గత పదేళ్ళలో నిందితుడుగా ఉన్న రవికుమార్ పరకామణిలో చోరీచేస్తున్నా పట్టించుకోని టిడిపి ప్రభుత్వం,బోర్డు గత 2023లో పరకామణిలో చోరీతో విజిలెన్స్ అధికారి పట్టుకోవడం జరిగిందన్నారు. దీనిపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం, టిటిడి బోర్డు రాద్ధాంతం చేయడమెందుకని భూమన వాదనలు. అయితే ఈ విషయంలో తాజా టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మాత్రం పూర్తి ఆధారాలతో రవికుమార్ పరకామణిలో వందకోట్ల రూపాయలు విలువైన విదేశీ కరెన్సీని దొంగతనం చేస్తే పోలీసు కేసు విచారణ

# పోలవరం ఆలస్యానికి కారణమే చంద్రబాబు

## మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరంపై చంద్రబాబు అవాస్తవాలు చెప్తున్నారు అని మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. చంద్రబాబుకి పోలవరంపై అవగాహనా లోపం ఉందన్నారు. కాఫర్ డ్యాం పూర్తి చేయకుండా డయాఫ్రం వాల్ ఎలా కడతారు? అని ప్రశ్నించారు. పోలవరం మొదలుపెట్టింది మేమే అంటున్నారు. ఇంకేం చెప్తాం.వాళ్ళకు, ఆయనకు చెప్పే వాళ్ళేలేరు. పోలవరమే కాదు, నాగార్జునసాగర్ కూడా చంద్రబాబు కట్టిచ్చినట్లే ఉందని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షంగా మేము మీరు చేసేది తప్పు అంటే ఆయనకు కోపం వస్తుంది అని మాజీ మంత్రి బుగ్గన అన్నారు. ఇక, ఇప్పుడు ప్రభుత్వాన్ని ప్రజల సమస్యలపై మాట్లాడితే కేసులు పెడుతున్నారు అని బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పుకొచ్చారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం లోనే అన్ని పనులు కలిపి ఒకే టెండరు పెట్టారు కానీ చంద్రబాబు మేమే మొదలు పెట్టామని ఇప్పుడు అంటున్నారు. ఏం చెప్పాలి మేము... భూసేకరణ కుడి కాలువకు 2004 నుంచి 2014 వరకు జరిగిపోయింది. 3 లక్షల 67వేల ఎకరాలు భూమిని సేకరించారు. 2014లో కేంద్రకేబినెట్ 23 టీఎంసీల తాగు నీటి కోసం వైజాగ్ ప్లాంట్‌కి ఇచ్చే నీటిని కూడా వదిలేశారా లేదా? అని మాజీ మంత్రి బుగ్గన ప్రశ్నించారు.

# జగన్‌కి శాసనసభా చట్టాలు తెలియవా!

## డి.స్పీకర్ ఆర్.రఘురామకృష్ణరాజు



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి శాసనసభా చట్టాలు తెలియకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆరోపించారుజ.. గతంలో జగన్ ఎంపీగా, ఐదేళ్లు ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా చేశారని ఆయనకు రూల్స్ తెలియకుండా కామెంట్స్ చేస్తారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. భారత రాజ్యాంగం 190(4) చాలా స్పష్టంగా ఉందని తెలిపారు. ఎవరైనా లీవ్ ఆఫ్ ఆబ్సెన్స్ అడగకుండా కంటిన్యూస్‌గా 60రోజుల పాటు సమావేశాలకు హాజరుకాకపోతే శాసనసభ సభ్యత్వానికి, పార్లమెంటు సభ్యత్వానికి అనర్హులు అవుతారని జగన్‌కు తెలియదా అని నిలదీశారు. అసెంబ్లీ రూల్స్ నెట్‌లో ఉంటాయని జగన్ చూసుకోవాలని రఘురామ కృష్ణరాజు హితవు పలికారు. వైసీపీ అధ్యక్షులు, సలహాదారులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ రూల్స్‌ను చూసుకుంటే ఎవరూ ఎవరిని తప్పుదోవ పట్టిస్తున్నారనేది అర్థం అవుతోందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ప్రతిపక్షానికి ఎంత సమయం ఇవ్వాలనేది ఆయా పార్టీల స్ట్రెంత్‌ను బట్టి సమయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రతిరోజూ క్వశ్చన్ అవర్‌లో రెండు ప్రశ్నలు వైసీపీ సభ్యులకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ సభ్యులు ఎవరూ కూడా సభలో ఎందుకు ఉండటంలేదని ప్రశ్నించారు. గత జగన్ ప్రభుత్వంలోని ఐదు సంవత్సరాల్లో ఏపీ అసెంబ్లీ 68, 69 రోజులు మించి ఎందుకు జరగలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రశ్నల వర్షం కురిపించారు.



# మహాలయ అమావాస్యతో కపిలతీర్థంకు తరలివచ్చిన భక్తులు

## పిండప్రదానం తర్పణాలకు తప్పనితోపులాట

## స్వయంగా తిరుపతి ఎస్పీనే క్యూలైన్ల నియంత్రణ

**తిరుపతి,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివారం..ఆపై మహాలయ అమావాస్యఘడియలతో పితృదేవతలకు పిండప్రదానం,తర్పణం వదలడానికి తిరుపతి నగరప్రజలేగాక పరిసరాల చుట్టుపక్కల నుండి ప్రజలు భారీగా కపిలతీర్థం వద్దకు చేరుకున్నారు.ఒక్కసారిగా ఉదయం నుండి ఆ పరిసరాలు భక్తజనంతో నిండిపోయింది. ముందుగానే టిటిడి సేవాభావంతో క్యూలైన్లను ఏర్పాటుచేసింది. అయినా ఈ కార్యక్రమాన్ని కొందరు బయటి అర్చకులు నిర్వహణ చేస్తారు. టిటిడికి ఏ మాత్రం సంబందంలేదు. భారీగా ప్రజలు పిండప్రదానం చేసేందుకు రావడంతో పురోహితులు కూడా అమాంతం తమ ఫీజును రెండువేల రూపాయలు వరకు నిర్ణయించి వసూలుచేశారు. ఉదయం నుండి భారీగా .జనం రావడంతో ఆ పరిసరాలు, కపిలతీర్థం ప్రధాన ప్రవేశద్వారం వద్ద నియంత్రణలేకపోవడంతో జనం తోపులాటకు గురయ్యారు. నామమాత్రంగా పోలీసులు భద్రత ఉన్నా జనాన్ని నియంత్రణ చేయలేకపోయారు. స్వల్పతోపులాట జరగడంతో సిసికెమెరాలు, డ్రోన్‌కెమెరాలద్వారా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి,డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ రామకిశోర్‌లు కపిలతీర్థం వద్దకు చేరుకున్నారు. జనాన్ని క్రమబద్ధీకరించి నియంత్రించారు. దాదాపు ఉదయం 11గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకోవడంతో అఘమేగాలపై స్వయంగా ఎస్పీ సుబ్బరాయుడు చేరుకోవడంతో పరిస్థితి చక్కదిద్దారు. ఆ తరువాత కపిలతీర్థం ప్రధాన ప్రవేశద్వారం వద్ద అడ్డదిడ్డంగా నిలిపివేసిన వాహనాలను అక్కడ నుండి తరలించడంతో కొంత స్థలం కలసివచ్చింది.

**తొక్కిసలాట జరగలేదు:ఎస్పీ సుబ్బరాయుడు**

మహాలయ అమావాస్య సందర్భంగా కపిలతీర్థం వద్ద తొక్కిసలాట జరిగిందని ప్రచారం అబద్ధమని, అలాంటి పరిస్థితి లేదని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అలిపిరి సిఐ రామకిశోర్ తెలిపారు. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మంచిదికాదన్నారు. భారీగా భక్తులు చేరుకోవడంతో ఆలయం వద్ద సరైన పార్కింగ్ లేక భక్తులు క్యూలైన్లో రాక ఇబ్బడిముబ్బడిగా రావడంతో స్వల్పతోపులాట జరగడంతో వెంటనే నియంత్రించారు. భక్తుల భద్రత కోసం, ఆలయాల వద్ద ఆయా సందర్భాలను బట్టి పోలీసు భద్రత కల్పిస్తున్నామని, ప్రజలు కూడా పుకార్లు నమ్మవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించడానికి ,వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

## రైల్వే ఎస్‌డిజిఎం సి.ఎన్.సింగ్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** నీతి,నిజాయితీ,క్రమశిక్షణ వృత్తిపట్ల బాధ్యతలతో పనిచేయాలని దక్షిణమధ్య రైల్వే ఎస్ డి జీ ఎం, సి వి ఓ చేతనసండ్ సింగ్ రైల్వే యంత్రాంగాన్ని కోరారు. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌లో తిరుపతి రేణిగుంట గుంతకల్లు సెక్షన్‌లో విస్తృత తనిఖీలు చేశారు. అనంతరం గుంతకల్లుకు చేరుకొని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.డివిజన్ పరిధిలో అమృత్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన స్టేషన్లలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను,మౌలిక సదుపాయాల కల్పన, ప్రయాణీకుల,ట్రాఫిక్ సౌకర్యాల కల్పన తదితర అంశాలను సమీక్షించారు. రైల్వేలో పనిచేస్తున్న ప్రతి రైల్వే ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించి రైల్వే ప్రతిష్టలను కాపాడాలని కోరారు. అనంతరం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన డివిజనల్ కంట్రోల్ కార్యాలయాన్ని సందర్శించారు. కంట్రోల్ కార్యాలయం పనితీరు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలకు చెందిన విజిలెన్స్ అధికారులు రాకేష్, శివప్రసాద్, రామారావు, హరీష్,ఎస్ ఆర్ షిల్కే, డివిజనల్ ఉన్నతాధికారులు రామక్రిష్ణ,మనోజ్, జిబిఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, డి.సూర్య నారాయణ, చంద్రశేఖర్, సుదర్శన్ రెడ్డి, సందీప్, వీరయ్య,శ్రీనివాస్, మంగాచార్యులు, హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్,ఆకాశ్ కుమార్ జైస్వాల్, అనిల్ కుమార్, లక్ష్మణ్ కె.శ్రీనివాస్,రాజగోపాల్ రెడ్డి, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత

# ఆదిలాబాద్‌లో ఒకే ప్లాట్ ఇద్దరికి రిజిస్ట్రేషన్

## ముగ్గురి అరెస్టు.. సబ్‌రిజిస్ట్రార్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో ఓ ప్లాట్‌ను సబ్‌రిజిస్ట్రార్ ఇద్దరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు సబ్ రిజిస్ట్రార్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. ఆదిలాబాద్ పట్టణం లో మిలింద్ అనే వ్యక్తికి చెందిన ప్లాట్‌ను సబ్‌రిజిస్ట్రార్ అశోక్ మరోవ్యక్తికి రెండో సారి రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న మిలింద్ దీనిపై జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు సబ్‌రిజిస్ట్రార్‌పై కేసు నమోదు కాగా ఇదే కేసులో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వెంకటరమణ, మాజీకౌన్సిలర్ రఘుపతి, రిమ్స్ ఉద్యోగి టెజ్జవార్ సంజీవ్ కుమార్‌ను అరెస్టుచేయగా పరారీలో వున్న అశోక్ కోసం గాలిస్తున్నారు.

# అమెరికా ఆర్థిక టెర్రరిజాన్ని ఎదుర్కోండి

## యువతకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా ట్రంప్ ఆర్థిక టెర్రరిజాన్ని ఎదుర్కోవాలని,ప్రతి పట్టణం లోనూ యువత నిరసన వ్యక్తం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇప్పటికే ట్రంప్ కక్షపూరితంగా మన దేశంపై టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించారని, ఇంకో అడుగు ముందుకేసి మన యువతకు ఉద్యోగ అవకాశాలను దెబ్బదీసి అభద్రతాభావంలోకి నెట్టారని తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికా కంపెనీలకు హెచ్1బి వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని, రాష్ట్రానికి వచ్చి తిరిగి వెళ్ళని వారు త్రిశంకు స్వర్గంలో పడ్డారని తెలిపారు. భారతీయులు పెద్ద సంఖ్యలో అమెరికా, ఆస్ట్రేలియా, కెనెడా, యుకె వంటి దేశాల్లో పనిచేస్తున్నారని ,వారిని చూపి విశ్వగురువుగా మారామని డాంభికాలు పలికిన ప్రధాని ఇప్పుడు విదేశాలపై ఆధారపడటం పెద్ద తప్పయిందని తలపట్టుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి అవకాశ వాదంతో యువతను మభ్య పెట్టలేరని,ఇప్పటికైనా ప్రధాని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని మన ఉద్యోగులకు ఎటువంటి అభద్రత లేకుండా ఆదుకోవాలని, అమెరికాపై ఒత్తిడి తెచ్చి యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. అమెరికా ఆర్థిక టెర్రిజానికి వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన తెలియచేయాలని, రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి యువతకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# కెఎ పాల్‌పై కేసు నమోదు

## లైంగికంగా వేధించాడని బాధిత మహిళ ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ.పాల్ పై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తాను లైంగి కంగా వేధించాడని కెఏ పాల్‌పై బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. దగ్గరగా ఆనుకుని కేఏ పాల్ మాట్లాడాడు అని యువతి ఆరోపించింది. పాల్ ఆఫీసులో పనిచేస్తున్న ఒక యువతి..తనను లైంగికంగా వేధిస్తున్నారని షీ టీమ్స్‌ను ఆశ్రయించింది. దీనికి సంబంధించిన వారి వాట్సాప్ మెసేజ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణపై ఆందోళనలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు



**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ, ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ప్రకటించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సందర్భంగా నందిగామ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఆదివారం విలేకరుల సమావేశం లో బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అరకొరగా అమలు చేస్తూ సూపర్ హిట్ అని చెప్పటం సబబు కాదన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రభుత్వం భరించలేక ప్రైవేటీకరణ చేయటం దుర్మార్గమన్నారు. గతంలో విజయవాడ సిద్దార్థ మెడికల్ కాలేజ్ ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో వుంటే ఆనాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జాతీయకరణ చేసిన చరిత్ర టిడిపి వుంటే, ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయటం సిగ్గుచేటన్నారు. గత వైసిపి ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజ్ సీట్లు అమ్ముకుంటే, కూటమి ప్రభుత్వం ఏకంగా మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయటం హేయమైన చర్య అన్నారు. ఒక పక్క ప్రజారోగ్యం పూర్తిగా కుంటుపడి వాంతులు, విరేచనాలు అవుతున్నా ప్రజాప్రతినిధులకు ఏమాత్రం పట్టడం లేదన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో డయేరియా, వైరల్ జ్వరాలు విజృంభిస్తుంటే నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. ఎ.కొండూరు మండలం లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని కిడ్నీ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదవారికి ఇళ్ల స్థలాలకు రెండు నుండి మూడు సెంట్లు చొప్పున పేద ప్రజలకు ఇస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో పెద్ద ఎత్తున భూసేకరణ చేసి బడా కంపెనీలకు, స్మార్ట్ సిటీలకు కట్టబెడుతూ దోచుకుంటున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కృష్ణా, బుడమేరుకు వస్తున్న వరదల నివారణ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వరదల నుండి ప్రజలను కాపాడటంలో పాలకులు విఫలమవుతున్నారని ధ్వజమెత్తారు. విజయవాడ మహోత్సవాలకు ప్రజాప్రతినిధులు ఎంత ఉత్సాహంగా ఉన్నారో ప్రజాసమస్యల పరిష్కారంలో కూడా అంతే ఉత్సాహంగా వుండాలని కోరారు. గొల్లపూడిలో దేవాలయ భూములలో విజయవాడ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అదే దేవాలయ భూములలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించుకోవటానికి అనుమతులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, ఎన్ సి హెచ్ శ్రీనివాస్, సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, గోపి నాయిక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ప్రత్యేక అధికారుల నియామకం



పెమ్మసాని చంద్రశేఖర్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఒ




దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న విజయవాడ సిపి దంపతులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలలో సేవలందించడానికి షిఫ్ట్ పద్దతిలో పలువురు అధికారులు, సిబ్బందిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**దుర్గమ్మవారికి సిపి పట్టువస్త్రాలు:** దుర్గమ్మవారికి దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ సిపి రాజశేఖర్ బాబు దంపతులు ఆదివారం పట్టువస్త్రాలను సమర్పించారు. వారికి ఇఒ వికె శీనా నాయక్ స్వాగతం పలికి పట్టువస్త్రాలను శ్రీ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం సిపి దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక,ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మసేవలో విఐపిలు:** దుర్గమ్మవారిని ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సిని దర్శకుడు త్రివిక్రం శ్రీనివాస్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి దర్శనం ఉదయం 8 గంటలకు ప్రారంభం:** దుర్గమ్మవారి దర్శనం దసరాల్లో మొదటిరోజు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి 11 వరకు దర్శనాలుంటాయి. రెండవ రోజు నుండి ఉదయం 3 నుండి రాత్రి 11 వరకు దర్శనాలు కొనసాగిస్తారు. మూలా నక్షత్రం రోజు ఉదయం 2 నుండి రాత్రి 12 వరకు దర్శనాలుండే ఏర్పాటు చేశారు. ఈ దసరా ఉత్సవాల్లో అంతరాలయ దర్శనం రద్దు చేశారు.





విద్యుద్దీపాలంకారంలో దేదీప్యమానంగా వెలుగులీనుతున్న రాజగోపురం

# హెచ్-1బి వీసా ఫీజు పెంపు సరైన నిర్ణయం కాదు

## తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచిన నిర్ణయంపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో- అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉందని.. ఇంత భారీగా ఒక్కసారిగా ఫీజు పెంపు చేయడం భారత యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుంద న్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయంలో ఆర్థిక, వ్యాపార పరమైన దుష్పరిణామాలను అర్థం చేసుకునేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు, ఎన్‌ఆర్ఐ నెట్‌వర్కులు ఒకే వేదికపైకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

22-09pg10exH 12 VJA_22-09pg10exH.qxd 9/21/2025 11:07 PM Page 1



# ఆసియా కప్‌లో శ్రీలంక ఆట క్లోజ్

## ఒక్క మ్యాచ్ ఓడినా ఔట్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సూపర్ ఫోర్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ శ్రీలంకను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో, బంగ్లాదేశ్ సూపర్ ఫోర్ గెలిచిన తొలి జట్టుగా అవతరించింది. సూపర్ ఫోర్ కోసం జరిగే మ్యాచ్‌లో ఓడిన ఏ జట్టు అయినా టోర్నమెంట్ నుండి నిష్క్రమించే ప్రమాదం ఉంది. ఒకప్పుడు టైటిల్‌కు పోటీదారుగా పరిగణించబడిన శ్రీలంక ఇప్పుడు ఈ



ముప్పును ఎదుర్కొంటోంది. ఇప్పటికే శ్రీలంక జట్టు క్లిష్టపరిస్థితుల్లో చిక్కుకుపోయింది. 169 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన శ్రీలంక జట్టు గడువుకు ఒక బంతి ముందే మ్యాచ్‌ను కోల్పోయింది. ఈ ఓటమి వారిని టోర్నమెంట్ నుండి నిష్క్రమించే ప్రమాదంలో పడేసింది. శ్రీలంకతో పాటు, సూపర్ 4లో మరో మూడు జట్లు ఉన్నాయి. అంటే ప్రతి ఓటమితో, ఎలిమినేషన్ ముప్పు జట్లపై కొనసాగుతుంది. ముఖ్యంగా శ్రీలంక జట్టుకు మిగిలిన మ్యాచ్‌లు టీమిండియా మరియు పాకిస్తాన్ వంటి బలమైన జట్లతో గట్టి పోటీ ఉండటంతో సూపర్ ఫోర్‌కు గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు. ఈ రెంటిలో ఒక్క మ్యాచ్‌లో ఓడినా శ్రీలంక ఈ టోర్నమెంట్ నుండి వైదొలగాల్సి వస్తుంది. ఇక బంగ్లాదేశ్‌తో ఓటమి పాలైన శ్రీలంక జట్టు ఈ నెల 23న పాకిస్థాన్‌తో తలపడనుంది. పాకిస్తాన్ ప్రదర్శనతో ఈ మ్యాచ్ హోరాహోరీగా ఉంటుందని భావిస్తున్నారు. మరోపక్క,శ్రీలంక ఈ నెల 26న శుక్రవారం భారత్‌తో తలపడ నుంది. శ్రీలంక జట్టు టీమ్ ఇండియా కంటే చాలా బలహీనంగా ఉంది. ఇది లంకేయులకు మరింత సవాలుగా మారింది. కాగా శ్రీలంకతో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంక168 పరుగులు చేసింది. శ్రీలంక తరఫున దాసున్ షనక 64 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత సైఫ్ హసన్ 61, తౌహిద్ హ్రిదోయ్ 58 పరుగులు చేశారు. బంగ్లాదేశ్ చివరి ఓవర్‌లో ఒక బంతి మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ పరిస్థితుల్లో శ్రీలంక సూపర్ ఫోర్‌లో ఎంత వరకూ స్థానం దక్కించుకుంటుందనేది అనుమానమే.




## స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్‌లో

# ప్రపంచ ఛాంపియన్‌గా వెల్‌కుమార్

**న్యూఢిల్లీ:** ప్రపంచ స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్ పురుషుల మారథాన్ స్పీడ్ స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్‌గా ఆనంద్ వెల్‌కుమార్ నిలిచాడు. పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన కొద్ది రోజులకే, భారత్‌కు చెందిన ఆనంద్ వెల్‌కుమార్ ఆదివారం 2025 ప్రపంచ స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 42 కి.మీ మారథాన్ టైటిల్‌ను గెలుచుకుని తన రెండవ బంగారు పతకాన్ని సాధించాడు. రోడ్ ఈవెంట్‌లో అత్యధిక సమయం పాటు జంక్‌ను అధిగమించిన ఆనంద్ మారథాన్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచేందుకు తన కుడి కాలును ముగింపు రేఖకు అడ్డంగా పెట్టి విజయం సాధించాడు. తమిళనాడుకు చెందిన ఈ యువకుడు గత వారం 500 మీటర్లు+డి స్ప్రింట్‌లో కాంస్య పతకాన్ని సాధించడం ద్వారా ప్రపంచ స్పీడ్ స్కేట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత ఆనంద్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు, పురుషుల మారథాన్ టైటిల్‌ను గెలుచుకునే ముందు స్కేటింగ్‌లో భారతదేశపు మొట్టమొదటి ప్రపంచ ఛాంపియన్‌గా గుర్తింపు పొందాడు.

## ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్..

# ముగిసిన భారత్ గ్రీకో-రోమన్ ఆశలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత గ్రీకో-రోమన్ రెజ్లింగ్ జట్టు నిరాశపరిచింది. ముగ్గురు పురుష రెజ్లర్లు ముందుగానే నిష్క్రమించి, రిపీషేజ్‌కు అవకాశం లేకుండా పోయారు. ఆదివారం జరిగిన 63 కిలోల విభాగంలో, సన్నీ కుమార్ అర్హత రౌండ్‌లో 1-3 తేడాతో ఇరాన్‌కు చెందిన అరెఫ్ హోస్సేన్‌ఖౌన్ మొహమ్మది చేతిలో ఓడిపోయాడు. సెమీఫైనల్‌కు ముందే అరెఫ్ హోస్సేన్‌ఖౌన్ మొహమ్మది నిష్క్రమించాడు. దీనితో కుమార్‌కు రిపీషేజ్ అవకాశం లేకుండా పోయింది. అలాగే 67 కిలోల కేటగిరీ రౌండ్ ఆఫ్ 32లో, అనిల్ ఖతార్‌కు చెందిన గాగిక్ ఎంస్నజోయన్ చేతిలో 0-7 తేడాతో ఓడిపోయి అతను కూడా ముందుకు సాగలేకపోయాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో



కరణ్ కాంబోజ్ (87 కిలోలు) అమెరికన్ పేటన్ జాకబ్సన్ చేతిలో 0-8 తేడాతో పరాజయం చెందాడు. జాకబ్సన్ ఫైనల్స్‌కు చేరుకోకపోవడంతో, కాంబోజ్‌కు రెండవ అవకాశం పోయింది. ఇక 97 కిలోల విభాగంలో, నితేష్ రెపిచేజ్ రౌండ్‌లో పోరాడాడు కానీ జార్జియాకు చెందిన జార్జి మెలియా చేతిలో 4-5 తేడాతో ఓడిపోయి ప్రచారాన్ని ముగించాడు. అంతకుముందు, సూరజ్ వశిష్ట్ (60 కిలోలు) క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం ద్వారా ఆశాజనకంగా ఉన్నా కానీ భారత్‌కు చెందిన మిగిలిన పురుష రెజ్లర్లు వారి మ్యాచ్‌లను సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీంతో ఈ ఏడాది ఛాంపియన్‌షిప్‌లో 53 కిలోల విభాగంలో దేశానికి ఏకైక కాంస్య పతకాన్ని అందించిన మహిళగా ఆంటిమ్ పంఘల్ నిలిచింది.

# బిల్లీ జీన్ కింగ్ కప్‌లో ఫైనల్స్‌కు పెగులా, నవారో

**న్యూఢిల్లీ:** గ్రేట్ బ్రిటన్‌పై జెస్సికా పెగులా, ఎమ్మా నవారో సాధించిన పునరాగమన విజయాలు, 2018 తర్వాత షెన్‌జెన్‌లో జరిగిన బిల్లీ జీన్ కింగ్ కప్ ఫైనల్‌కు అమెరికాను పంపాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో నవారో 3-6, 6-4, 6-3 తేడాతో సోనాయ్ కార్తాల్‌పై గట్టి పోటీతో ప్రారంభం కాగా, పెగులా కేటీ బౌల్టర్‌పై 3-6, 6-4, 6-2 తేడాతో విజయం సాధించి అమెరికన్లకు టైను ఖరారు చేసింది. ఈ విజయంతో యుఎస్ఎ రికార్డు స్థాయిలో 31వ సారి తీరిరీ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఏడో ర్యాంక్‌లో ఉన్న పెగులా, 18వ ర్యాంక్‌లో ఉన్న నవారో వారి వారి సింగిల్స్ మ్యాచ్‌లలో భారీ ఫేవరెట్‌లుగా పరిగణించబడ్డారు. ఇక ప్రపంచ ర్యాంక్‌లో 55వ స్థానంలో ఉన్న బౌల్టర్, బిజెకె కప్ సింగిల్స్ మ్యాచ్‌లలో 146 విజయ, ఓటముల రికార్డును, మరియు పెగులాపై 10 హెడ్‌టుహెడ్ రికార్డును కలిగి ఉంది. 29 ఏళ్ల బ్రిటన్ అద్భుతమైన ఆరంభాన్ని ప్రారంభించి పెగులాపై రెండుసార్లు 36 నిమిషాల్లో ఒక సెట్ ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ జంట సెకనులో బ్రేక్‌లు ఇచ్చిపుచ్చుకున్నారు,



తర్వాత పెగులా మరో ఆధిక్యాన్ని సాధించి మ్యాచ్‌ను సమం చేసింది. బౌల్టర్ దోషాల సంఖ్య పెరగడంతో, పెగులా 5-2తో ఆధిక్యంలోకి వెళ్లి సెమీఫైనల్‌ను నిర్ణయాత్మకంగా మార్చుకుని కేవలం రెండు గంటల్లోనే ముగించింది. మొదటి సెట్‌లో ఐదు సర్వ్ బ్రేక్‌లు వచ్చినా 37 నిమిషాల్లోనే ఒక సెట్ ఆధిక్యాన్ని సాధించడంతో కార్తాల్ తన ప్రయోజనాన్ని పదిలం చేసుకోగలిగింది.

# లావర్ కప్‌లో అల్కరాజ్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** లావర్ కప్ 2025లో అల్కరాజ్ సంచలన ఓటమి చెందాడు. ప్రపంచంలో ఐదవ ర్యాంక్‌లో ఉన్న ఫ్రిట్జ్, ఈ సంవత్సరం వింబుల్డన్‌లో జరిగిన సెమీఫైనల్స్‌తో సహా మునుపటి మూడు పరాజయాల తర్వాత స్పానిష్ సూపర్ స్టార్‌పై ఆదివారం తన తొలి విజయాన్ని సాధించాడు. లావర్ కప్‌లో నాలుగు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేయడంతో, అమెరికన్ టేలర్ ఫ్రిట్జ్ 6-3, 6-2 తేడాతో ప్రపంచ నంబర్ వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించి ప్రపంచ టెన్నిస్ ఈవెంట్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. మొదటి సెట్‌లో ఒకసారి, రెండవ సెట్‌లో రెండుసార్లు అల్కరాజ్‌ను బ్రేక్



చేసి, అతను ఎదుర్కొన్న రెండు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నాడు. ఇక ఆస్ట్రేలియన్ అలెక్స్ డి మినార్, అర్జెంటీనాకు చెందిన ఫ్రాన్సిస్కో సెరుండోలో సింగిల్స్ విజయాలను జోడించారు. అలాగే డి మినార్ అలెక్స్ మిచెల్సెన్‌తో జతకట్టి డబుల్స్‌ను గెలుచుకున్నాడు, కెప్టెన్ ఆండ్రీ అగస్సీ జట్టు టీమ్ యూరప్‌పై 9-3 ఆధిక్యాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో రెండు పాయింట్ల విలువైన విజయాలతో, టీమ్ వరల్డ్ ఆస్ట్రేలియన్ డి మినౌర్ 6-1, 6-4 తేడాతో ప్రపంచ మూడో నంబర్ జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై విజయం సాధించడంతో సమం చేసింది. ఆ తర్వాత అర్జెంటీనాకు చెందిన సెరుండోలో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూన్‌ను 6-3, 7-6(5)తో ఓడించాడు.

# చైనా మాస్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** 2025 చైనా మాస్టర్స్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ ఈ సీజన్‌లో రెండోసారి ఓటమి చెంది రన్నరప్‌తో సరిపెట్టారు. ఆదివారం షెన్‌జెన్ అరీనాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ 7వ ర్యాంక్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, టాప్‌సీడ్ కొరియా జంట కిమ్ వాన్ హో-సియో సుంగ్ జే చేతిలో 45 నిమిషాల్లో 19-21, 15-21 తేడాతో ఓడిపోయింది.



తొలి గేమ్‌లో భారత జట్టు బలంగా ఆడటంతోు 14-7తో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత కొరియన్లు వరుసగా ఐదు పాయింట్లు గెలుచుకుని స్కోరును 15తో సమం చేశారు. సాత్విక్-చిరాగ్ జంట కీలక సమయాల్లో నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడింది. రెండవ గేమ్‌లో, భారత జట్టు 8-6తో ఆధిక్యంలో బలంగా ఆడింది. కానీ కొరియన్లు స్థిరంగా ఉండి త్వరగా వారిపై నియంత్రణ సాధించి స్థిరమైన ఆటతో మ్యాచ్‌ను ముగించగలిగారు. భారత జంట సాత్విక్-చిరాగ్ ఇప్పుడు 16 నెలలుగా టైటిల్ లేకుండా ఉన్నారు. వారి చివరి టైటిల్ మే 2024లో థాయిలాండ్ ఓపెన్‌లో వచ్చింది.




# ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.7945 కోట్లు వెనక్కి!

**న్యూఢిల్లీ,** సెప్టెంబరు 21: విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్లనుంచి సెప్టెంబరులో 7945కోట్ల నిధులు విత్‌డ్రాచేసారు. అమెరికా సుంకాలతోపాటు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇందుకు కొతకారణం అయ్యాయి. ఆగస్టులో 34,990 కోట్లు, జులైలో 17,700 కోట్లు కూడా ఇలాగే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేయడం గమనార్హం. 2025లో ఇప్పటివరకూ ఎఫ్‌పిఐలు 1.38 లక్షలకోట్ల రూపాయల నిధులు విత్‌డ్రా అయ్యాయని దీనివల్లనే మార్కెట్లలలో అనిశ్చితిపెరిగిందని ట్రేడర్ల అంచనా. రానున్న స్థూల ఆర్థిక గణాంకాలు, అమెరికా,భారత్‌లనుంచి వచ్చేవే ఈవారంలోప్రభావితంచేస్తాయని అంచనా. రానున్న వారాల్లో ఎఫ్‌పిఐలు పెరగాలంటే అమెరికా వైఖరి ముందు పరిగణనలోనికి తీసుకుంటారు. అమెరికా ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లు కోత విధించడంతో విదేశీ ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్లలో 900 కోట్లవరకూ పెట్టుబడులుపెట్టారు. అంతేకాకుండా ఫెడ్‌రిజర్వు 2025లో మరో రెండుసార్లు ఫండ్‌రేట్లు తగ్గించవచ్చున్న సంకేతాలివ్వడంతో ఇన్వెస్టర్లంతా ఈక్విటీలు, పసిడిమార్కెట్ల బాటపట్టారు. అయినా కూడా ఇన్వెస్టర్లు ఎక్కువగా సెప్టెంబరు విక్రేతలుగానే నిఇచారు. అలాగే డెట్‌మార్కెట్లలో పెట్టుబడులు 900 కోట్లవరకూ వచ్చాయి. సాధారణ పరిమితి 1100 కోట్లవరకూ ఉన్నది. స్వచ్ఛంద రిటెన్షన్‌రూటులోనే ఈ మొత్తం పెట్టుబడులు పెట్టుకోవచ్చు.

## పండుగ ఆఫర్లు, జిఎస్టీ మార్పులతో

# ధరలు తగ్గిన టివిలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** కొత్త జీఎస్టీ శ్లాబులు 22నుంచి అమలులోకి వస్తుండటంతో జిఎస్టీ తగ్గింపుప్రయోజనాలు కస్టమర్లకు కంపెనీలు బదలీచేస్తున్నాయి. టెలివిజన్ తయారీదారులు టివిలపై రూ.2500 నుంచి రూ.85వేలవరకూ కూడా తగ్గింపును ప్రకటించారు. కస్టమర్లకు పండగ సీజన్ ఆఫర్లతోపాటు జిఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు కూడా లభిస్తున్నాయి. 32 అంగుళాలపైబడిన టివిలపై జిఎస్టీ రేటు 28 నుంచి 18శాతంకు వచ్చింది. స్క్రీన్‌సైజులు, ఫీచర్ల ఆధారంగా ధరలు తగ్గుతాయని ఉత్పత్తిసంస్థలు చెపుతున్నాయి. సోనీ, ఎల్జీ, పానాసోనిక్ వంటి



అగ్రటివి బ్రాండ్లు 22నుంచి వచ్చే కొత్తధరల పరిధిలోనే విక్రయిసానతమని చెప్పాయి.సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగాపెరుగుతాయని అంచనా. సోని టీవి 43నుంచి 98 అంగుళాలవరకూ ఉన్న బ్రావియా మోడళ్లు రూ.5వేలనుంచి రూ.71వేలవరకూ తగ్గుతోంది. 98 అంగుళాల టాప్ ఎండి రేటు రూ.9 లక్షలనుంచి రూ.8.29 లక్షలవరకూ తగ్గుతుంది. ఎల్జీ రేట్లు కూడా రూ.2,500నుంచి రూ.8500వరకూ తగ్గుతున్నాయి. ఇక పానాసోనిక్ టివిలు 43 అంగుళాల మోడళ్లపై రూ.3వేలనుంచి రూ.4700వరకూ ఉంది. 55 అంగుళాల మోడళ్లు ఏడువేలు తగ్గించింది. 65 అంగుళాలపై రూ.3.20 లక్షలవరకూ తగ్గింపుఉంది. 75 అంగుళాల టివిధర రూ.4 లక్షలనుంచి రూ.3.68 లక్షలవరకూ ఉన్నట్లు ప్రకటించాయి.

# మెట్రోనగరాల్లో 4% తగ్గిన హౌసింగ్‌సేల్స్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్‌లోని తొమ్మిదిప్రధాన నగరాల్లో జులై సెప్టెంబరు త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు నాలుగు శాతం పడిపోయాయి. ఈ త్రైమాసికంలో 1,00,370యూనిట్లు మాత్రమే విక్రయించినట్లు డేటా చెపుతోంది. ఎన్ఎస్ఇ జాబితా అయిన రియల్ ఎస్టేట్ ప్రాప్ ఈక్విటీసంస్థచేసిన సర్వేలప్రకారం వరుసగా పదో త్రైమాసికంలో కూడా ఇళ్ల అమ్మకాలు తగ్గినట్లు తేలింది. కొత్తగా ప్రారంభించిన వెంచర్లుకూడా స్థిరంగా ఉన్నాయి. 92,229 యూనిట్లు ప్రారంభించినట్లు తేలింది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 10శాతం క్షీణించాయి.మహారాష్ట్ర వెనకబడి ఉంటే, దక్షిణాది నగరాల్లో మాత్రం పెరుగుతున్నాయి. ముంబయి, నవీ ముంబ,ఇ థాణె, పూణె, నగరాల్లో ఆరునుంచి 28శాతం వరకూ పడిపోయాయి.

పూణెలో అత్యధిక మార్కెట్ ఉంటుంది. 17,762యూనిట్లు విక్రయించినా గత ఏడాదితోపోలిస్తే 16శాతం క్షీణించాయి. బెంగళూరులో అయితే 21శాతం పెరిగి 16,840 యూనిట్లువిక్రయిస్తే చెన్నైలో కూడా 16శాంపెరిగి 5406 యూనిట్లు విక్రయించారు. కోల్‌కత్తాలో 25శాతం పెరిగి 4732 యూనిట్లు విక్రయిస్తే ఢిల్లీ ఎన్సీ ఆర్ హైదరాబాద్ నగరాల్లోకూడా నాలుగుశాతంచొప్పున పెరిగాయి. తొమ్మిదినగరాల్లోను సగటున ఒకటిశాతం తక్కువకాకుండా క్షీణించాయి. ఢిల్లీ ఎన్సీ ఆర్‌ప్రాంతంలో అయితే 24శాతం క్షీణత ఉంది. థాణెలో 11శాతం క్షీణత నమోదుచేసింది. ఇక బెంగళూరు, హైదరాబాద్, ముంబయి నగరాల్లోమాత్రం స్వల్పంగా ఇళ్ల విక్రయాలుపెరిగాయి. కొత్త ప్రాజెక్టులు లాంచ్ అయినా కూడా డిమాండ్ మందగమనంతోనే ఉంది. బెంగళూరు మొత్తంప్రాజెక్టుల్లో ఐదో వంతు ప్రారంభం అయితే పదిశాతం క్షీణించింది. చెన్నై, నవీముంబయి, పూణె, కోల్‌కత్తాల్లో కొంతమేర పెరుగుదల ఉంది. హైదరాబాద్,ముంబయి, థాణె, ఢిల్లీ ఎన్సీ ఆర్‌లలో మాత్రం క్షీణించాయి. త్రైమాసికం వారీగాచూస్తే డిమాండ్‌కు తగినట్లు సరఫరా లేదు. పదిశాతం క్షీణత ఉంది. ప్రాప్ ఈక్విటీసంస్థ సిఇఒ సమీర్ జాసూజా మాట్లాడుతూ కొత్త ప్రాజెక్టులకంటే ధరలు ఎక్కువగా ఉన్నాయి. 2025లో నాలుగు లక్షలయూనిట్లు ప్రారంభం కావచ్చని, సుమారుగా 4.5 లక్షల యూనిట్లు విక్రయించవచ్చని చెపుతున్నా ఆస్థాయికి చేరలేదు. పండుగసీజన్‌లో కొంతమేర డిమాండ్ పెరగవచ్చని చెపుతున్నారు.

## అణువిద్యుత్ ప్రాజెక్టుల కోసం

# ఎన్టీపిసి 'యురేనియం'పై ఫోకస్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్ ఇంధన దిగ్గజం ఎన్టీపీసి విదేశాల్లోని యురేనియం ఆస్తులు కొనుగోలుకు ఆసక్తిచూపిస్తోంది. భవిష్యత్తు అణు ఇంధన ప్రాజెక్టులకోసం యురేనియంను సేకరించుకోవాలని నిర్ణయించింది. 1975లోనే ఎన్టీపీసి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థగా వచ్చిన ఈ కంపెనీ కొత్త తరం ఇంధన ఉత్పత్తులకోసం ప్రాజెక్టులు అమలుచేస్తోంది. కంపెనీకి ప్రస్తుతం 83,026 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. వీటికి బొగ్గు, ద్రవరూపింధనం, హైడ్రో, సోలార్ వనరులు ఉన్నాయని ఎన్టీపీసీ వెల్లడించింది. శిలాజ ఇంధన ఆధారిత విద్యుత్ ఉత్పత్తికోసం కంపెనీ అణువిద్యుత్‌ప్రాజెక్టులను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేయాలనిచూస్తోంది. ఇందుకోసం యురేనియం ఆస్తులు కొనుగోలుచేసేందుకునిర్ణయించింది. ఇప్పటికే యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒడంబడిక చేసుకున్నది. టెక్నో కమర్షియల్ సహకారంతో విదేశాల్లో నియ్యురేనియ్ం నిల్వలుకొనుగోలుకు యత్నిస్తోంది. ఎన్టీపీసి ఈ వనరులు సేకరించిన వెంటనే అణుశక్తి విద్యుత్ నిగమ్ అశ్విని ఏర్పాటుచేసి 2800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి శ్రీకారం చుడుతుంది. మహి బన్స్వారా న్యూక్లియర్‌ప్రాజెక్టును రాజస్థాన్‌లో నిరినమంచనున్నది. ఎన్‌పిసిఐఎల్‌తో జాయింట్ వెంచర్‌లో 51శాతం వాటా ఎన్‌పిసిఐఎల్, ఎన్టీపీసి 49శాతం వాటాలతో పనిచేస్తాయి. బిల్డ్ ఓన్‌ఆపరేట్ పద్ధతిలో భారత్‌లో అణు ఇంధన ప్రాజెక్టులు నిర్మించున్నాయి. ఎన్టీపీసి తన అనుబంధంగా ఉన్న ఎన్టీపీసీ పరమాణు ఊర్జానిగమ్ సంస్థ ద్వారా స్వతంత్ర ప్రాజెక్టులు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. అమెరికా కేంద్రంగా ఉన్న క్లీన్‌కోర్ థోరియమ్ ఎనర్జీ అనీల్‌బేస్డ్ ఇంధనం ఉత్పత్తికి భారత్‌కువస్తోంది. ప్రభుత్వానికి 100 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని 2047 నాటికిచేరుకోవాలని లక్ష్యంగా ఉంది. మార్చి నాటికి 475,212 మెగావాట్లు ఇంధన సామర్థ్యం ఏర్పాటుచేసుకుంది. అణువిద్యుత్‌లో 8180 మెగావాట్లుగా ఉన్నట్లు ఎన్టీపీసి వివరించింది.



# ఐదేళ్లలో 8800 కోట్లకు టర్నోవర్ వృద్ధి

## అర్బన్‌భారత్‌లో ఆన్‌లైన్ హోంసర్వీసెస్‌కు డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్ ఆన్‌లైన్ హోంసర్వీసెస్ మార్కెట్ సమిష్టిగా 18 నుంచి 22శాతం వృద్ధిని సాధిస్తుందని, 2030 నాటికి 8800 కోట్లకు చేరుతుందని సర్వేల్లో తేలింది. క్విక్ కామర్స్ వృద్ధిచెందుతున్న తరుణంలో ఇన్‌స్టంట్‌హోం సర్వీసెస్ అనేది ప్రస్తుతం ఎక్కువగాప్రాచుర్యంలోకి వచ్చింది. ఇండియా డిజిటల్ ఆర్థికవ్యవస్థలో ప్రధాన వనరుగా మారుతోంది. అర్బన్ కన్సూమర్లు ఎక్కువగా ఆన్‌లైన్‌హోమ్ సేవలనే కోరుకుంటున్నట్లు కన్సల్టెంట్ సంస్థ రెడ్‌సీర్ వెల్లడించింది. భారత్‌లో ప్రస్తుతం హోం సర్వీసెస్ మార్కెట్ విలువలు రూ.5.1 నుంచి 5.21 లక్షలకోట్లుగా ఉందని అసంఘటిత రంగం ఇప్పటికీ ఈ రంగాన్ని డామినేట్‌చేస్తున్నట్లు అంచనా.కస్టమర్లు ఎక్కువగా సౌలభ్యం, నమ్మకం, విశ్వసనీయత, బాధ్యతాయుత వైఖరిపట్ల ఆకర్షితులవుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లోని ఎనిమిది ప్రధాన నగరాల్లో 85 నుంచి 90శాతం ఆన్‌లైన్ హోం సర్వీసెస్ వృద్ధిచెందాయి. కొవిడ్ వ్యాప్తి తర్వాత పట్టణీకరణ శరవేగంగా మార్పులు చెందుతోంది. దీనితోడు అర్బన్‌ప్రాంతాల వినియోగదారుల ఆలోచనా దృక్పథం కూడా మారుతూ వస్తోంది. కాలనుగతంగా వస్తున్న వేగవంతమైన మార్పులవల్ల పట్టణాల్లో తమ అవసరాలకు ఎక్కువగా కుటుంబీకులు ఆన్‌లైన్ సేవలపైనే ఆధారపడుతున్నారు. క్షణాల్లో ముందుకురావడం అప్పటికప్పుడు పనులుపూర్తిచేసి సేవలకు రుసుం వసూలుచేసుకని వెళ్లడంజరుగుతోంది. తమకు పూర్తిస్థాయిలో అవసరాలు తీరుతుండటంతో ఆన్‌లైన్ హోంసర్వీసెస్‌కే ఎక్కువ డిమాండ్ లభిస్తున్నట్లు తేలింది. విశ్వసనీయత, బాధ్యాతా యుత వైఖరిపై రాజీలేని వైఖరివల్లనే ఆన్‌లైన్‌హోం సర్వీసులకు మెట్రోనగరాల్లో భారీ డిమాండ్ ఉందని రెడ్‌సీర్ పార్టనర్ రోహల్ అగర్వాల్ తెలిపారు.

# జిఎస్టీ సవరణలతో తగ్గుతున్న ఎసిల ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** జీఎస్టీ హేతుబద్ధీకరణచేసి రెండు శ్లాబులుగా చేసిన నిర్ణయాలు 22వ తేదీనుంచి అమలులోకి వస్తుండటంతో ఎయిర్ కండిషనర్లు, డిష్ వాషర్లు కొనాలనుకునేవారికి పండగ రాయితీలతోపాటు జిఎస్టీ




తగ్గింపుప్రయోజనమూ కలిసి రానుంది. ఎసీలమీద సగటున రూ.4500 వరకూ డిష్ వాషర్లపై రూ.8వేలవరకూ ధరలు తగ్గుతాయి. వోల్టాస్, డైకిన్, గోద్రెజ్ అప్లయెన్సెస్, పానసోనిక్, హైయర్ తదితరసంస్థలు కొత్తధరలను ప్రకటించాయికూడా. కొత్తధరలతోనే డీలర్లవద్ద బుక్‌చేసుకోవచ్చని చెపుతున్నాయి. ఎసీలతోపాటు ఇతర ఉపకరణాలపైనీ జీఎస్టీ తగ్గింపుతోకూడినధరలు అమలులోకి వస్తాయి. గోద్రెజ్ టవర్ ఎసిల ఎంఆర్‌పి రూ.8550నుంచి 12,450వరకూ తగ్గిస్తోంది. హైయర్‌కూడా కొన్ని రకాల మోడళ్లపై రూ.3905 తగ్గిస్తోంది. వోల్టాస్ ఫిక్స్‌డ్ విండోఎసి ఎంఆర్‌పిని రూ.42,990 నుంచి రూ.39,590గాచేసింది ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వన్‌టన్ 3స్టార్ ఎసి ధరలు రూ.2800 మేరకు తగ్గుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14